చాటుపద్య రత్నావళి

సంపాదకుడు

శ్రీరంగాచార్య

ఉపన్యానకుడు : శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యకళాశాల



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

కళాభవనం • హైదరాబాదు-4

FOR FAVOUR OF REVIEW;

చాటుపద్య రత్నావళి

The Editor,
Hindu, Hyderabad.

సంపాదకుడు

శ్రీరంగాచార్య

ఉపన్యాసకుడు : శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యకళాశాల



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

కళాభవనం - హైదరాబాదు-4

ప్రథమ ముద్రణ :
నవంబరు 1978
ప్రతులు 1000

వెల: 4-50

Paper used for the Printing of this book was made available by the Government of India at Concessional rate.

ముద్రణ
జయశ్రీ ప్రింటింగ్ & బుక్ బైండింగ్ వర్క్స్
విద్యానగర్ 500044

పీఠిక

తెలుగు సాహిత్యంలో చాటువుల కొక విశిష్టస్థానం ఉన్నది. చాటువుల్లో విషయం ఏ కోవకు చెందినా, ఆ విషయాన్ని కవి వర్ణించేపద్ధతి సహృదయుల్ని ఆకట్టుకొంటుంది. శ్రీనాథాది ప్రాచీన కవులు మొదలుకొని అధునాతనులవరకూ చాటువు లెన్నో ప్రవాసినట్లు ప్రచారంలో ఉన్నవి. వాటిలో కొన్ని మాత్రం కొందరు పరిశోధకుల పుణ్యమా అని వెలుగు చూచినవి. ఇంకా చాలా ఆ భాగ్యానికి నోచుకోక తాటి ఆకుల్లో, పాతకాగితాల్లో, వృద్ధరసజ్ఞుల రసనల్లోనే నిలచిపోయినవి. ఇవి కాలగర్భంలో కలసిపోకుండా లభించినంత వరకూ సేకరించి రక్షించడం చాలా అవసరం.

ఈ లక్ష్యంతోనే అకాడమీ శ్రీ శ్రీరంగాచార్యులుగారు సేకరించిన 'చాటుపద్య రత్నావళి'ని ప్రచురించడానికి పూనుకొన్నది. ఈ చాటుపద్య సేకరణాన్ని ఆచార్యులు గారు అన్ని ప్రాంతాలకూ విస్తరింపజేసి ఇంకా మరుగున ఉన్న మాణిక్యాల నెన్నో మన జాతికి అందజేస్తారని విశ్వసిస్తున్నాను. వారి కృషికి అకాడమీ పక్షాన ధన్యవాదాలు.

హైదరాబాదు
25-11-1978

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

ప్రస్తావన

ప్రథమ తరంగము

చాటుః= ప్రియమైన మాట. ఇది తత్సమంలో 'చాటువు'. ఈ చాటువులోని చివరి అక్షరాన్ని (వు) తీసివేసి 'చాటు' అని కాలవ్యముగా పలికితే అర్థమే వేఱవుతుంది; దీనిని పామర జనులు 'సాటువ' అంటారు. చాటు + ఉక్తి = చాటూక్తి. రమ్యమైనమాట. ఇది హాస్య-నిందాగర్భితంగా కూడ వ్యక్తమవుతుంది. ఈ విధమైన రమ్యోక్తులే నీతిబోధకు, హెచ్చరింపులకు నిలయాలు, వీటిల్లో హాస్యం ఎక్కువగా చోటు చేసుకున్నా-మధ్య మధ్య కొరడా దెబ్బలవలె చురుకుగా ఉంటూ - వ్యక్తుల లోకానుభవాన్ని - సాంఘిక స్థితిని వ్యక్త పరిచే యీ చాటువులు కొన్ని వేనికవే ప్రత్యేకత నాపాదించు కొని ప్రసిద్ధమవుతాయి. ఆశుధారా కవిత్వాడంబర ప్రతిభకూడా తోడైతే సంస్కృతాంధ్ర చాటువులు మరింత శోభాయమానంగా ఉంటాయి.

ఇట్టి చాటువులకు మన సారస్వతంలో విశిష్ట స్థానమే గాక-ప్రత్యేక గౌరవాదరాలున్నాయి. గ్రంథాలు లభించని కవుల ప్రతిభలతో పాటు - ప్రబంధ కావ్యరూపాలలోనే గాక - చాటుధారా రచనలద్వారా తమ కవితా ప్రవంతిని ప్రవహింపజేసిన కవిశిఖామణులెందరో-వీటివల్ల పరిచయం కాగలరు. ఈ విధంగా ఆలోచనామృతములై - ఆపాతమధురములైన సంస్కృతాంధ్ర చాటువులు కోకొల్లలుగా గలవు.

ప్రథమంగా యిట్టి చాటువులు సేకరించి ప్రకాశమొనర్చిన వారు- ప్రాతఃస్మరణీయులు వేటూరివారు, అనంతరము దీపాలవారు. వీరి చాటుపద్య మణిమంజరి, చాటుపద్య రత్నాకరములు - ప్రశస్యమ్మైనవి.

నేను కొన్ని చాటువులు సేకరించి 1969 జూలై భారతిలో కవి పరిచయము, సందర్భాలను తెలుపుతూ కొన్ని పద్యాలనిచ్చియుంటిని. అనంతరము సేకరిస్తూ వచ్చిన చాటువులు కొన్ని నేడు గ్రంథ రూపముగా అందిస్తున్నాను. ఈసేకరణ ప్రస్తుతం నల్లగొండ జిల్లా కవులకే పరిమితం, కాలక్రమంగా మిగతా జిల్లాలవి సేకరిస్తాను. అయినా ప్రస్తుతమగు నా యీ కృషి 'సఘ్రము, సంపూర్ణము, దోషరహితము' అని మాత్రం చెప్పలేను. ఈ సందర్భంగా ఎందరినో ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రార్థేయవడినాను. కొందఱు పద్యాలు పంపినారు. మఱికొందరు పంపుతామని పంపలేదు. కొందరు తమ పూర్వులవి 'చాలా కలవ'న్నారు అంతే- నిరాశే ఎదురయింది. మన సాహిత్యానికి యింకా పల్లెటూళ్ళలో రాణివాసం తప్పలేదని నాకు ఈ పర్యటనలో తెలిసి బాధపడుతున్నాను.

నేను సేకరించినవే గాక ఆస్మజ్జనకులు శ్రీమాఱ రాఘవాచార్యులవారు (౯ నెం. కవి) వారి రచనలేగాక వారికి జ్ఞాపకంలో ఉన్న పద్యాలను ఆ యా కవుల విశేషాలను తెల్పినారు (కొన్ని పద్యాలను వీరు చదువగా త్వర త్వరగా నేను వ్రాసుకొన్నాను) వీరి సాయం నాకెంతో తోడ్పడింది.

ఈ పద్యాలను ప్రథమ ద్వితీయ తరంగములుగా విభజించి ప్రథమ తరంగంలో (౧౫౪ పద్యాలు) రచయితలు తెలియని రచనలు

చేర్చినాను. (అమరాబాదు లక్ష్మయ్య, వాపిశెట్టి సీతారాములు పీరిద్దరి పొడుపు పద్యాలు యీ భాగంలోనే ఉన్నాయి. వీరిది పాల మూరు మండలం) కర్తతెలియని సంస్కృత నరసింహ స్తోత్రముతో బాటు మా తండ్రిగారి యాదగిరి లక్ష్మీనారసింహ స్తోత్రము కూడా యిక్కడ చేర్పబడింది. రెండూ- సంస్కృత రచనలు కాబట్టి యీ పద్ధతి. ఇక-

ద్వితీయ తరంగము

రచయితలు తెలిపిన పద్యాలు (౨౧౯) ఆధునికులవరకు గ్రహించినాను. కొందఱు కవులను గూర్చిన విషయాలు అసమగ్రంగానే ఉన్నాయి. (ఉదా;- సయ్యదలీ, అజ్మతుల్లా కవులు) ఆయినా దొరికినంతవరకు వారి రచనలను- యితర విషయాలను- చేర్చుకున్నాను. అనుమానంగల విషయాలను- పద్యాలను ప్రశ్నార్థకాలుగా సూచించనైనది. వీలయినంతవరకు కవి పరిచయము. ఆ పద్యాలను వివరించినాను. (అతివేలమైన శృంగార వర్ణనగల పద్యాలు చాలా లభించినవి. వానిని చేర్చలేదు.) ఈ జిల్లాలో యింకా అన్వేషణ చేస్తే మరికొన్ని పద్యాలు, మరికొందరి కవుల వివరాలు లభిస్తాయి. కాలం కలసివస్తే ఆపని చేస్తాను. ఇంకెవ్వరైనా యిట్టి కృషి చేస్తే నా యీ సంకలనం వారికి పాథేయంగా ఉపయోగ పడవచ్చు.

ఈ పద్యాల సంపాదకత్వ బాధ్యత నా కొసంగిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికి, ఇందుకు ప్రోత్సాహకులయిన సాహిత్య మిత్రులు శ్రీ ఐ. సాయిబాబా గారికిని-

అలభ్యంగా ఉన్న చాటుపద్య గ్రంథాలను నాకొసంగి చక్కని సలహాలతో- ప్రోత్సాహపరిచిన ఆచార్య డా. బిరుదురాజు రామరాజు గారికిని-

తాము సేకరించి భద్రపచుకొన్న పద్యాల నొసంగుచే గాక కొన్ని పద్యాలకు అర్థసమన్వయముచేసి-మిక్కిలిగా తోడ్పడిన ఆత్మీయులు శ్రీ కపిలవాయి లింగమూర్తి గారికిని-

నా కోరికను మన్నించి-తమ పద్యాలను- ముద్రితాముద్రిత రచనలను- పంపించిన కవివర్యులకు-

అందరికీ సవినయంగా కృతజ్ఞత లర్పించు కొనుచున్నాను. (ఈసందర్భంలో గోలకొండకవుల సంచిక, చాటుపద్య మణిమంజరి (1961 ము); చాటుపద్య రత్నాకరము (1961 ము.) లుపయుక్తమ్మైనవి. వీని సంపాదకులకు కృతజ్ఞతలు).

శ్రీరంగాచార్య

పాలెం 509115
పింగళ ఫాల్గుణ శుద్ధ నవమి
శనివారం. 18-3-1978

విషయసూచిక

ప్రథమ తరంగము

		పుట
౧	సరస్వతీస్తుతి	౧
౨	విష్ణుస్తుతి	౨
౩	నృసింహాస్తుతి	౪
౪	దశావతారములు	౫
౫	చంద్రోదయము	,,
౬	మేల్కొలుపు	,,
౭	ధర్మరాజు	,,
౮	పచ్చ	,,
౯	కవిత	,,
౧౦	ఆశురచమత్కృతి	,,
౧౧	నీచరాజసేవ	౧౦
౧౨	దూషణ - భూషణ	౧౧
౧౩	కలహింపగూడనివారు	,,
౧౪	దాతృత్వము	,,
౧౫	గ్రహచారము	౧౨
౧౬	నీచుడు	,,
౧౭	అల్పపద్ధతి	,,
౧౮	పెద్దమ్మ	౧౩
౧౯	పూర్వకర్మ	౧౪

౨౦	బాల్యమునసే జాగ్రత్త పహింపవలసినవి	౧౪
౨౧	నెత్తకొండయ	,,
౨౨	చమత్కారపద్యములు	౧౫
౨౩	ఆశ్లీలము	౧౬
౨౪	పొడుపు పద్యాలు	౧౭
౨౫	కావేటిరంగ పద్యాలు	౧౯
౨౬	అమరాబాదు లక్ష్మయ్య పద్యాలు	౨౩
౨౭	వాపిసెట్టి సీతారాములు	౨౯
౨౮	శ్రీ లక్ష్మీ నరసింహ స్తోత్రమ్	౪౮
౨౯	శ్రీ యాదగిరి లక్ష్మీ నారసింహ స్తోత్రము	౫౩

ద్వితీయ తరంగము

౧	ఆసూరి మరింగంటి వెంకట నరసింహాచార్యులు	౬౦
౨	చిఱు మఱి నరసింహకవి	౬౩
౩	కంసాలి సుబ్బకవి	౭౦
౪	ఆసూరి మరింగంటి వరదదేశికులు	౭౧
౫	గోవర్ధనం వెంకట నరసింహాచార్యులు	౭౩
౬	శేషభట్టరు వేంట రామానుజాచార్యులు	౧౦౩
౭	గోవర్ధనం అళహసింగరాచార్యులు	౧౦౬
౮	జొన్నలగడ్డ హనుమంతరెడ్డి	౧౦౯
౯	శ్రీ రాఘవాచార్యులు	౧౧౦
౧౦	నరహరి గోపాలాచార్యులు	౧౪౧
౧౧	కె. ఎస్, జాషువ	౧౪౫

౧౨	సయ్యదలీ	౧౪౬
౧౩	అజ్మతుల్లా	౧౪౭
౧౪	ఎస్, లక్ష్మీసరసింహాచార్యులు	౧౫౨
౧౫	ఎస్. నరసింహాచార్యులు	౧౫౫

—•••—

చాటుపద్య రత్నావళి

(ప్రథమ తరంగము)

(ಅಪೂರ್ಣ ಪ್ರತಿಯನ್ನು)

ಪಂಡಿತಪುರಿ ಇತಿಹಾಸ

౧ సరస్వతీ స్తుతి

పణీలోచన! పల్లవ
పాణీ! యలినీలవేణి! పద్మజు రాణీ!
వీణా పుస్తక పాణీ!
వాణీ, నాజిహ్వాయందు వసియింపఁగదే. ౧

హరిఁ దలఁతు హరుని దలఁతును
బరమానందంబు తోడ బ్రహ్మను దలఁతున్
సిరిఁ దలఁతు గిరిజఁ దలఁతును
సరగున మిమ్మేది దలఁతు శారద దేవీ! ౨

పాలించవే మమ్మఁ బద్మసంభవురాణి
బహుశాస్త్ర పుస్తకపాణి వాణి
రక్షింపవే మమ్ము రాజబింబానన
దయతోడఁ జూడుమీ ధవళనేత్రి
కరుణించవే మమ్మఁ గలహంసగామిని
గోరి మ్రొక్కెద నీకుఁ గీరవాణి
... ...
... ...
నన్ను గృపతోడఁ జూడుమీ నలిననేత్రి
నిన్ను నెప్పుడు సేవింతు నీలవేణి
శారతీదేవి నామదిఁ శాయకుండు
చంద్రమహాలక్ష్మి! జగదంబ! శారదాంబ! ౩

౭ విష్ణు స్తుతి

దండ మొక్కటి నీకు దండితాసురదర్ప
రెండు దండంబులు పుండరీక
మూఁడు దండంబులు మురవిభూతుఁడ నీకు
నాల్గు దండంబులు నలిననాభ
దండంబు లైదు దోర్దండమండితచక్ర
యాఱు దండంబులు నమరవేద్య
యేడు దండంబులు నేకోమలేశ్వర
యెనిమిదో దండంబు వేంకటేశ
తొమ్మిదో దండంబు తోరంపు లక్ష్మీశ
పదియవ దండంబు పరమపురుష
నూఱు దండంబులు చాణూరమర్దన
వేయి దండంబులు వేదవేద్య.

లక్ష దండంబు లివి మీకు పక్షిగమన
కోటి దండంబు లివి మీకు కోమలాంగ!
అబ్ధిశయన దండంబు లనంతముగను
దండ మిట్లని మిమ్మ్రి నే బ్రస్తుతింతు.

కానరా నడుగుల గమిజేని యెక్కెంబు
గలవాని పగరాలిఁ గాఁచినాఁడు
కడలని యెలనాగ కడుపున బుట్టిన
కొడుకును జగడాన గ్రుమ్మినాఁడు
పైరు పుట్టిల్లు మేపరి వంగడపుఁ దిండు
మేన బుట్టిన దండ బూనినాఁడు

నొక చేయిగల వాని నొక రీడ్చు చలపాదిఁ
బలమగు పొరిఁగొని జెలఁగినాఁడు

నురముపై నాలు గలవాని శిరము పడుక
శిరముపై నాలు గలవాని చెలిమికాఁడు
నాలుపై నాలు గలవాని కతఁడు జోడు
మించి వేడుక మిమ్మ్మ రక్షించుగాత. ౫

ఆలి నొల్లక తిరుగు వానమ్మ మొగఁడు
నబ్ధిలో డాగియున్న వానక్క మొగఁడు
నమ్మి నాతని జెఱచు దానమ్మ సవతి
సిరులు సంపదలిచ్చి రక్షించు గాత. ౬

రెండవ దానిపై మెండుగా గమనించు
మేటిచే నవమంబు గీఁటడంచి
తండ్రి కూఁతును జేరి తాను తృతీయమై
జనకు వాక్యంబున వనము కరిగి
ప్రథమాధిపతి మాతృపట్టిని గోల్పోయి
వంచమాధిపు సూను పఱఁగ గూఁడి
దశమి చతుర్థి యా ద్వాదశంబులు గల
పురుషుని బంధించి పురము జేరి
మందగేహ్రశవణు ముందుగాఁ బరిమార్చి
వానికంజెఁ బెద్దవానిఁ దునిమి
షష్ఠితోడను గూడి సరవితో దాసులఁ
బ్రోచువాఁడు మిమ్మ్మఁ బ్రోఁచు గాత. ౭

పరమదయాకర, శుభకర,
నరవరసుత, గరుడగమన, నగధర, పరమా
మురహర, మాధవ, (కేశవ)
ధరధరసుత, ధవళనయన, దశరథతనయా! ౯

ధరణి పుత్రుని పినతల్లి తమ్ముని సుతు
శాత యల్లుని రాణి తండ్రి కొడుకు
కొడుకు తండ్రికి తండ్రి కోడలి సుతు బంటు
కరియైన వానబ్బ కగ్రసుతుని
తమ్ముని యేలిక తండ్రి వియ్యంకుని
కూతునేర్పున జెఱగొన్న వాని
తనయుని ద్రుంచిన ఘను నౌషధము దెచ్చు
వానయ్య సుతుని తద్వరకుమారు

నవ్యకోడలి కోడలి యన్న తండ్రి
భామ యొద్దను కొలువున్న భామ జనకు
తనయుచేతను గూలి నీ ఘనుని తల్లి
ధరుడు మీకిచ్చు పుత్రపౌత్రాభివృద్ధి. ౬

ధాన్యసంగ్రహ సత్యధర్మము ల్గల యింట
విప్ర గోపూజ గావించు నింట
కూరాట కలి శుక్రవార మంటని యింట
మానీనీ కలహంబు లేని యింట
నశనంబు మఱునాఁటి కరసి దాచిన యింట
నతిథి సత్కారజనం బలరు నింట

ద్వాదశి వాసరోత్సవ మొనర్చిన యింట
బృందావనము వేసి పెంచు నింట
ఱేపు మాపును గడప లర్చించు నింటఁ
గపిలధేనువు వాకిటఁ గలుగు నింటఁ
బడతి తిన్నని బలుకులు పలుకు నింటఁ
గనక పీతాంబరుని దేవి గదల కుండు. ౧౦

ఏను గల చోట సకల సమృద్ధి గల్గు
నేను లేకున్న దేవేంద్రుఁ డైనఁ బేద
భారతీ! నీవు గలవారు - భాగ్యహీను
లధిక భిక్షాటకులు దరిద్రాంధకులును. ౧౧

దీపము గలిగిన యింటను
దాపున శ్రీలక్ష్మి జేరి ధనముల నిచ్చుచ్
కాపాడు చుండు మనుజుల
పాపంబుల బాఱఁద్రోలి పాలించు సుమీ. ౧౨

౩ నృసింహ స్తుతి

చుక్కల కడరాశి నెక్కు డొక్కెము వాని
యస్త్రింబు సుతుని మేనల్లుఁ డన్న
కొడుకు తమ్ముని మేనగోడలి పెదబావ
తండ్రి తండ్రి తనూజ ధవుని మామ
మనుమని కేరింట మెలఁగు నాతని తల్లి
సవతి తమ్ముని బొమ్మఁ జఱచు వాని

జనకుని కిల్లాలు తనయుల కధిపుఁడై
మొదలు ప్రసిద్ధిఁ బెంపొదవు వాని

తలముఖంబున బాహ్యాలి తలఁచు వైరి
స్థిరముగల దేవుఁ డెలమి సుస్థిరముగాను
సిరియు నాయువు సంకల్పసిద్ధి జయము
పరమకృపఁ జేయు నీ సభాపతికి నెపుడు. ౧౩

ధాత తండ్రి సూను తనయుని సతి తండ్రి
తండ్రి తం డి తండ్రి తండ్రిఁ బట్టి
పొట్ట చించి నట్టి పురుషుండు నెప్పుడు
కరుణతోడ మాకు సిరియు నిచ్చు. ౧౪

మూఁడు కన్నుల వాఁడు బూడిద జేసిన
వాని తనూజుని వనిత తండ్రి
కరములు ద్రుంచంగ మఱిది తండ్రిని దాటి
వాని శిరమున నుండువాని యన్న
తండ్రిని దిన్నట్టి ధన్యుల రిపు మాత
కొడుకులు సారథి కొనిన వాని
కొడుకు తల్లి బావ కొడుకు గురునకు బాణ
పంక్తులిచ్చిన వాని బ్రజ్ఞు హరుని

సతిని గొంపోవు నవ్వాని సుతుని రిపుని
వైరి భాతను గన్నట్టి వాని ఁబట్టి
జీరినటువంటివాఁడు మది కోరి చాల
పోషకర్తను జేయు సీపురము నెపుడు, ౧౫

ధరణిధరాధమాధమ వితానములన్ గడు వేడ నేటికిన్
గరిపుర విద్యుదంబు శరకంధికృపీటరుహేణ సత్రయా
కర మభిధాన మధ్యలిపిసంతతి నేరిచి వ్రాయనెవ్వఁడా
నరయ నతం డమేయ సదయామతి మిమ్ములఁ బ్రోచు గావుతన్ ౧౬

(కరి - మొదలైన పదములకు మూఁడక్షరాలతో గూడిన సమానార్థములవ్రాసి - వాని మధ్యన గల యక్షరముల వరుసగా కలిపి చదువుకొనవలెను. ఆట్లు చదువు కొనగా వచ్చు దేవుడు-

కరి = సామజ; పుర = పట్టణ; విద్యుత్ = చపల; అంబు = సలిల;
శర = వనము, కంధి = శరధి; కృపీటరుహ = లహరి; ఏణ = హరిణ;

వ్రాయగీత గల యక్షరాలను గలిపి చదివిన

'మట్ట పలి నరహరి' యగును.

హుజూరు నగరం తాలూకాలోని 'మట్టపల్లి క్షేత్రమున గల నరసింహస్వామి' యని తెలియును)

ఓ దశావతారములు

౧సలిల విహారు లిద్దఱును, ౨సంతత కానన చారు లిద్దఱున్
౩వెలయఁగ విప్రు లిద్దఱును, ౪వీర పరాక్రమ శాలు రిద్దఱున్
౫పొలతుల డాయువాఁ డొకఁడు, ౬భూమిఁ జరించెడివాఁడుఁ నొక్కఁడున్
జెలువుగ మీ కభీష్టఫలసిద్ధి ఘటింతు రనంత కాలమున్ ౧౭

(౧మత్స్య. కూర్మ, ౨ వరాహ, నృసింహ, ౩ వామన, పరశురామ ౪ రామ, బలరామ ౫ బుద్ధ ౬ కలి)

౫ చంద్రోదయము

కంతుని మేనమామ, నవకైరవిణీ ప్రియ భక్త, పద్మినీ
కాంతకు బావగారు, నరకాంతకు బావమటంది యామినీ
కాంతబొజుంగు, పాల్కడలి గాదిలిబిడ్డడు, ప్రొద్దు జోడు శ్రీ
కాంతకు భ్రాత, కోకవిహగాంతకుఁ డా శశి దోఁచెఁ బ్రాగ్దిశన్, ౧౯

౬ మేల్కొలుపు

కమలమ్ముల్ వికసించె జక్కవల కాకల్ దీఱె, నక్షత్రసం
ఘములున్ వెన్నెల తోన జారె, కృకవాకధ్వానముల్ మీఱె. సం
తమసం బంతయు విచ్చెఁ బ్రాగ్దిశను మార్తాండోదయం బయ్యె నా
కుముదవ్రాతము నిద్ర చేకొనియె మేల్కొవయ్య రామానుజా, ౨౬

కమల ద్వంద్వము మీఱు కన్నుగవ రాకాచంద్రబింబంబుఁ చె
ల్వము చెన్నొందుచునుండు సింగిణుల తేవఁ మించు కన్నొమ్మ లం
దము మందస్మిత సుందరాధరము, ప్రోద్యద్గండ భాగంబులున్
కొమరొప్పం దగు సేవ మీ కొసఁగ మేల్కొవయ్య రామానుజా! ౨౭

౭ ధర్మరాజు

శ్రీమేనల్లుని గన్నవాని నిజపుత్రీభర్త మేనత్తయున్
ప్రేమంగూడిన వాని సూను సుతునిన్ బెండ్లాము పెద్దత్తపై
కామంబెంచిన వాని వైరిసుతునిన్ బంధించి ధీరాత్ముడై
ప్రేమంజూచినవాని మామ పగవానిం బ్రోచు రామప్రభూ, ౨౮

ఱ పచ్చ

శ్రీతరుణీపతి పీతాంబరము పచ్చ
కమల మిత్రుని తురంగంబు పచ్చ
దేవతాచార్యుల దేహకాంతులు పచ్చ
ఘనమైన పుష్యరాగంబు పచ్చ
వికసిత శతపత్ర మకరందమును పచ్చ
పరిపక్వ జంబీర ఫలము పచ్చ
పదమూడు వన్నెల బంగార మది పచ్చ
శ్యామ చెక్కుల మీది పసుపు పచ్చ

... ...
... ...

పచ్చ చెప్పనేలఁ బడతికి మేలైన
గుణము కలిగెనేని కోటిసేయు. ౨౨

ౘ కవిత

మాటలు మాత్రమా కవిత, మానస మందున వేఁకి లేన యా
రాటము, శబ్దగుంభనము రంజిలకుండిన, నత్త లేని పో
రాటము కావ్యకృద్వరులు రమ్య మటం చనకున్న ఖ్యాతితో
కూటము, సర్వసమ్మతిని గూర్చును గావ్యము నాట పాటలే. ౨౩

ం అక్షర చమత్కృతి (ప్రభువు)

పఱఁగు పంచాశురంబుల ఁపఱి వరుఁడు
వాని తలఁదీయ నొక ాకవివర్యుఁ డగును

నతని తల్‌దుంప [3]వణిజుల కవసరమగుఁ
దాని తలగొట్ట వచ్చును [4]ధరణి ధవ్రఁడు
అసలు విదమును దెల్ప జోహా రొనర్తు. ౨౪

(౧పోతరాజు, ౨ పోతరాజు, ౩ తరాజు, ౪ రాజు.)

౧౧ నీచరాజసేవ

మును పెంతో చను విచ్చి బ్రోచిన కృపఁ బోషించి-భూపాలుఁ డ
న్యనర బ్రేరణ మల్కఁ జూచిన తటిఁ యారాజునే గొల్చి - యా
జనముల్ జూడఁగ దత్పరంబుననె లజ్జాహీనమానస్థితిఁ
యునింకి జొచ్చుట నిత్య చచ్చుట సుమీ యుర్వీతలాధీశ్వరా. ౨౫

దోషగుణంబు గూర్చి కుపితుండగు నాతఁడు ప్రార్థనావిధిఁ
తోషితుఁడై యభీష్ట ఫలదుండగు, దోషము లేక కారణ
ద్వేషము బూనియున్న కుపతిం బ్రకృతస్థునిజేయ బ్రార్థనా
భాషల గాదు, సంశ్రయణ భంగులగాదు దలంప నిమ్మహిఁ. ౨౬

ప్రభువు శ్రీరామచంద్రుని ఫణితివాఁడు
ప్రభువు దగ్గఅనుండిన భటచయంబు
తుమ్మ, యుమ్మెంత, విషముష్టి, దూలదుండి
గచ్చ, కోరెంద, వేము - సంకాళు లరయ. ౨౭

తనువుబొదల నీడు తాపంబు బుట్టించుఁ
బస్తు బెట్టు మూలఁ బాఅవైచుఁ
గొలుచు సజ్జనులకు గుత్సిత వసుమతీ
వల్లభుండు వేకివంటివాఁడు. ౨౮

౧౨ దూషణ-భూషణ

డుప్పాండిత్యాల నెంత లేదనుచు నేదూషింతు. దాతాయెనా
పుష్పాస్త్ర ప్రతిమానరూపుడని నే భూషింతు, లోభాయెనా
శష్ప ప్రాయముగా దలంచి సభలఁ సాటించి రోషింతు - వా
స్తోష్పత్యర్చితపాద! రాఘవ! జనస్తుత్యా! జగద్రక్షకా! ౨౯

౧౩ కలహింప గూడనివారు

జగడం బెప్పుడు వద్దురా చెవిటితో సన్యాసితో - మంత్రితో
భగవద్దాసులతో, పరాచకులతో, బణ్యాంగనా శ్రేణితో
తెగదిట్టేటి కవీంద్రుతో సతులతో - ధీమంతుతో - హంతతో
మొగటగ్రామనివాస! రాఘవ! జనస్తుత్యా! జగద్రక్షకా. ౩౦

వండెడివాని, సత్య విని, వైద్యుని, మంత్రిని, మంత్రవాదినిఁ
గొండెము జెప్పువాని, రిపుగూడినవాని, ధనీకునిఁ, ధరా
మండలమేలువాని, దన మర్మ మెఱింగిన వారితో వెసఁ
ఖండిత మాడినఁ మిగుల గండమె వచ్చును నెంతవారికిఁ. ౩౧

(ఈ పద్యము-కొద్ది భేదముగా చాటుపద్య మణిమంజరి (1961 ము. 204 పుట)లో గలదు. ఇట్టి భావమునే మరింత వివరించిన పద్యము చాటుపద్య రత్నాకరము (1961 ము. 281 పుట) నందు గలదు.)

౧౪ దాతృత్వము

తేజ మొకింతలేని యతిదీనుని హీనుని నర్థి వేడుచో
నాజికి నిట్లనుం బరుల యాలికి నిట్లను నర్థి కిట్లనుఁ

రాజితకీర్తిశాలి యగు రాయని భాస్కరు వేడబోయినన్
యాజికి నిట్లనుం బరుల యాలికి నిట్లను నర్థి కిట్లనున్. ౩౨

౧౫ గ్రహచారము

చేతనజాతముల్ ప్రియముచే రచియింపఁగ బూను కావ్య సం
ఘాతము కడ్డమై నిలిచి కాటకవృత్తిఁ జరించె దీవు - ని
బ్భాతల మందు నీకు సరి బోలదు దుర్గుణుఁ డెన్ని భంగులన్
శ్రీతరుణీ విభుండు గృపఁ జేసినకాలము నందు నీవు నా
యా తొకపైన బీక గలవా! గ్రహచారమ! దుర్విచారమా! ౩౩

చేతిధనంబు బోయె దయ జేసెడి వారు విరోధులై రి ...
... ...
... ...
యా తొకపైన బీకగలవా! గ్రహచారమ! దుర్విచారమా. ౩౪

౧౬ నీచుడు

వలవని కాంతకై తిరుగువాఁ డొక మూల,ధనంబు గూడియున్
వలసిన వస్తువు ల్గొనని వాఁ డొక మూల, సభాస్థలంబులన్
వలసిన తప్పుల న్వెడుకువాఁడొక మూలఁడుగాని యూరికిన్
వెలుపల నిల్లు గట్టినను వాఁడొక మూలఁడుగాడు పృథ్విలోన్. ౩౫

౧౭ అల్పపద్ధతి

పూచి చిగిర్చినట్టి యొక బూరుగు వ్రేనును జూచి భ్రాంతిచే
రాచిలు కాశ్రయించి, మధురంపు ఫలంబని యాశ చెందఁగా

గాచి ఫలించిఁ (యంతటను) గాలవశంబున దూది రేగఁగా
గాచ నిరాశ యయ్యె. మటి యల్పుని నమ్మిన నంతె గాదయా ౩౬

విపినములోన డప్పిగొని యేగెడు బోయకు ప్రాణదాతయై
కపి యొక కాల్వఁ జూప, నుదకంబులద్రాగి కపిన్ వధించి యా
కపి యుదరంబులోన నుదకంబుల నించుక బోయె.నయ్యయో
కపటికి జేయునట్టి యుపకారము నెప్పుడు నింతె గాదయా! ౩౭

ఇల పెద్దమ్మ (దరిద్రదేవత)

హరి హరి! యేమి సాంబశివ! యయ్య, భయంపడి బల్కనోడెదన్
యరమర లేక బల్కు భవదంఘ్రి పురంధ్రి పెదక్క యేదయా!
సిరికిని దానికిం బడక చీదర బెట్టుక చింతపల్లెలో
వరకరణాల యిండ్లకడ వారకనున్నదయా! యుమాపతీ! ౩౮

నరుఁ డనువాఁడు ఖాండవ వనంబు వృథా దహనంబు జేసె, వా
నరవరుఁడైన యా పవననందనుఁ డూరక లంకఁ గాల్చె, నా
హరుఁడు పురంబు లార్చె నన నంతియె కాని మహోదరిద్ర వి
స్ఫురణను గాల్చువాఁ డొకఁడు భూమి జనింపక బోయె భూవరా! ౩౯

(ఈ పద్యము క్రింది శ్లోకమునకు అనువాదమువలె కలదు. దీనిని దువ్వూరి వేంకటరమణశాస్త్రిగారు చెప్పగా డా. బి. రామరాజు గారు తమ డైరీలో వ్రాసుకొనిరి.)

"దగ్ధం ఖాండవ మర్జునేన చ వృథా దివ్యద్రుమై ర్భూషితమ్
దగ్ధా వాయుసుతేన హేమరచితా లంకా వృథా స్వర్గ భూ:
దగ్ధస్సర్వసుఖాస్పదశ్చ మదనో హా హా వృథా శంభునా
దారిద్ర్యం మమ తావదీదృశ మహో కేనాపి నో దహ్యతే." ౪౦

౧౯ పూర్వకర్మ

బిసరుహగర్భుని ప్రాతయు
మసిబొట్టా తుడ్చివేయ మాధవు కైనన్
నొసటి కను వేల్పు కైనను
వశమగునే బూర్వ కర్మ విధి దప్పింపన్. ౪౧

౨౦ బాల్యముననే జాగ్రత్త వహింప వలసినవి

ఆలిని, గజమును, హయమును.
బాలుని, బాల్యత్వమునె బని గొన కున్నన్
బాలుఁడు చెడుఁగై పోవును
ఆ లొల్లదు, గజము జంపు, నశ్వము వైచున్. ౪౨

౨౧ నైత కొండయ్య

చెలుబే లుచ్ఛగులాము గాడ్డి గదరా ఛీ థూ హరాంజా దహో
బలువడ్డాభయని వంగ బెట్టి తురకల్ పై నెక్కి వాయించఁగా
మలగన్నేరక యిచ్ఛుగాని దగ సన్మానంబు గావించునే
యిలలో కన్కుల నైత కొండఁ డహహా హీనావమానాత్మఁడై ౪౩

మనువు మదించి మిక్కిలని మాసము చిక్కిన యుక్కువంటి-యా
కనుకుల వైశ్యవర్గమున క్కాబె! రె, రేఖ్తుఁ లగావ్ బూటుసే
యనియెడి మేచ్ఛ వర్గమున కాలిని నైన నొసంగుగాని- మా
కణుతరమైన నీయ వహావా! బలు లుచ్ఛవు నైత కొండయా! ౪౪

౨౨ చమత్కార పద్యములు

(పద విరామ చమత్కృతి)

కొండ మీద నెమలి కోరిన పాలిచ్చు
పశువు శిశువు లోడ మాటలాఁడు
వేదములను జదివి పెద్దైన బాపఁడు
కాకి మాంసము తిన గంటి కృష్ణ. ౪౫

తల కట్టులు

వస్త్రముల కెల్ల తలకట్టు వసుధ '1పట్టు'
భూషణాలకు తలకట్టు '2పుస్తెబొట్టు'
కూరలకు నెల్ల తలకట్టు '3కోడి కట్టు'
కట్టులకు నెల్ల తలకట్టు '4కందికట్టు' ౪౬

(1 పట్టు బట్ట 2 మాంగల్యము 3 పులుసువలె నుండు కోడికూర,
4 కందిచారు)

చిన్నది పన్నెండేండ్లది
యెన్నడు రతికేళి కూట మెఱుఁగదు సుమ్మీ
వెన్నున దామర పద్మము
కన్నెటికము చెడక మునుపె గర్భం బాయెఁ. ౪౭

అఱవది! రెండు కుచంబులు
శిరమొక్కటి. రెండు వ్రేలు చెవులుఁ ముక్కుఁ
ఇరవగు రెండు భుజంబులు
తరుణీ! ఏ యూరు నీది తప్పక చెపుమా! ౪౮

యరలవ మదనస యనుచును
బరువడి నీ యేను లిపులు భయనయతతులక
నిరతముగ త్రాయుచుండిన
వరకరుణా వాని త్రాలు వట్టువ లమరుక! ౪౯

23 ఆశ్లీలము

మును పాసు యోధనుఁడు జే
సిన యపరాధములకు జెడి క్రోధుండై
మన తూ పొకొని వేసిన
మన మొడ్డారింపఁగలమె, మనుజాధీశా, ౫౦

కన్మత రెడ్డి పాపయ

రుచిరతురా సాడురు పరాక్రముండు నీ
గోల్లె పహత ధైర్యయుతుఁడు సత్య
వాదెంగి తజ్ఞుఁడు వర సంభ మోడ్డిన
గతిలీల సతీర్థ శిత పత్రుఁ
డరి నృపాసు చమూహ హరణుండు నిజచమూ
త్రాణ శీలుఁడు శౌచ ధర్మ హితుఁడు
నిత్యాతుల ప్రజ్ఞుఁ డత్యాదరా కారి
మాతంగ సంశ్రిత మందిరుండు
బహుళ పూకుల రక్షణ పరుఁడు విత
తరయశః పాలకుండు కందర్ప శశిస
దృశిత రూపుఁడు కన్మత రెడ్డి వంశ
పావనుండయి యొప్ప పాపయ నృపుండు, ౫౧

౩౪ పొడుపు పద్యాలు

సార్వభౌముని నైన సన్నాసిగాఁ జేయు
జోగినైనను మహాభోగిఁ జేయు,
తలక్రిందుగ నెపర్వతము లెక్కగాఁ జేయు
వారాశి మోకాలి బంటిఁ జేయు
వినువీధి నవలీల విహరింపఁగాఁ జేయు
సింగంబుపై స్వారి జేయఁ జేయు
భగభగమను నగ్ని దిగ్రమింగగాఁ జేయు
నల చందమామ ముద్దాడఁ జేయు

బొందితోడనె స్వర్గంబు బొందఁ జేయు
నప్వులో నేడ్పు నేడ్పులో నవ్వఁ జేయు
నైంద్రజాలిక శక్తిగా నొనరు నట్టి
భవ్యమగుదాని దెలియుఁడీ భావవిదులు (కళ) ౩౭

పడ్వ కేడ్చు నవ్వకే నవ్వుచుండును
బాధలేక బాధపడుచు నుండు
నిద్ర రాకయున్న నిద్రించు - చావకే
చచ్చు నెవ్వఁడో చెప్పుడు సరసులార. ౩౮

(నటుఁడు)

కరయుగంబు గలదు చరణంబులా లేవు
కడుపు, వీఁపు నడుము, మెడయు గలదు
శిరము లేదు, గాని నరుల బట్టుక ర్మింగు
సఖము గూర్చుఁ దీని సులువు గనుడి.

(అంగి - shirt) ౩౯

నో రెఱుంగదు కూడు నీరు లేక భుజించు
కన్ను గలదు గాని గాంచలేదు
పలుకుదు రనుమాట కలికంబునకు గాని
బలికింప నెల్లఁ బల్కలను బల్క
జనులను రంజించు పనికి గట్లను బడు
గూర్మినెల్లరి చేతఁ గొట్ల బడును
కరపాదములు లేవు నరవాహనము నెక్కి
యెల్ల సభలలోని కేగి వచ్చు

నొనర వలువ గట్టు నుష్ణిషమును బెట్టు
స్థాణు వనఁగ నుండుఁ బ్రాణ మెఱుఁగ
దుల్లసిల్లఁ జేయు నెల్లరి యుల్లముల్
దీని భావమేమి ధీరులార. ౫౫
(మృదంగము)

చరణద్వయము గల్గి నరుని సాయము లేక
నిమిషమాత్రంబైన నిల్వఁబోదు
నిద్రింప దెన్నఁడు నీరైన ద్రాగదు
యే తల్లి నింతైన మేఁత దినదు
మేతమేయక నున్న మే నింత జిక్కదు
నరుని సాయంబున్న నడువగలదు
తను గన్నవారి కందరి కాస బుట్టించు
నఖిల లోకులకు చోద్యము ఘటించు

జనుల నెక్కించు కొని ధూమ శకట హరిణి
గంధవాహ మహావేగ గమనములను

మించుచు హుటాహుటిని సంచరించు చిత్ర
వాహనము దెల్పుడీ ధీరవర్యులార ! ౫౬
(సైకిలు)

సురల చూపుల వంటి చూపులు గల దేది
కన్నులు చెవులుగా గలది యేది
యెలమి రాజులకెల్ల బలిమి దెచ్చిన దేది
కల్పాంతమున చేటు గాని దేది
శేషు జొచ్చియు నమ్మ జేసిన సతియేది
మఱఁదికి యాలైన మగువ యేది
గౌతమాంగన ఛాయిగా జేలునది యేది
వరుస ద్రోణుని గన్న వస్తువేది

యాది నుడువంగ దుద లెల్ల నాదు లగును
అన్నిటికి జూడ రెండేసి యక్షరములు
దీని భావంబు మదిలోన తేట పడఁగ
సరసులకె గాక నితరుల నేర వశమె. ౫౭

౫౮ కావేటిరంగ పద్యములు -

ఈ శీర్షికతో - 'భళిర భవభంగ భక్తహృత్పద్మభృంగ-విమల కరుణాంతరంగ కావేటిరంగ' యను మకుటముగల యాఱు సీసపద్యములుమా యింట ప్రాఁత కాగితములపై వ్రాసి యున్నవి. వీని రచయిత యెవ్వరో ? ఎప్పటివాఁడో ? తెలియ జాలకున్నాను. పద్యము లన్నియును అంత్యప్రాసలతో మనోహరముగా గలవు. ఆ పద్యము లివి.

తరుణి నొల్లని వాని తండ్రి నీ చెలికాఁడు
తలిరులు నీరు పాదముల కీడు
ధాత యే వేళ నీ తల పెటిం గెడివాఁడు
నీ భటుఁ డెవరి సన్నిధికి బోడు
నీ కింకరుల చెంత నే కింకరుఁడు రాడు
వరుస నీ మఱఁది దేవతలఁ గూడు
కదిలె నీ యన్న చే కరిపురం బలనాడు
కౌరవుల్ గనిరి నీ కతన కీడు

ఘనుఁడు జలసంధవైరి నీకగును జోడు
నాలగాపుల గుమురు నీకమరె జోడు
భళిర భవభంగ భక్త హృత్పద్మభృంగ
విమల కరుణాంతరంగ కావేటిరంగ. ౪౮

నీ మేన గప్పి తా నెమ్మి బంగరుశాల్వ
నీ యగ్రజుడు గట్టె నీలవల్వ
నీ తనూభవుఁడు విఖ్యాతిగా బహుపల్వ
నీ నాభినడుమ జన్మంబె నల్వ
యల పాండవుల నాతి కంబరార్ధపు మెల్వ
నాతి కుయ్యిడుచు నిన్నపుడు బిల్వ
దయచేసి తౌర వస్త్రములు లెక్క-కు విల్వ
దగులని పగిది వింతగను మల్వ

మనుజుఁ డెవఁ డేని నిన్ను నెమ్మదిని దల్వ
పరువు బాటుక వళమె యాపదలు నిల్వ

భళిర భవ భంగ ....

.... ౪౯

ఆలి నొల్లని వాని కమ్మగా నీ బిడ్డ
హరుడు నీ ప్రియభక్తులందు దొడ్డ
యదితి నందసుఁడవై నపుడైతి వడుగిడ్డ
పై గప్పితివి మంచిపసపు గుడ్డ
గోలోకమున నీకు గొప్పగా తగునడ్డ
కోపగింపవు రాధ కోపబడ్డ
పన్నుగా నిను దల్వ కున్న గల్గునె చెడ్డ
కలరె నీ కొరులు సంగరము కడ్డ

మఘపయోనిధి నన్ను ద్రోయకుర, దొడ్డ
ప్రభుఁడవని నమ్మి కడకు నీపాల బడ్డ
భళిర భవ భంగ ....

.... ౬౧

బలునీట నీకు సంబర మయే నివసింప
పాలేట నయమయే పవ్వళింప
నింపయే పులుఁగుపై నెక్కి దాడాయింప
ఘనమయే ఫణి శయ్య నాగ్రహింప
గుణమయే మది భిక్షకుని చెల్మి నివసింప
కీర్తయే శబరి యెంగిలి భుజింప
బాగయే కపిమ్రోల డాగి పొంచి గదింప
ముదమయే బహు రూపములు ధరింప

పెనుసుఖంబౌ కడు కురూపిని రమింప
దొడ్డ తనమచే పరుల మా ల్దొంగిలింప
భళిర భవభంగ ... ...
... ... ౬౧

అలనాఁడు కరినేలు టదియ మా కొక సాఁకి
రాతుస పుత్ర సంరతు సాఁకి
యల విభీషణుని పట్టాభిషేకము సాఁకి
దిననాథసుతుని బ్రోఁచినది సాఁకి
యుత్తర నుదరస్థ నుద్ధరించుట సాఁకి
సుదఁతికి పటము లిచ్చుటయ సాఁకి
... ...
యువిదగా శిలను బ్రోఁచుటయె సాఁకి
యితర దీనుల బ్రోఁచు చెంతెంతొ సాఁకి
యీ నిజం బెల్ల ననుఁబ్రోచితేనె సాఁకి
భళిర భవభంగ... ... ౬౨
... ...

ఱంబుధి నుదయించె నౌర నీ యిల్లాలు
సకల లోకముల కైశ్వర్యురాలు
ప్రాణులకెల్ల నన్నవ ఫలంబుల వ్రాలు
మొద లేర్పరించె నీ మొదటి చూలు
పూతన నీకు నేర్పున నిచ్చిఁ జనుబాలు
దాని కిచ్చితివి సద్గతి సుఖాలు
పిడికె డటుకులు దెచ్చి పెట్టె నీకు కుచేలుఁ
డరలేక దినుచు నెయ్యమున జాలు-

చాలునన బెక్కు సంపదలొనఁగు శేలు
నరయ మాబోఁటి దీనుల కానవాలు
భళిర భవభంగ భక్త హృత్పద్మభృంగ
విమల కరుణాంతరంగ కావేటి రంగ. ౬౩

౬౬ అమరాబాదు లక్ష్మయ్య పద్యాలు :-

ఈ దిగువ ఈయబడిన నాలుగు సీసపద్యములు మహబూబ్‌నగరం జిల్లా నాగరకర్నూలు తాలూకాకు చెందిన 'అమరాబాదు' గ్రామవాసి లక్ష్మయ్యగారు రచించినవి. (వీరు 1962 లో కీర్తిశేషులైరి) మిత్రులు కపిలవాయి లింగమూర్తిగారి ద్వారా ఈ పద్యములు లభించినవి. (ఈ పద్ధతికి చెందిన పద్యాలు కొన్ని చాటుపద్యరత్నాకరమున ౨౪౬ ౨౫౧ పుటలలో గలవు)

సుదఁతిరో ఘనమైన సురభికి పేరేది? గాం
శివభూషణములలో శ్రేష్ఠమేది? పాం
చెరువు లోపల నీరు చేల కిచ్చుట కేది తూం
పైరు గోసిన వెన్క పండు చేది నాం
బలు ఫిరంగుల ధ్వను ల్బల్కుట నది యేది? థాం
చెలఁగి బంట్రోతులు సేయు చేది? సాం
యెనిమిది గడియల నేర్పడు నది యేది? ఝూం
ప్రభువులు కోపంబు సేయు చేది?

యన్నిఁటికిఁ జూడ నొక్కొక్క యుత్తరంబు
సున్ని దీర్ఘంబు లేర్పడఁ జెప్పవలయు

చిత్తభవభంగ! శివలింగ! చిన్మయాంగ
వ్యషతురంగ!శుభాంగ! గౌరీశ! లింగ! ౬౪

పార్థశంకరు లేల పైకొని పెనఁగిరి? కిటికి
పతి బాసి ఛాయ యే పగిది నుండె? బడబ
చింత చిగురునకును చెలఁగిన రుచి యేది? పులుపు
స్త్రీ ప్రౌఢతను చాటి చెప్పునేది? కులుకు
తపసుచే నేమిటఁ దనరు సాధింపంగ? మహిమ
ధర్మవ్యాధుం డెవరు ధరణిలోన? కటిక
నతివ కందము నిచ్చునది యేది ధరలోన? వలువ
జీవంతియని దేని చెప్పుచుంద్రు? కరక

అన్నిఁటికిఁ జాడ మూఁడేసి యక్షరములు
నీవ లావల జూచిన నేకవిధము
చిత్తభవభంగ! శివలింగ! చిన్మయాంగ!
వృషతురంగ! శుభాంగ! గౌరీశలింగ! ౬౫

కరణాల చేతిలో గలుగు నాయుధ మేది ? కలము
కాసకు గుణ మీయఁ గలుగు నేది ? ములక
బాలుండు వ్రాతకై పట్టుకొనెడి దదేది ? పలక
వరగృహంబున కేది వరలు కప్పు? కలప
యింటి లోపలి కేగ నేమి దాటఁగవలె? కడప
భర్తకై యిల్లాలు బఱచు నేమి? పడక
కార్కరి నేమని జనులు వాకొందురు ? గులుక
చెలఁగి మూషక మేమి జేయుచుండు? కలుగు

నన్నిఁటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నీవ లావల గన సరి నెన్నవలయు
చిత్తభవభంగ! శివలింగ! చిన్మయాంగ
వృషతురంగ! శుభాంగ! గౌరీశ! లింగ. ౬౬

మనుజుని సృష్టించు మహనీయు పేరేది నల్వ
పడతి మానము మర్గుపఱచు నేది ? వల్వ
చంద్రుండు పొడ సూప సంతసించున దేది కల్వ
నాగుభాముకు మరో నామమేది? చిల్వ
వెన్నెలలో నుండు విఖ్యాత గుణ మేది? చల్వ
కఱకు లోభి యొనర్చు కార్య మేది? నిల్వ
పరగ రూపసి యింతి పర్యాయ పదమేది? చెల్వ
మనిషి కుండఁగరాని గొన మదేది? పల్వ

యన్నిఁటికిఁ జూడ రెండేసి యక్షరములు
చివటి వర్ణంబు నందున లవలు మిశ్ర
ము నొనర్పఁగ యుత్తర్వు లమరియుండు
నెఱుఁగఁ జెప్పుడు విజ్ఞాన గరిమ మీఱ, ౬౭

ఇట్టి పద్యములే మటికొన్ని శ్రీ లింగమూర్తి గారి వద్ద గలవు. రచయిత యెవ్వరో ? తెలియదు. ఆ పద్యము లివి.

నారీలలామ నీ పేరేమి చెపుమన్న
దమి మీఱ నెడమనేత్రమును జూపె వామాక్షి
మత్తేభయాన నీ మగని పేరేమన్న
తన చేతి జీర్ణ వస్త్రమును జూపె కుచేలుడు

వెలఁది నీ కేమైన బిడ్డలా చెపుమన్న
కరమొవ్ప మింటి చుక్కలను జూపె 27 గురు
కుటిల కుంతల నీదు కులము నామంబన్న
పంజరంబుననున్న పక్షిఁజూపె ద్విజము

ప్రభువు నీ కెవ్వరనిన గోపకుని జూపె కృష్ణుఁడు
ధవుని వ్యాపారమే మన్న దండ మిడియె తపస్సు
చతురమతులార యా ప్రౌఢ జాణతనము
తెలిసి కొనరయ్య బుద్ధి కౌశలము మెఱయ. ౬౮

రాజుల కెటువంటి రత్నముల్ ప్రియ మయ్యె
కాయలే చెట్లవి కరులు ప్రింగు వెలగలవె
నెద్దాని నీశ్వరుం డెచ్చోట ధరియించు
జారుఁడే వంక నెవ్వాని గోరు నెలతలనె

నెన్నెన్ని దినముల కేతెంచు పున్నమ
జనయిత్రి పుష్పిణి సమయ మేది నెలనెలనె
బంధువుండేజాడ పరగనేతెంచును
ఈతగాఁడెద్దాన భీతి జెందు చెగడగనె

నన్నిఁటికిఁజూడ నై దేసి యతురములు
నీవలా వలఁజూచిన నేకవిధము
చెప్పఁగల వాఁడు భావజ్ఞ శేఖరుఁడు
చెప్పలేకున్న నగుడునే చిన్ననగవు. ౬౯

తులలేని ధనముచేతుల దూగునది యేది? — తుల

గిరిజా మనోహరు గేహమేది? — గిరి

విరి విగా తుమ్మెద విహరించు తావేది? — విరి

ఓడ కంఱుధి దాటు చుండు నేది? — ఓడ

కల కాల మొకరీతి కల్ల యౌనది యేది? — కల

శ్యామల కచలలో జాణ యేది — శ్యామ

దివి షడ్గణము నడతెంచు మార్గం బేది? — దివి

కరి వేల్పు గన్న మృగంబు నేది?... — కరి

వలపు దొర కెక్కెములఁ బట్టగలుగు నేది? — వల

పలుకుదురు లేక లెస్సగా జెలఁగదేది? — పలుకు

ప్రశ్నలన్నింటికిని తొలి పదములందె
యుత్తరము లున్న వవి జూచి యుల్లసిలుఁడు. ౭౦

శ్రీమంతుఁడును భార్యచెలఁగుచు నొకటి — దనియాలు

కీలంబు శాఖయు గ్రాలు నొకటి — చీలమండ

రదనంబు కాకంబు రహిమీర నొక్కటి — పలుగాకి

యవనికయును చాప నెనయ నొకటి — తెరచాప

పత్రంబు గ్రావంబు పరగంగ నొక్కటి — ఆకురాయి

నేత్రంబు శిశువును నెనయ నొక్కటి — కనుపాప

వెన్నుండు మఱికాంత వివరింప నొక్కటి — విష్ణుకాంత

వస్త్రంబు మగజాతి వరుస నొకటి — చీరపోతు

యన్నిటికిఁ జూడ నాల్గేసి యక్షరములు
నేకపదముగ జెప్పుడీ యిలను బుధులఁ

జెప్పఁగలిగిన నే నిత్తు చిన్న మాడ
చెప్పలేకున్న నగుదు నే చిన్ననగవు. ౬౧

పఱియు జలమును నక్షత్రమును గూడి
యొక మాట లోపల నుండ వలయు
కఠినంబు చంద్రుండు ఖడ్గంబు నివి గూడి
యొకమాట లోపల నుండవలయు
నిజమును కాంతియు ద్విజరాజు నివి మూఁడు
నొక మాట లోపల నుండ వలయు,
నచలంబు బోపణ మధిపతి యును గూడి
యొకమాట లోపల నుండ వలఁయు

దీని వివరంబు జెప్పెదు ధీమతులకు
నెలలు పండ్రెండు గడు విత్తు నేర్పుతోడ
మారభస్మాంగ! గంగో త్తమాంగ! మేని
మడుగు సెలభీమలింగ! సామజ విభంగ! ౬౨

పఱియు ముఖమును బరగ బీజమ్మును
నొకమాటలోపల నుండవలయు చిలుకముక్కు-గింజ
నాచార్యుఁడును దాన మాభరణము గూడి
యొక మాట లోపలనుండ వలయు
వస్త్రంబు ముంగిలి వరుస వృక్షముగూడి
యొకమాట లోపల నుండ వలయు బట్టగడపచెట్టు

....

....

దీనికర్థంబు దెలిపెడు ధీమతులకు
నెలల పండ్రెండు గడు నిత్తు నేర్పుతోడ
మారభస్మాంగ! గంగోత్తమాంగ! మేని
మడుగు సెల భీమలింగ! సామజవిభంగ. ౨౩

౨౩ వాపిసెట్టి సీతారాములు

ఈక్రింద తెలుపుచున్న ముప్పదినాల్గు సీసములు నాగర కర్నూలు తాలుకా తిమ్మాజిపేట నివాసి అయిన వాపిసెట్టి సీతారాముడను కవి వ్రాసినట్లు చివరి సీసము వలన తెలియుచున్నది. ఇతని కాలము సరిగా తెలియదు. పద్యముల యందు పాండిత్య ప్రకర్షకు కావీయక సులభ శైలిలో చమత్కారమునకే ప్రాముఖ్యము నిచ్చినట్లు పఠితల కవగాహనమగును. ప్రతి పద్యమున నొక క్షేత్రదైవమును వేరొక్కనుటయే గాక వినాయకుడు, శారద, లక్ష్మి, పార్వతులను, వ్యాస, వాల్మీకి కాళిదాసులను స్మరించినాడు, తన సొంత జిల్లా అయిన పాలమూరు (మహబూబ్‌నగర్) కు సంబంధించిన దేవుళ్ల నందఱను కూడ వేరొక్కనాడు, కవి ఈ పద్యములను మఱికొన్నిటిని వ్రాసెనా? లేక ఇవియేనా? అని అనుమానము లభించినంత వరకు ఈ విద్యాలతో సంతృప్తి నందుదాము,

ఈ పద్యాలు కూడా లింగమూర్తిగా రొసంగినవే.

పార్వతీరమణుఁ డే పడఁతిని తల నుంచె? గంగను
పరమయోగులు గట్టు పటము నేది? ఐణేయం
విద్యావిహీనుని విజ్ఞు లేమందురు? పశువు
వేల్పులందున దొలి వేలు పెవరు? జవని

జూదమందున ధర్మసుతు నెవ్వ డోడించె — శకుని
చంద్రజూటుకు సాటి చతుర యెవరు? — గేదంగి
బాలకృష్ణుం డాడు భంగిమ పేరేమి? — తాండవం
శూలిచూపుల చేత సోలె నెవఁడు? — కాముఁడు

నన్నిఁటికిఁ జూడ రెండేసి యక్షరములు
నడిమి మాత్రంబు జూచిన నయముగాను
నలరు గణనాథునకు మేము నను దినంబు
వందనము జేనెదము లోక వందితముగను. ౭౪

పార్వతీరమణుని పట్టణం బెక్కడ? — ఈశాన్యం
పరమేష్ఠి సతి పేరుఁ బలుకుఁ డేమి? — శారద
ఖడ్గంబునకు వాడి గలిగి యేమిట నిలుచు? — పదును
కాంతల ముఖమందు గలుగు నేది? — తిలకం
పతిమందున నేమి వైకుంఠ మునిచెను — లక్ష్మిని
వసుమతీశుల వద్ద వ్రాఁత కెవరు? — వ్యాపార్లు
కాంతలలో మేలు గణుతింప నెవ్వతె? — ఊర్వశి
పరమాత్ముఁడేఁమిట పడఁతిఁ జేసె? — రాతిని

నన్నిఁటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలు జూచిన నయము గాను
శారదయు లక్ష్మి పార్వతి శాశ్వతముగ
మనల కరుణా విధేయులై మనుచు చుంద్రు. ౭౫

భూతనాథుని సతి భూషణం బెయ్యది? — కాలబము
భువిలోన నెవ్వరు పూజనీయులు? — బాహ్మలు
ఏవామస్మరణచే నేగె ఖట్వాంగుడు? — గోవిందా

ఎగసి తృణావర్తు నెవడు గూల్చె — కృష్ణుడు
జనకు కూతురు సీత జన్మించు నొక్కడ? — కమలం
గిరిరాజ నందిని గిత్తయేది? .... — సింహోంద్ర
నరుని కాయము తీరు పరికింప నెట్టిది? — వ్యాధం
పుడమిలో నూతులు పూడు నెట్లు? .... — ఉర్లుట

నన్నిటికి జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలు జూచిన నయము గాను
నలరు ముమ్మూర్తులెప్పుడు ననుదినంబు
మనల కరుణావిధేయుఁడై మనుచు చుండు, ౬౬

భళాణరాయుఁడు పశుపతి కేమిచ్చె? — స్వర్ణని
పర్వతంబుల నొంచు ప్రబలుఁ డెవ్వడు? — పాకారి
వన్నెకు ప్రియమైన వస్తువు పేరేమి? — పసిడి
వనచరుఁ డెవ్వని వలన బుట్టె? — రవికి
పుట్టు లిబ్బుల వాని పొసగ వాహనమేమి? — అశ్వము
పూతన విషమునే పుంత నునిచె? — స్తనాలో
పటుంబు లోపల పదునైదు యేముండు? — తిథులు
హరి యెట్టి రూపమై యడిగె బలిని? — వడుగు

నన్నిటికిఁ జూడఁ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నలరు నట్టి
కాశి విశ్వేశ్వరుండెప్డు కరుణతోడ
మనల కరుణా విధేయుఁడై మనుచు చుండు. ౬౭

వనజసంభవునకు వాహనం బేమిటి?	మరాళం
కలకంఠు డేమిచ్చె కాంత కొలకు?	సామేను
జిక్కలలో తొల్త లెక్కొత్తు దేనిని?	అశ్వని
కాంతల యురమందు గలుగు నేవి?	సరులు
కమల నాభునకును కందర్పు డేమగు?	కొడుకు
గగన మండల మందు గలుగు నేవి?	తారలు
కంస మర్ధనునకు ఘనవాహనం బేమి	పక్షీంద్రం
కలికి కుచంబుల గప్ప నేది?	కంచుకం

యన్నిటికి జూడ మూడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నయముగాను
నలరు రామేశ్వరుండును నహరహంబు
మనల కరుణా విధేయుడై మనుచు చుండు. ౭౮

పొలతులు చేపట్ట నలరు చూపెయ్యది?	మాకందం
పసిబాల పోరు నే భంగి మాను?	చూచిన
కలువల చెలికాని కడ భార్య పేరేమి?	రేవతి
కమల గర్భునకును కాంత యెవరు?	భారతి
కైక బుద్ధి చెఱచు కాంత నామం బేమి?	మందర
గౌరీశునకు మారు పేరు నేది	పురారి
బాలుర గ్రేపుల బరగ దాచె నెవండు?	అజుడు
వైవతసుతకును రమణు డెవడు	బలుడు

అన్నిటికి జూడ మూడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నలరు చుండు

కంచివరదుడు పాలించు ఘనత తోడ

మనల కరుణా విధేయుడై మనుచుచుండు. ౯౯

పరగ పూజకు దెచ్చు ఫలము నేమందురు? కొంకాయ

పశుపతి విష మెందు పరగ నిల్పె? గళము

సూచనల్ దెలిపెటి సుషిర వాద్యం బేమి? కాహళ

సింహంబు దేనిని చెలఁగి తినును హస్తిని

సోమశేఖరు మేన పాము లేమై యుండు హారాలు

సోముని కాకకు సమయు నేది కమలం

శ్రీ చెన్నకృష్ణుఁడు స్త్రీల నెట్టులఁ గూడె లాలించి

సీతకే మొసఁగెను క్రోఁతి యపుడు ఉంగరం

నన్నిఁటికి జూడ మూడేఁసి యక్షరములు

నడిమి మాత్రల యందున నలరు చుండి

కాళహస్తిని వెలసిన ఘనుడు నెపుడు

మనల కరుణావిధేయుడై మనుచు చుండు. ౯౦

పొంచుండి మామఁడు త్రుంచెను దేనిని కోతిని

శంభుండు గప్పిన శాలు వేది చర్మము

పూతనయై వచ్చి పాలియించె నెవ్వరి బాలల

పెద్దజాతికి మాఱు పేరదేది గ్రావేంద్రం

చందురుఁడే తీరు ముందుఁగా గనిపించు వంకర

జలజాతు చక్ర మే చలువ నుండు వట్రుము

ఫాలాక్షు తనయుని పఱివాహన మేది నెమలి

హరి యేమియై పురా లవని గూల్చె? బాణమై

నన్నిఁటికి జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నలరు నట్టి
తిరుమలేశుండు నెప్పుడు స్థిరముతోడ
మనల కరుణా విధేయుడై మమచు చుండు ౯౧

పద్మనాభునిప్రక్క బాయని దెవ్వరు శ్రీలక్ష్మి
పంక్తిముఖుం డేపేఁ బలిమి ఁగూడె రంభను
భాగీరథుం డేమి పాటించి తెచ్చెను గంగను
భావజ జనకుని పానుపేది? నాగము
గృహరాజ సూనుని ఘనమైన పేరేమి యముడు
మహిలోన భూపతి మన్ననేమి కరుణ
మత్స్య మే కార్తెలో ముందు జన్మించును స్వాతిని
సోమకు నేమిత్తై స్వామి దునిమె మీనమై

నన్నిఁటికి జూడ మూడేసి యక్షరములు
నాది పంక్తిని జూచిన నలరు చుండు
నట్టి శ్రీరంగనాయకుఁ డనుదినంబు
మనల కరుణా విధేయుడై మనుచుచుండు ౯౨

ఇంద్రతనూజుని యింతి నామం బేమి సుభద్ర
యిందు శేఖరు హారమందు నేమి రుద్రాక్ష
గోపాలకృష్ణుండు గోఁట నెత్తిన దేమి అచలం
కొడుకును బొంచి తాగూడు చేమి స్త్రీలను
పాండు పుత్రుల కెప్డు పగఁగోరు నెవ్వడు ? రారాజు
ఫాలాక్షుఁడే సతిఁ భ్రమసి గూడె ? ఉమను

గంధర్వ చేజిక్కి కరి యెట్టు మొఱడెట్టె ఓస్వామి
కడగొట్టు దశరథు కాంత యెవరు సుమిత్ర

నన్నిటికి జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రల యందును నలరు చుండు
భద్రగిరి రామస్వామి నిబద్ధము గను
మనల కరుణా విధేయుఁడై మనుచుండు ౮౩

జనులు మోక్షముఁ గోరి జేరెటి పురమేది ? కాశికి
జగతీశునకు నేమి శేఖరంబు కరుణ
భరతాగ్రజుని మాత పరగ నామం బేమి కౌసల్య
పసుల కేమిట పాడి ప్రబల మగును వానల
శ్రీచందనమునకు జెలఁగిన గుణమేది ? సుగంధం
ధృతరాష్ట్రు డేమిట కన్నుఁ గనియె? కండ్లతో
నగజకు భర్తయై నెగడెను నెవ్వాఁడు పురారి
యజుడు జన్మించిన యట్టి దేది ? కమలం

యన్నిటికి జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నలరు చుండు
నట్టి శిరిసనగండ్ల రామయ్య యెపుడు
మనల గరుణా విధేయుఁడై మనుచు చుండు ? ౮౪

ఖాండవం బేటికి గాల్చెను సప్తార్చి ? అజీర్తి
కాలకేయుల గూల్చగలిగె నెవఁడు గాండీవి
కటకంఠు సుతునకు ఘనవాహనం బేమి నెమలి
కాంతకన్నుల కేమి కప్పు బెట్టు కాటుక
హేమకశిపుతమ్ము నామమ్మణఁచె నేది వరాహం

భువి వసంతంబున బొలఁచు నేది ఆమని
దేహతాపము జేయు దేవత పేరేమి పోచమ్మ
ధరణిమేఖల యయి దనరు నేది ? సంద్రము

యన్నిఁటికి జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నలరు చుండి
జీడికంటిని గల రామ చెంతురుండు
మనల కరుణా విధేయుఁడై మసుచుచుండు . ౯౫

వ్రతములలో నుత్తమోత్తమ మేయది కేదార
వసుదేవ తనయుఁ డెవ్వని వధించె మామను
ధృతరాష్ట్ర సుతుఁ డేల హ్రదము లోపలఁ జొచ్చె దాగుండ
నింద్రుని వనము నేమందు రిలను ఖాండవం
కీచకు వధియించి కీర్తి బొందె నెవండు భీముఁడు
కఱకంఠు తలపైని గలుగు నెవఁడు రేరాజు
మగల మగువలను మరులు గొల్పు నెవండు మరుఁడు
నాతపత్రంబున కందు రేమి గొడుగు

యన్నిఁటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నలరు చుండు
దామగుండము రాముండు దయను జూచు
మనల కరుణా విధేయుఁడై మనుచుచుండు. ౯౪

సృష్టిని తరువుల శ్రేష్ఠమైనది యేది! శ్రీగంధం
శివుఁడు జూటము నందు జేర్చె నేమి గంగను
హరిహరాదుల కెల్ల హార తిచ్చెటి దేమి కర్పూరం

చంద్రుని యందున్న చందమేమి హరిణం
బలిని యెచ్చట నుండి పంకజాతుఁడు గాంచె పంచను
సితకరుఁ డెన్నఁడు సిరి వహించు పున్నమి
దశరథాగ్రజ సూను ధరణి నేమందురు? శ్రీరామ
నా దేవయానకు నధిపుఁడెవఁడు యయాతి

నన్నిఁటికి జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రల యందున నలరియుండు
గంగపురి చెన్న రాయండు కరుణతోడ
మనల కరుణా విధేయుఁడై మనుచుచుండు. ౮౭

త్రిపురారి కంఠంబు తీరు నేమందురు శ్రీకంఠం
ధర్మరా జెన్నాళ్లు తనకు నడిగె ఐదూళ్లు
నగములలో మేటి నగము నేమందురు మేరువు
నారి వక్షమునకు నందమేమి హారము
మొసలిచేతను జిక్కి మొఱవెట్టినది యేమి గజము
శాకంబులకు రుచి సల్పు నేది? శాలింపు
గట్టిరాయని పట్టి గణుతింప నేమందు అగజ
రిందున కేపేరు నంద మొందు సోముడు

నన్నిఁటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలయందున నలరుచుండు
నట్టి కందూరు రామేశుఁ డనుదినంబు
మనల కరుణా విధేయుడై మనుచుచుండు. ౮౮

గౌతము సతిగాంచి కామించె నెవ్వడు	జంభారి
కమలాతు నాభిని గలుగు నేది	వారిజం
దశరథేశుండును ధరణిజ కేమంపె	ఉంగరం
ద్రౌణి బాణం బేడ తరుణి నేచె	కడ్పులో
కొట్టలేక యశోద పట్టి నేమిటగట్టె	రోలను
కౌసల్య సుతు కింపు గానిదేమి	అన్యతం
బూరుగు పంటకై కీరమెందుకు జేరె	ఆశించి
ప్రహ్లాదుఁ డేమని పలవరించె	శ్రీహరి

నన్నిఁటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలఁ జూచిన నలరు చుండు
భారిగడ్పుల నరహరి భవ్యముగను
మనల కరుణా విధేయుఁడై మనుచుచుండు. ౯౯

కృష్ణుఁ డే కాంతతోఁ గ్రీడించె పసివాడు	రాధతో
రావణానుజుఁ డేది రాము కిచ్చె	మర్మము
కాకుత్థ్సుఁ డెవరిని గలిసి వారిధి గట్టె	కపుల
జనకజ కోరిన జంతు వేది	హరిణ
వానపామునకుండు వనరైన పేరేమి	భూనాగం
ఆటతీరుపువేళ పాటయేమి	హారతి
దాతలఁ గని యర్థిదాపు జేరుట యేల	ఆశించి
దండి నరక ప్రాప్తి దనరు నెటుల	ద్రోహన

నన్నిఁటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలయందున నలరు చుండు

ధర్మపురి నారసింహుండు నిర్మలముగ

మనల కరుణా విధేయుఁడై మనుచుండు. ౯౦

పరమేష్ఠి గమనించు పక్షి వాహనమేది రాయంచ
నదులపుట్టుక కేవి నాధులయ్యె కొండలు
నంబిస్త్రీలను యేమనందురు జనులెల్ల నంబెత
పాకారి వేనిని పగగ నొంచె గట్లను
చేపచూపులుగల చెలియ నామం బేమి మీనాక్షి
చతురాస్య ప్రియమైన చెలువ యెవరు శారద
వైవాహికములందు వాసి భూషణ మేమి శాసిగం
వజ్రవాహనముకు వైరి యేది సింహము

యన్నిటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలయందున నలరు నట్టి
యెండబెట్ల నృసింహుండు నెల్లవేళ

మనల కరుణా విధేయుఁడై మనుచు చుండు. ౯౧

సంపన్నతకు పేరు జగతి యందున నేమి శ్రీమంతం
వంశంబు నేమంద్రు వసుధయందు వంగడం
నిందుకు పదునారు నంద మేమై యుండు కళలు
నగజకు నే సొమ్మ్ము లందమయ్యె రాగివి
నారద జనకుని నామ మేమందురు విరించి
హరిశ్చంద్రుం డెట్టు లవని నేలె సూనృతం
రాముండు బోయిన రాజెట్లు మృతినందె కృశించి
ననుఁ డెట్టుల నన్న వెనుక బోయె సహనం

నన్నిటికిఁ జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలయందున నలరుచుండు
చెలఁగి మంగళగిరి నారసింహస్వామి

మనల కరుణా విధేయుఁడై మనుచుచుండు. ౯౨

వానరబలమెల్ల వార్ధి యేమిటఁ గట్టె — గుండ్లు
వైరులఁ బైకెత్తు వడువు నేది? — డాలు
యంబుధి తఱువగా నందు బుట్టిన దేది — లక్ష్మి
యవని నహల్య యేమగుచు బడియె — రాయి
హరి పవ్వళించిన యాకు వృక్షంబేమి — మఱ్ఱి
పశుపతి నేతీరు బ్రజలుఁ గనిరి — లింగం
శంభుని జడలోన జెలఁగి నిలిచిన దేది — గంగ
యాననంబున కేది యందమయ్యె — ముక్కు

అన్నిఁటికిఁ జూడ రెండేసి యక్షరములు
నాదిమాత్రల యందున హర్షముగను
గలుగు గుండాలరాముండు కరుణతోడ

మనల కరుణావిధేయుఁడై మనుచుచుండు. ౯౩

కపిలుఁ డే నృపజుల శపియించె కోపించి — సగరు
రాజుల సభ కేది తేజ మొసఁగు — విద్యుత్తు
బాలకృష్ణుఁడు వేని పరగంగ గాచెను — ఆలను
దంతంబులకు కాంతి వింత యేమి — దాచెను
యేమిబెట్ట మనుష్యుఁ డెన్నిక కెక్కును — అన్నము
నెవరు పంపఁగ రాముఁ డవని విడిచె — కైకేయి

మత్స్య మేటికి గాలమేసిన వచ్చును ఆళకు
మహిని పెద్దలు నెక్కు ట్రమాను లేవి? పావాలు

యన్నిఁటికిఁ జూడ మూఁడేసి యతురములు
నడిమి మాత్రల యందున నలరు చుండి
కీర్తిఁ బడసెడు గద్యాల కేళవుండు

మనల కరుణా విధేయుఁడై మనుచుచుండు. ౯౪

నలుఁడు జూదంబాడి యడవికేగెడు వేళ
నేమిటి విడిచి తానేగె భువిని స్వక్షిని
పర్వతంబునకును బ్రతినామ మెయ్యది శ్రీశైలం
పౌలస్త్యుఁడనుమ నే వలను గాల్చె? వాలము
దరుణులు తఱచుగా దాము జూపున దేమి విభ్రమం
దక్షిణంబున నుండు దైవ మెవరు యముఁడు
నన్నదమ్ముల భార్య లంద రేమండురు ఏరాండ్లు
హరికి పండ్లెవ్వతె యడవి నొసఁగె శబరి

నన్నిఁటికిఁ జూడ మూఁడేసి యతురములు
నడిమి మాత్రల యందున నలరు చుండు
నట్టి శ్రీశైలభ్రమరాంబ యనుదినంబు

మనల కరుణా విధేయయై మనుచు చుండు ౯౫

చిన్నికృష్ణుని నోటఁ గన్నది తల్లేమి భూగోళం
యంబ యేమనె రాముఁ డడవి కరుగ దీవించె
నంబరీషుండు నేత్రవ మాచరించెను ద్వాదశి

యిమ్ముగా రవిజుఁడు సొమ్ము లే సవిఁదాచె ? భూమిజ
నినజభృత్యుని తండ్రి నేమి యండ్రు ? వాయువు

అన్నిటికి జూడ మూఁడేసి యక్షరములు
నడిమి మాత్రలయందున నలరుచుండు
నా జగన్నాథస్వామియు ననుదినంబు
మనల కరుణావిధేయుఁడై మనుచుచుండు. ౧౦౩

ఇంద్రుఁ డేద్రమినాఁడు పొందు నే సతియింట ? స్వాతిలో
కోకి లే చిగురులు గోరుచుండు ? క్రొమ్మావి
నిండజుం డెందులో ఖండేందు నోడించె ? ఆజిలో
శూరుఁడు చెలి మేల చేరదీయు ? దప్పికి
నందాతజుఁడు తల్లి కెందు సృష్టిని జూపె ? నోటను
నతివల కేమిట నంద మొసఁగు ? కచభ్రి
మడుగులో కృష్ణుని మెడను జుట్టిన దేమి ? పన్నగం
హరిఁ యేమియై భూమి నడిగె బలిని ? వడుఁగు

యన్నిటికిఁ జూడ మూడేసి యక్షరములు.
నడిమిమాత్రలయందున నయముగాను,
వెలయుచుండిన తిమ్మాజిపేట చెన్ను
మనల కరుణావిధేయుఁడై మనుచుచుండు, ౧౦౪

వాలి సుగ్రీవుల వైర మేగతి గల్గె ? తారకై
మందర యెవరితో పొంద జెప్పె ? కైకతో
కొంకక హనుమఁడు లంక నేమిట గాల్చె ? తోకన
కోరి కయ్యము నొడగూర్చు నెవఁడు ? నారదు

యినసుతాగ్రజు జీరి యిలఁగూల్చు మృగ మేది ? దుందుభి
దుర్యోధనుం డెవరితోడ గూలె ? భీముని
కొంతలు తిలక మే చెంతను నుంతురు ? నిటలం
దశకంధరుఁడు సీతఁ దాచె నెచట లంకలో

నన్నిఁటికిఁ జూడ మూడేసి యక్షరములు
తల్లక్రిందౌచు పేరులు దనరుచుండు
నుత్తరంబులు వీనికి చిత్త మలర
తెలిసికొనుడయ్య కవులార! తేఁటపడఁగ. ౧౦౮

వసుధలో సురలకు వైరియు నెవ్వఁడు క్రవ్యాత్తు
దశరథవిభు నగ్రదార యెవతె ? కౌసల్య
శంభుని రాణిని జనులు నేమందురు ? భవాని
పాము లుండెటి తావు నామ మేమి ? వల్మీకం
యతివల ముంజేతి కంద మేమై యుండు ? కంకణం
గౌతము సతితోడ గలిసె నెవఁడు ? పాకారి
కృష్ణుఁ డెవ్వరితల గినిసి నాట్యము జేసె ? కాళియ
నృగరాజుఁ యేమిచ్చి నూతఁ బడియె ? గోదానం
నుదధి గట్టెటివేళ నుడుత కా నేమిచ్చె ? ఇసుక
రమణుల కీయఁగ రాని దేది ? అలుసు

యన్నిఁటికి జూడ మూడేసి యక్షరములు
నడిమిమాత్రలు జూచిన నయముగాను
వ్యాసవాల్మీకులును గాళిదాసు లెపుడు
మనల కరుణావిధేయులై మనుచుచుండ్రు. ౧౦౯

బ్రధ్న చేనే పఱి పఱువికలం బాయె ? సంపాతి

బాండవేయుల గురుపత్ని యెవరు కృపిణి

కందర్ప కేళికి కడు రమ్య మేయది పూసెజ్జ

కాయ మేమిటిలోన గలియు తుదకు మట్టిని

వెలయ దేవతలందు విబుధుఁడు నెవ్వఁడు ఆసీరి

తేరిపై తమ గుర్తు తీరు నేది పతాకం

మూడుమూర్తుల కాదిమూలంబు నెవ్వండు విరాట్టు

హిమవంతుఁ డేమిచ్చె నీశ్వరునకు ఉమను

నన్నిఁటికిఁ జూడ మూడేసి యక్షరములు
నడిమిమాత్రలయందున నలరుచుండు
వాపిసె ట్టింటిపేరుతో బరఁగుచున్న
సీతరాముఁడు చెప్పె నీ సీసములను. ౧౦౬

౨౫ శ్రీ లక్ష్మీనరసింహక్షేత్రము

కొద్దికాలము క్రితము - ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక (ప్లవంగ - మార్గశిర. పుష్య. సం. ౫౬ సం,౫. పుటలు ౫౮-౬౦) యందు - కర్తృత్వము తెలియని అర్వపల్లి నృసింహస్తోత్రము (సంస్కృతము)ను - ప్రకటించి - సాహితీలోకమునకు తెలియబరచితిని. ఆది మిక్కిలి జటిలమై - ప్రౌఢమైన రచన. ప్రస్తుత శ్రీ లక్ష్మీనారసింహస్తోత్రము - కూడా కర్తృత్వము తెలియనిదే! సూర్యాపేటలో నున్న మిత్రులు శ్రీమాన్ ఆసూరి మరింగంటి పురుషోత్తమాచార్యుల వారి ద్వారా దీనిని సంపాదించితిని. (వీరు సూర్యాపేట డిగ్రీకళాశాలలో ఆంధ్రోపన్యాసకులు) అతి ప్రాచీన

పత్రములపై జీర్ణావస్థలోనున్న యీ కృతిని శ్రీమాన్ ఆచార్యుల వారు ప్రవాసి యిచ్చి సాహితీలోకమున కొక నూతన రచనను పరిచయము చేయు నవకాశము కలిగించినందులకు వారికి నా ధన్యవాదములు,

బీజాక్షరయుతమై శ్లేషపటుత్వము గలిగియున్న యీ స్తోత్రమును యథాతథముగా పొందుపరచుచున్నాను. విజ్ఞులందరి బాగోగుల దెల్పిన కృతజ్ఞతాపూర్వకముగ గ్రహింపగలను.

ఇక ఈ స్తోత్రమును చిత్తగింపుడు.

శ్రీ లక్ష్మీనారసింహస్తోత్రమ్,

౧

శ్రీవత్సాకం త్రినేత్రం శశిసమధవళం చక్రహస్తం సురేశం
వేదాంగో వేదనాదో వినుతసురపతి ర్దేవరూపః పరేశః
ఓం ఓం ఓంకారగమ్యం ఉడుపతిసదృశః ప్రజ్వలత్ పావకాక్షుః
క్ష్రాం క్ష్రీం క్ష్రీం బీజరూపో నరహరివపుషః పాతు మాం నారసింహః.

౨

గోళండం వారణాండం దరదరదరదం దర్పదర్పోరుదండం
డింభిం డింభిం డిడింభిం దహమదహమహం ఝుంపఝుంపైర్ఝుం ఝుంపైఃఝుం
తుల్యాస్తుల్యాస్తు మౌఘం ఘుమఘుమఘుమితో కుంకుమఃకుంకుమాంకే
ఏతత్తే పూర్ణయుక్తో వహతు కహకహాః పాతు మాం నారసింహాః॥

౩

ఝుంఝుం ఝుంకార కారం ఝుటఝుటఝుటితో జానుదేశం ఝుకారం
హంహంహం హంసహంసం హసతి కహకహాః హాస హాస్య ద్వినేశం

వంవం వందారుకల్పం వరుణతరుణితం వామలభ్యం సులభ్యం
లంలంలం లాలితాస్యోఽలఘుగుణవినుతః పాతు మాం నారసింహాः॥

౪

భూభృత్ భూభృత్ భుజంగం ప్రబల ఖరఖగ ప్రజ్వల జ్వాలమాలాः
గర్జం గర్జం గగర్జం ఖచఖచఖచితం గర్జ దుర్జం జయంతం
భూభాగం భోగభాగం గగ గగ గమనం గండమృత్యుత్సకంఠం
స్వచ్ఛం స్వచ్ఛం స్వగచ్ఛం స్వజనజనధృతః పాతు మాం నారసింహాः॥

౫

యద్భద్రం గర్జగర్జం ఘుమఘుమఘుమితో బాలచంద్రార్ధ దంష్ట్రో
హేమాభాసానురూపో ఝుటఝుటఝుటితో జాత్యమానస్తు భీతిः
దంతానాం ఖాదపానం ఝుటఝుటఝుటితో భీషభీమ స్సురేంద్రో
నిష్కామోఽర్కం సురేశో గహగహగహనः పాతు మాం నారసింహాः

౬

ప్రాజ్వప్రోద్భూత కర్ణం స్ఫురదనల హల ప్రత్ఫోఢిహల్లోల జిహ్వో
భూభగ్నో భ్రూకుటిశ్చ జ్వలదనలముఖ శ్చక్రురంగార ఘోరः
స్తంభోర్జం జంభనాశం స్ఫుటనట డనలో ద్భ్రాంత భూభృత్స్
హ్రాస్రా
ఖర్జర్జర్జో గ్రదంష్ట్రో నటనటదనలः పాతు మాం నారసింహాः॥ ౧౧౨

౭

కింకేశం మస్తకేణో నరహరిసదృశం దేవసత్త్వం గృహీత్వా
వేదాద్యో విప్రవంద్యో శ్రుతిరుపనయనం శస్త్ర వద్యోగశేషమ్
చాపం పాశం చ ఖడ్గం పరశువిషతరం శూలపాశం కుఠార్ష్టిం
ఇత్యేవం దైత్యనాశం ప్రకచవిదళనः పాతు మాం నారసింహాः ౧౧౩

౭

శంఖం చక్రం చ చాపం పరశు విషతరం శూలపాశం కుశార్ష్టిం
బిభ్రాణం వజ్రఖేటం హలముసలగదాకుంత మత్యుగ్రదంష్ట్రమ్
జ్వాలాకేశం త్రినేత్రం జ్వలదనలముఖం హారకేయూరభూషం
ధ్యాయే ప్రత్యక్షరూపం పరమపదపతిః పాతు మాం నారసింహః॥

౮

కుందేదు శ్యంఖవర్ణం కృతయుగభగవాన్ పద్మముక్తాప్రభాసో
త్రేతాయాం కాంచనాభః పునరపి సమయే ద్వాపరే రక్తవర్ణః
శుభ్రాంశం ప్రాప్తకాలే కలియుగసమయే నీలమేఘూబ్జనాభః
ప్రాగ్జ్యోతిః స్ఫటికర్తా పరబలదహనః పాతు మాం నారసింహః॥ ౧౧౪

౯౦

పాదద్వంద్వం ధరిత్ర్యాం కటివిపులతరో రేమ్రురుమధ్యాంగమేతః
దుక్చర్షం తస్య నాభిః కులిశనఖముఖ శ్యంద్రసూర్యాగ్ని నేత్రః
హాహాహాహా హాహాహం హనహనహనన ఖీష ఖీమాట్టహాసం
వక్త్రం వహ్నిస్తు నిత్యం సకలగుణయుతః పాతు మాం నారసింహః॥

౯౧

నాసాగ్రం పీనగండం పరబలదహనం బద్ధకేయూరహారం
కాదాదంష్ట్రాకరాళం పరిమితగహనం కోటిసూర్యాగ్ని భాసమ్
గంభీరం పింగళాక్షం భ్రుకుటియుగముఖం షోడశార్ధార్ధబాహుం
వందే భీమాట్టహాసం వికృతివిదళనః పాతు మాం నారసింహః॥ ౧౧౬

౯౨

యద్దంష్ట్యా నారసింహం కృతనఖముఖ తస్త్రీక్ష్ణదంష్ట్రాకరాళం
పింగాక్షం లంబకర్ణం హుతవహసదృశం కుంచితోద్యగ్రకేశమ్

భీత స్తం దానవేంద్రం సుగవరభయదం శక్తిమూర్తిం సహస్తం
హాహాకింకింక మేతం క్షుభితజనధృతః పాతు మాం నారసింహః॥ ౧౦౮

౧౩

ఘోరం భీమం మహోగ్రం స్ఫుటనటకుటిలం భ్రూలతాభీలఫాలం
ఫాలాక్షం చోర్ధ్వకేశం ప్రళయశశిముఖం వ్రజదంష్ట్ర కరాళమ్
ద్వాత్రింశద్బాహుయుక్తం వరపరశుగదాశూలపాశం కుఠార్జ్ఞ
ఇత్యేవం దేవనాదం ప్రకచవిదళనః పాతు మాం నారసింహః॥ ౧౦౯

౧౪

క్రోధాదుద్భూతనాశ స్ఫుటసుషిరగళధ్వాంత నిర్ఘ్మాంత భూభృత్
భూత స్తంభాయుత స్తం స్ఫురధధ ధవళం తీక్ష్ణదంష్ట్రా కరాళమ్
దిక్షు ప్రక్షిప్త చక్షు క్షితిధరభరభూ ద్విస్ఫహాసా సుచక్షుః
రక్షో వక్షోక్షరాంశుః క్షుభిత నఖముఖః పాతు మాం నారసింహః ౧౧౦

౧౫

రక్షోవక్షోవిదార్యో ఖనతనఖముఖై ర్విస్ఫులింగోజ్జ్వలాక్షో
రక్షోభిః స్తంభనిర్భజ్జటఝుటవికలో ధ్వాంత నిర్ఘ్మాంతసంఘైః
రక్షోనానాత్మజన్మా సునయనశమితో భక్తవాత్సల్యరక్షుః
వక్షోనిక్షిప్తలక్ష్మా ర్విక్పతి విదళనః పాతు మాం నారసింహః ౧౧౧

౧౬

ప్రహ్లాదానందమానం జ్వరమరణభయం మృత్యుచారోపమానం
పాశం శస్త్రాస్త్రహారం విషధరదమనం ప్రాప్య సంసారరోగాత్
స్తోత్రం భక్తిప్రయుక్తం వరసకలఫలం సర్వదారిద్ర్యనాశం
ఐశ్వర్యం కాంతియుక్తం సకృదపి మనసా ధ్యాయతే యస్య ముక్తిః
౧౧౨

శ్రీయాదగిరి లక్ష్మీనారసింహస్వామి స్తోత్రశ్లోకములు

ఈస్తోత్రకర్త శ్రీమాన్ శ్రీపెరుంబుదూరు రాఘవాచార్యులు గారు. వీరి పరిచయము-పద్యాలు ముందు వేరొక్కనవైనవి.

ఇది సంస్కృతరచన గావున నిచట పొందుపరచుచున్నాను.

(భువనగిరి తాలూకా యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని గూర్చిన నవరత్నమాలికా స్తవము)

౧

శ్రీమచ్ఛీరత్నగర్భా హృదయ సరసిజాతప్రభా భానుబింబం
కంపాకంపానుకంపా మృతరపభరితా హ్లాదప్రహ్లాదడింభమ్
శుంభత్సంరంభ గంభీరతను రుచిజితప్రావృ డంభోదకాండం
వందే యాదవాద్రిమాభృ త్కటకపటుభుజా రంహలక్ష్మీ నృసింహమ్.

౨

అభ్రాభ్రాజ దవ్యాజనిరుపమ దయాసార ధారానుసారం
కోపాటోపప్రదీప్త ప్రకటతరగరుద్ద్వంద్వ భూమప్రతాపమ్
వ్యాప్తిప్తస్వర్ధిగంత ప్రథితగుణగణారంభవీ ర్యవాహం
వందే యాదవాద్రిమాభృత్ ... ... నృసింహమ్ ౧౨౪

౩

కాటిల్యాటవ్యటత్కాంచనతను నయనభ్రాంతికృ చ్చంబరఘ్నం
లాంగల్యబ్జాంకుశేంద్రాయుధరుష శుభరేభోజ్జ్వల త్పన్నవాబ్జమ్
ఆపన్నాపన్న గేంద్రం శుచినియమగుణార్యాభి వంద్యాభిధేయం
వందే యాదవాద్రిమాభృత్ ౧౨౫

౪

స్వర్ధామార్ధేసితార్ధేందు మకుటద్రుహిణ స్వర్ధినిర్ధూననాథ్యం
దుర్ధర్షాశేషవేషం ప్రళయశుచిరసజ్ఞాభ జిహ్వాకరాళమ్
ధావళ్యబ్రహ్మసూత్రం కటితటఘటిత ప్రోతవస్త్రోత్తరీయం
వందే యాదవాద్రిమాభృత్ ౧౨౬

౫

రుష్షడ్వర్గానిలాద ప్రపమదశమనక్ష చ్చండతుండాండజాగ్రం
జాగ్రద్బధ్నత్విడోషా పఘునమఘుమమహీంద్ర ప్రౌఢలేఖాధినాథమ్
మిథ్యస్వప్నాద్యవస్థా త్రయగహనద హద్ధవ్యవాహోపమానం
వందే యాదఱుమాభృత్ ౧౨౭

౬

ఖండాఖండోక్తికాండం కరశరశరధిం మంజుమంజీరపుంజం
గాంభీర్య స్థైర్యధుర్యం రదవదనజితాస్తోకముక్తామృగాంకమ్
చేతోజాతాహితాభఃప్రభవభవభవారాధితామేయమూర్తిం
వందే యాదఱుమాభృత్ ౧౨౮

౭

సంవిద్విద్యానవద్యం సురుచిరశయనీకృత్య ఫణ్యాధిపత్యం
మాగారోరఃకవాటం ప్రకటతరనటత్కైసర్ర్యాసురాంగమ్
భక్తవ్యక్తానురక్తం దరదరిదరసంసక్త దోర్లేలిహానం
వందే యాదఱుమాభృత్... ... ౧౨౯

౮

ధన్యం మాన్యం వదాన్యం విఫలితరిపురాజన్య మూర్ధన్యజన్యం
మాద్యద్విద్యుత్సముద్య ద్విమలతనురుచివ్యాప్త రోదోంతరాళమ్
ద్యోట్టేట్టాభీష్టనష్టం గణితరణరణత్సింహనాదానుమోదం
వందే యాదఱుమాభృత్ ౧౩౦

౯

చంచన్మాయాప్రపంచ స్థితిలయకరణాద్యంత తంత్రస్వతంత్రం
కంబాలాభప్రతాపం కపటపటుపటాలంబితప్రాజ్మితంబమ్
రంగజ్జంఘూలజంఘూయుగ మపరిమితానందనందాభివంద్యం
వందే యాదఱుమాభృత్ ౧౩౧

౧౦

లోకానీకావనైకఒ సకలకవనభుక్సత్రసంత్రాణతంత్రం
కారుణ్యాబ్ధినాథం ఘనిరవవిలసన్నూపురాసాదపాదం

తాటంకద్యోతకర్ణం విషగళసుషమాతాండవానందకందం
వందే యాదఉమాభృత్ ౧౩౨

౧౧

యాదఉమాభ్రన్నిశాంతం గురుకవివిబుధానీకసేవాప్రశాంతం
క్రీడాసౌధోపశాంతిం పథికదురితనైర్మల్యకృ ద్వార్నిశాంతమ్
శాంతస్వాంతం మహోన్తం మధుమథన మధర్మాధికార ప్రహాంతం
వందే యాదఉమాభృత్ ౧౩౩

౧౨

చండక్రోధాంగ సంగాధిక మకరశిరశ్చండిత స్యందనాంగం
సర్వాశ్చర్యాతిచర్యం నిగమనిచయ నాదప్రమోద ప్రభావమ్
బిభ్యద్బ్రాణ మభ్రంకష విశదయశోరంజనం ఖంజనాభం
వందే యాదఉమాభృత్ ౧౩౪

౧౩

మాకందామంద సానందమృదుమధురసుధా గాధమాధుర్య సూక్తిం
అస్తోకాభ్యస్తకస్తూరిక మలయజ సంలిప్త దీప్తస్వరూపమ్
దేహత్విడ్ధూతమిత్రం స్ఫురదురుసురభిస్రగ్ధరం ముగ్ధకాయం
వందే యాదఉమాభృత్ ౧౩౫

౧౪

శ్రీదం మోదం దవాదం నతజనవిహితం చిత్సవంతీనగాహం
దారిద్ర్యార్తిప్రవిచ్ఛేదన ఘనకరుణాధీన చేతోంబుజాతమ్
మేశం కాశప్రకాశం మితవచన మఘక్లేశనాశావకాశం
వందే యాదఉమాభృత్ ౧౩౬

౧౫

కైవల్యశ్రీదపాదం కలికలుషమహత్వచ్ఛిదారూఢపాదం
సత్పూజాసాదపాదం సకల రుగపహారామూల్యసంపాదపాదమ్
శాపాస్త్రామోదపాదం సురవరసరిదుద్భూతపూశాబ్జపాదం
వందే యాదఉమాభృత్ ౧౩౭

అవతారవర్ణన

౧౬ మత్స్య

వైశిష్ట్యాంత్యస్వరూపం విదితనిగమపాటచ్చర ప్రచ్ఛిదాగ్ర్యం
సౌమ్యం సమ్యగ్రణోగ్రం సుతహితయువతీసారసంసారతారమ్
తారుణ్యార్కారుణోష్ఠం నతసతతహితం చిత్రకృద్వ్రోత్రతోత్రం
వందే యాదఉమాభృత్ ౧౩౮

౧౭ కూర్మ

స్వేచ్ఛాకూర్మావతారం భువనదివినిమగ్నఉమాభృద్వరేణ్య
ప్రోద్ధారోదారసారం సురదనుజగణప్రాప్తదివ్యామృతాన్న
ప్రజ్ఞాభిజ్ఞప్రదాన ప్రణిహితకుహనా మోహినీమోహవేషం
వందే యాదఉమాభృత్ ౧౩౯

౧౮ వరాహ

హైరణ్యాక్షోగరఉః కఠినజఠరభిద్భీతదంష్ట్రాదిఘోణ్యా
కారం భూభారవాహం భుజగపరివృఢానల్పసాకల్పతల్పమ్
చాతుర్యాపారమేధా చతురనయకళా ధాత్రజేగీయమానం
పందే యాదఉమాభృత్ ౧౪౦

౧౯ నారసింహ

దీవ్యత్కప్యన్మహోద్య న్నఖముఖవిదళ ద్విడ్విరాడ్దైత్యగర్భ
ప్రభ్యాతస్ఫీతరక్త స్నపితరుచిలస న్మాలికాభీలకంఠమ్
కేయూరాబద్ధబాహుం నిరతపదనమ ద్దోషశోషన్మనీషం
వందే యాదఉమాభృత్ ౧౪౧

౨ం వామన

ఖర్వాక్రాంతన్వరూపం శమదమనియమ బ్రహ్మచర్యేణ భిక్షాం
దేహీత్యాచ్నా ప్రసిద్ధ స్వగుణశమిత బల్యామిషాంధోతిగర్వమ్
స్థాల్యం కల్యాణకుల్యం హరితనువసనం ధీరతాహార్యవర్యం
వందే యాదఉమాభృత్ ౧౪౨

౩ం పరశురామ

భాషాయోషాదిశేష స్మరదశరశరత్కాండ ముక్ష్మాండుకీర్తిం
దీప్రప్రాంచత్ప్రతాపం కరపరశునికృత్త స్థిరాభృచ్ఛిరాశిమ్
రంగద్గంగాతరంగా విరళసరళతా భంగతుంగప్రసంగం
వందే యాదఉమాభృత్ ౧౪౩

౩౩ శ్రీరామ

ఈర్ష్యామర్షప్రబుద్ధం దశవదనశిర శ్ఛిద్ధనుస్తూణబాణం
పాదాంభోజాతధూళి ప్రసరశుచికృత వ్యక్తమౌనీంద్రపత్నిం
దోశ్శుండాదండ ఖండీకృతగరళగళాఖండ కోదండశౌండం
వందే యాదఉమాభృత్ ౧౪౪

౩౩ బలరామ

దోర్దండాఖండహాల్యుద్ధృత కరినగరోద్దామసీమాసమేతం
పాటీరేందీవ్జకంఠీరవ ధవళవపుష్కాంతి సౌలభ్యలభ్యమ్
బ్రహ్మేంద్రాద్యష్ట కాష్ఠాధిపవినుతివశా చ్చిత్రచిత్రావతారం
వందే యాదఉమాభృత్ ౧౪౫

౪ శ్రీకృష్ణ

మేఘామోఘప్రముక్తోపల హతవినుతాబాలగోపాలజాల
ప్రాణత్రాణప్రవీణోద్ధృత గిరివరగోవర్ధనశ్మాధరేంద్రమ్

మిత్రాజ్ఞామిత్రనేత్ర ద్వయమభయనట త్కంసహింసావతంసం
వందే యాదవేంద్రమాభృత్ ౧౪౬

౨౫ బుద్ధ

బుద్ధాకార ప్రసిద్ధం నియమమునివధూకల్పద్రుతేచ్ఛావరుద్ధం
పాతివ్రత్యాసురస్త్రీ జనహృదయనవానంగబాణాఘ భంగమ్
సద్యఃఖద్యోత విద్యోతమణిఘృణిగణాకీర్ణ కోటీరకోటిం
వందే యాదవేంద్రమాభృత్ ౧౪౭

౨౬ కల్కి

కాంతార పాంత సంచారబలశబర సంఘాతఘూత్కార స్త్రీశస్త్ర
వ్యాపారాశ్వోత్థ మారోహణ మపరిమితానంద కల్క్యవతారం
ప్రావృట్కాద పతీకం భవభయహరణం పాహి మాం సంతతార్తం
వందే యాదవేంద్రమాభృత్ ౧౪౮

రాజచ్ఛిచందుపట్ల స్వనగరసమభా కౌన్ధరాజాధివాసం
ఆచంద్రార్క ప్రదీప్తం నయగుణవిలస ద్రాఘువార్య ప్రణీతమ్
నుత్రత్రసక్నమాఖ్య ప్రచురమధురసవ్యాపితశ్లోకబృందం
వందే యాదవేంద్రమాభృత్కటకపటుభుజా రంహలట్మ్నృసింహమ్.
౧౪౯

:o:

చాటుపద్య రత్నావళి

(ద్వితీయ తరంగము)

౧. ఆసూరి మరింగంటి వెంకట నరసింహాచార్యులు

(క్రీ. శ. 1792–1872)

సుప్రసిద్ధమైన మరింగంటి కవితావంశమునకు చెందిన యీ వెంకట నరసింహాచార్యులవారు దేవరకొండ తాలూకా "కనగల్లు" గ్రామనివాసి. తాలాంకనందినీ పరిణయ మను ప్రబంధము, ఇందిరాల భాగవత మను యక్షగానము ఇతని రచనలు. తాలాంకనందినీ పరిణయము మాత్రము లభించినది. (అముద్రితము). ఈయన ప్రౌఢకవి. సరసవాగ్వైఖరీ విడంబనుఁడు.

వెంకట నరసింహాచార్యులవారివి రెండు చాటుపద్యాలు లభించినవి. వీనిలో మొదటిది – కవిగారు శిష్యసంచారము పూర్తి చేసికొని వచ్చుచుండగా మార్గ మధ్యమున చోరబాధకు గురియై పొగొట్టుకొన్న వస్తుజాలమును పొల్లుబోక వివరించినది.

రెండవది – కవిగారి యవసానదశయందు గాబోలు – తన నంసార బాధను గూర్చి తెలుపునట్టిది.

అందు మొదటి పద్యము –

శ్రీనీలగిరిసీమలో నొప్పు కనగంటి
పురములోపలను కాపురము నొందు
ఘనమరింగంటి భావనగురూత్తమ, పు
త్రకుఁడ నృసింహాభిధాన కవిని
యేను సంచారార్థ మేగి ద్రవ్యోపార్జ

నం బొనర్చియు మహానంద లీల
మగిడి మాగృహముకై మార్గంబు గొనిరాగ
నిండుర్తి సీమలో నందనర్చు
పెద్దాపురము జాము ప్రొద్దుండగా వచ్చి
యచట నిల్వక నేగు నంతలోనఁ
దద్గ్రామకరణ మాతతస్కరోద్యోగి
ఖలుడు చకిలము తిమ్మిగాఁడు గలఁడు
నతఁడు నల్గురు దొంగలంపఁగా వారలు
చామలపలిగుట్ట చాలు గాంచి
వెన్నాడి గనుపట్టి తిన్నగా మము బట్టి
కన్నులు బిగగట్టి కడకు నెట్టి
శుభ్రంబు లరువది- శొంఠి సవ్వాశేరు
ఖండముల్, మూటలోగల వెన్న ముప్పది
కుచ్చాలు నొక పెద్ద పచ్చడంబు
మైసూరుశాలు, రుమాలు, పట్టంచుధో
వతులు మేల్కోట ధోవతులు- రెండు
ప్రకలాదు నొకటి కప్పా - దేవతార్చన
పెట్టెగట్టిల ధసల్ పట్టుధోతి
కాళ్ళ చెప్పుంజోడు- కావి దువ్వటిజోడు
మంచి చొక్కము పైడి మాసమెత్తు

గీ॥ ఆస లేకుండ చంద్రలాటి సమేతుఁ
దోఁచుకొని పోయిన కిరాతు ధూళి చేతు
చచ్చుపెగ జూతు వానిల్లు చిచ్చుజేతు
మిత్తి నెగదోతు - పైవ బండెత్తి వేతు. ౧

(ఈ పద్యములో పేర్కొనదడిన యిందుర్తి సీమ-నేడు నల్లగొండ తా॥ చండూరు - సిద్దేవల్లి పెద్దాపురం ప్రాంతములకు చెందినది. నలచరిత్రము ప్రాసిన సిరిప్రెగడ ధర్మన యిందుర్తి సీమవాడు. నేటికి యిచట సిరిప్రెగడ వంశపు కవు లున్నారు.) చామలవల్లి అను గ్రామము పెద్దాపురమునకు కొద్ది దూరమున గలదు. 'చకిలము' గృహనామముగల కరణాలు గలరు. ఇందు పేర్కొనబడిన తిమ్మాయను గూర్చి తెలియరాలేదు.

శుభ్రములు - అనగా రూపాయాలు- నిజాం పాలనలో బిళ్లరూ పా యిలు సరిగ్గా ఒక తులం కల్తిలేని వెండి గలవై యుండేవి.

సవ్వాశేరు;- నాలుగు సవ్వాశేరు లయినచో ఒక తక్కెడు. (నేటి ఒకటిన్నర కిలో). సవ్వా-శేరు. పావుశేరని యర్థము. నేడు తెలం గాణా ప్రాంతమున రు. 1-25 లను సవ్వారూపాయి అందురు.

తామ్ర ఖండములు - రాగిపైసలు, కుచ్చము- అనగా నాల్గు పైసలు (30 × 4 = 120, ముప్పది కుచ్చాలు). వోలీ రూపాయికి ౯౬ పైసలు. 24 కుచ్చాలు. ఆ లెక్కన ఊహించుకో వలెను.

రెండవది:- కవిగారు తమ సంసారబాధనుగూర్చి చరమదశలో-

శా॥ "పెద్దల్లుం డొక నల్లబ్రాచు ప్రియమా పెండ్లాము నా పాలికే
జిద్దూభోరయె. కన్నత ల్లెపుడు నా చేఁటే నిరీక్షించు- బే
హద్దా కాపుర-మగ్ర శిష్య జన మర్థాంధుల్ దయాహీను-లే
బ్రొద్దే తుచ్ఛలగూడి యన్నసుతుఁ టప్పన్నప్పు చింతింప డ
స్మద్దోషఁ బుల నెన్ను చున్వదినె నా మాటంబె రౌద్రాకృతిన్
హుద్దాహుద్ది బెనంగు-నాత్మసుతుఁడే యుక్తం బెరుంగండు-నే

నెద్ది౦ దోచక- ప్రొద్దు బోక- పొరుగిల్లే సొచ్చినన్ రంకులే
సిద్ధ౦బై -పెనురద్ది శాసిలెను-ఛీ-ఛీ యిట్టి పాపం బిలన్
గద్దా! శ్రీ కనగంటి వాసనను శీఘ్రుం జే మృతుం జేయవే! ''

- అని వగచినారు. ఇందులో - 'అన్నసుతుడు' - అన్నారు. ఈ కవి గారి యన్నగారు - వేంకట రాఘవాచార్యులవారు. అంత్యప్రాస నియమముతో సీసపద్యములలో కేశవస్వామి శతకమును రచించిన వారు. తాలాంకనందినీ పరిణయమున- ఈ రాఘవాచార్యులవారిని, ఆతని ప్రతిభను వినయపూర్వకముగా కవి పేర్కొనెను. ఇట్టి 'అన్న సుతుడు' - 'పండితపుత్రః' అయినాడేమో!

౨ చిఱుమఱ్ఱి నరసింహకవి

మిర్యాలగూడెం తాలూకా 'కంపాలపల్లి' యను గ్రామమున నున్న నరసింహకవి తిట్ట - దీవించగల యుగ్రకవి. ఆంధ్రీకృత మహాభారతము, ఇంద్రనారద సంవాదము, లక్ష్మణ నవరత్నమాలిక- ఇతని కృతులు. మహాభారతము భువనగిరిలో నొక వైశ్యునకు అంకిత మిచ్చినాడట. నేటికి జాడ తెలియదు.

ఇంద్రనారద సంవాదమునుగూర్చి తెలియదు.

లక్షణ నవరత్నమాలిక - ఆంధ్రచ్ఛందస్సును సోదాహరణ ముగా తొమ్మిది సీసమాలికలలో చెప్పెను. దీనిని కంపాలపల్లి గోపాలస్వామికి అంకిత మొనర్చినాడు. అముద్రితముగానున్న నిదీ సుపరిష్కృత ప్రతి నావద్దగలదు. (చూ. భారతి 1967 మార్చి - 'చిఱుమఱ్ఱి నరసింహకవి - లక్షణ నవరత్నమాలిక).

మఱియొక ముఖ్యవిషయ మేమనగా - కవిత్రయము తరువాత యాథామూల భారతాంధ్రీకరణ మొనర్చిన వారిలో నరసింహకవియే ప్రథముడు. శ్రీపాదవారుగాని, త్యాగరాజమొదలిగాని కారు. (త్యాగరాజమొదలి - అముద్రిత భారతము సభాపర్వమునుండి 32 పద్యములు క్రీ. శ. 1918లో గ్రంథాలయ సర్వస్వమున ప్రకటిత మైనవి). ఈ విషయము పైన పేర్కొన్న భారతిలో వివరముగా తెల్పనైనది.

ఇక ఈ కవిగారి చాటుపద్యాలు—

నేటికిని నల్లగొండలో స్థానికముగా నీటియెద్దడి యెక్కువ. పట్టణమందలి ప్రజలలో అధికభాగము సమీపమునగల 'కొండాయ చెలిమ' అను బావినీటిని త్రాగుటకు తెచ్చుకొందురు. చాల మంచినీరు, కవిగారి దృష్టిగూడా యీ 'కొండాయచెలిమ తీర్థము' పై బడినది.

ఉ॥ పూర్వదిశాధినాథ! యెటుబోయెదవో? యెద నల్లగొండ కా
యుర్విధరంబు నేమిపనికో! విను నారద! దావపావకా
ఖర్వవిదాహ దగ్ధతరుకాండము తాండవ మంకురింపఁ బై
గుర్వగ మేఘపంక్తులను కొండయచెల్మ జలంబు త్రాగగన్ ౨

అండజరాజు మున్ను దివిజాధిపు నాఘటమున్ హరింప-నా
ఖండలుఁ డాద్విజోత్తముని గన్గొని మిన్నున దాకనోడి-భూ
మండలి నల్లగొండపురిమాటున-నొక్కటి బావి త్రవ్వె- న
క్కొండయ చెల్మ యన్న మృతకుండము నుత్కట కీర్తి కాండమున్. ౩

కొండాయచెలిమ తీర్థము
నెండిన వృతములకెల్ల నిగురుటఁ జేయున్

ండేల మానవులకును
రెండవ యమృతంబు మాధురీయుక్తంబై.

పొగాకు

పొగాకును, నశ్యమును గూర్చి కొన్ని పద్యాలు చాటుపద్యసంధాతలచే గ్రహింపబడినవి. నరసింహకవిగారు పొగాకును చుట్టను గూర్చి వ్రాసిన పద్యములు;-

పరగు పొగాకు పైత్యగుణబంధుర సంతతమేఘమారుత
స్ఫురణము, మోదయుక్త పరిశోభితము న్వరవాది భీకరో
త్కర మదహస్తికేసరి వికారవిదూర మమోఘమాంద్య కే
సరి శరభంబు సాంద్రదళసంఘటిత ప్రభగంధయుక్త భా
సుర మహితాగ్ర నర్వసుయశోభృత పత్రరంథంబు కామినీ
సురత విశాలమోదము వసుంధరలో గరిమంబు గాన భూ
నరు లొగి ధూమపానము ఘనంబని నమ్మ క్రిము ల్నశించు దు

ర్భరమగు రోగము ల్చెడు, విపద్దశ గ్రుంకును నేర్పలర్చు, బల్
పిరికిదనంబు ద్రెళ్ళు,బలుపీడలు సళ్ళు, ముసళ్ళయవ్వ లా
దరణల విజ్ఞవీగుదురు, తత్వ మలంకరణంబు జెందు దుఃఖ
రహిత మబ్బు తొల్లి ఖగకాంతుడు తన్నెదిరించునట్టి ము
ష్కరుల జయించి మోద మెద గల్గఁగఁ జేయమృతంవు కుండ చె
చ్చెఱ గొనిఁ దెచ్చి భూమిపయి జెల్వుగనిడ్డ సరాన బొంగి యం
దరయఁగ నిట్టి భూజము యథావిధిగా జనియించె నిద్ధరన్. ౬

పొగచుట్ట

బ్రొద్దునలేచి ధూమదళపుంజము కన్నులకద్దుకోని దా
ముద్దుగ చుట్టదీర్చి తన మోమునయిం ఘటియించి మీసములో
దిద్ది పొగాకువేడియును ధీజనకోటికి మోదమిచ్చి తా
పెద్దలపేరు జెప్పి పొగబీల్చినవాడు కృతార్థు డిమ్మహిన్ ౭

తప్పులేనివి

పుడమిలో తప్పు లేదనుచుఁ బూర్వులు జెప్పుదు అవ్వి యేవనన్
ఉడికిన పోకకున్ రజకు డుత్కిన కోకకు దూడలావులన్ -
గుడిచిన పాలకుఁ మటియు కూనలపొత్తుకు జుంటితేనెకున్
పడుచున లంజె మోమికిని పాఁపడి నీళ్లకు చొంగ బుట్టికున్ ౮

రెడ్డి

రెడ్డని పేరు బెట్టుకొని రేమియు నర్థుల కీయలేని యా
రెడ్డరవాంచు బుడ్డి కడురేగిన లంజలముడ్డి చీకినఁ
గడ్డి ఖరాసుల బుడ్డి పెనుగాడ్పులముడ్డి మరుంగుదిడ్డి యా
గుడ్డియు గాక వారు సభకుఁ జనుదెంతురె యెంతురే కవుల్. ౯

దొరలు

దొరలని పేరుబెట్టుకొని దోకొని యర్థులఁ బ్రోవలేని యా
దొరలు పకీర్లు గొర్లు కడుతోయము నిల్వనిచెర్లు - యెన్నడుఁ
తరుగని వెర్లు దర్లు తడిదాకనివర్లు చిరాతలార్లు - నా
గుటిగొనలేని దార్లు సభకుఁ జనుదెంతురె యెంతురే కవుల్ ౧౦

ఖాదిర దండము

దట్టపు చిట్టచీకటి పథంబున నూతగొనంగ - వంటకుఁ
కట్టెలు సెగ్గ, చోరశునక ప్రబలాహుల నొంప, గల్మికుఁ
గట్టితెరల్ రచింపను నొకానొక వేళల తొక్కు నూరగా
గట్టిగ నిట్టి యష్టగుణఖాదిరదండము నెన్న శక్యమే. ౧౧

కవిగారు అంత్యదశలో నొక మిత్రుని కోరిక పై సూర్యభగ వన్నవరత్నముల జెప్పిరట. వానియందు దొరికిన మూడింటిని యాదగిరిపల్లె (మిర్యాలగూడెం తా॥) నివాసులు శ్రీ జొన్నలగడ్డ హనుమంతరెడ్డిగారు సురవరం ప్రతాపరెడ్డిగారికి పంపగా గోలకొండ కవుల సంచిక (౩౭౫) యందు ముద్రించిరి.

ఆ పద్యాలివి –

శ్రీమచ్ఛారస మిత్ర! కరుణాసింధో! జగన్నేత్ర - సు
త్రామస్తుత్య! బుధేంద్రపూజ్య! భవవిధ్వంసార్క! నిత్యంబు - నీ
నామం బెన్నగ మోక్షమున్ సిరులు విన్నాణంబు భోగప్రపం
చామోదంబులు డాయునయ్య గ్రహరాజా! సూర్యనారాయణా! ౧౨

దినముల్ ప్రస్తుతు లెన్న కే మనమునం దీంద్రింపకే కల్ల లా
ధన మర్పింపక కూహక ప్రతతి చేతస్ఫూర్తి నిన్వేడినఁ
ఘన భక్తిం బ్రకటించి నన్ భవము చీకాకై జనుల్ నిక్కమౌ
జనితప్రాభవుఁడౌ గదయ్య గ్రహరాజా! సూర్యనారాయణా! ౧౩

మందుండుఁ జముఁడునె నిజాత్మజులు ప్రేమం గూర్చుఁ సంతతా
నందం బందెడి ఛాయయుఁ బొరయు విజ్ఞానాత్మ యాపద్మినీ

సౌందర్యాంగన భార్యయై చెలగు నీచందంబు చిత్రమ్మగున్
సందేహం బిక లేదు మాకు గ్రహారాజా! సూర్యనారాయణా! ౧౪

ఈ స్తోత్ర సంబంధము గాకున్నా - నరసింహకవిగారి పద్యముగా నిది ప్రసిద్ధిలో నున్నది.

శుభమగు నిభజిద్వర స
న్నిభ విక్రమకోటి భానుదీప్తాంచిత సౌ
రభలిప్త వసురథుఁ
ప్రభు విభవ సమగ్రభంగ పతంగతురంగా। ౧౫

గోలకొండకవులసంచిక (౨౧౪ - ౨౧౫) యందు ఈకవి పద్యాలు 'నిధి' అను శీర్షికన ప్రచురింపబడినవి. బహుశః నేటివరకు మనకు లభించని ఈయన భారతములోనివేమో! శైలి - కవిత్వము, ప్రబంధ ప్రౌఢవాసనాసంపత్తి సొంపు గలవిగా గలపు.

ఆ పద్యములివి-

వరకిసలయ కింశుక భా
సుర విద్రుమములకు దనరు శోభితమఁగా
బురణింప నరుణ రుచిచే
జరఠార్కా తపము లింపెసఁగెఁ బేశలమై. ౧౬

భుజగభుక్కంఠ కలకంఠ పురవిరోధి
కంఠకాదంబ కాకోల కాక వితతి
తనదు రుచిరంబుచేఁ గేరననువుఁ దనరి
యిరులు వాటిల్లె జనుల కబ్బురము గాఁగ ౧౭

జలజాపు డబ్బిఁ గ్రుంకు లిడంగ పై కుబ్బు
పూన్కి పెల్లెగయు తుంపురు లనంగఁ
గడువి యల్లఱి శృంగారకలాపోన్న
తములకై కూర్చు ముత్యము లనంగ
లిఁ దేటి కాలమాల్యకరిఁ దాగ గనదే
వతపై ని జల్లు వుప్పము లనంగ
నమరులా ళశికళోత్కర్షిమము గ్రొలెడి వేళ
లను జారనగు సుధాకణము లనఁగ

ప్రాగ్వాదూఘనహేలానుభవకరండ
మటుల బిసళి చిత్రంబు లలవరింపఁ
బరఁగి విరసిన కపురంపుఁ బలుకు లనఁగఁ
బెక్కులై క్రిక్కిఱిసె మింట జిక్కగుంపు. ౧౮

అంధప్రకియ లంది పుల్గుగమి డాయంబోయి యట్లైత్తి మో
హాంధత్వమ్మున మేనుల న్నిమిరి యూహల్ బెంచి యాడాడ నా
సంధిం దిర్మ్మరి డస్సి నల్గడలగాంతుం జెంది కంజస్థితిన్
జెందెఁ లేజెత పక్కగా నకరవల్ చర్చింపగా జక్రముల్

మేల్దొపనగు కప్పురాల్దాపు హారముల్
గళము లందొక వింత జెలువలర్ప
మించు తళుక్కుల జమాయించు నెమ్మేనుల
చెలిమికస్తురి మళ్ళ చీరలమర
చెలఁగు చనవల ముస్తీడుగాఁ గనునీలి
అవికలు బలుఠీవి రాజిలంగ

వితతమౌ మృగనాభి వెడదయౌ నెదగుంపు
లందలి తావులు గ్రందుకొనఁగఁ
దల్లులన నీలఁబెల్లించి కల్లపల్కు
లెల్లమగలకు వాక్రుచ్చి యింపుఁసొంపు
బెంపు వాటిల్లఁ దమ తమ ప్రియులఁ గదియ
నేగి రభిసారికాంగన లిరవలర్చి. ౨౦

తరుమూలంబుల భిత్తిసంఘముల చెంతం గొండలండఁ-సరో
వరతీరంబులఁ బాడు దేవళములఁ వంగళ్ళ పెంపూడ్చి - బ
ల్సురత భ్రాంతిఁ బొసంగు సుందరులపై శోభాయమానోన్నతుల్
నెఱిఁదూలఁ భుజఁగుల్ మెలంగి రటు మేల్మిటు ల్పశంసించుచుఁ.

నరసింహకవిగారిని ప్రశంసించుచు ఆనాడు నల్లగొండలా॥
యంగన్నగూడెం గ్రామాననున్న విద్వత్కవి శ్రీమాఁ దాశరథి
రఘునాథాచార్యులవారు కొన్ని పద్యాలు చెప్పిరట, వాటితో ఒక్క
పద్యము. అదీ ఆసమగ్రముగా లభించినది.

బాలనటాన్వయాబ్ధి సితభానుఁడు సింగనమంత్రివర్యుడు
ద్వేల... ... ...
... ...
... ... ౧౬

కంసాలి సుబ్బకవి

చిఱుమఱ్ఱి నరసింహకవిగారి కీయన ప్రత్యక్షశిష్యుడు. కంపాల
పల్లిలోనే నివాసము. ప్రౌఢకవి. తన గురువుగారినిగూర్చి 'నృసింహ
ధాటి' అని అశ్వధాటివృత్తాలలో ఒక రచన చేసెనట. సుబ్బకవి తనను

గూర్చి 'సుబ్బకవి యేటు సూటిగా సుత్తెపోటు' అనేవాడట. భాస్కర శతకములోని పద్యాలకు 'దృష్టాంతము' సరిగా లేదని మొత్తము శతకమును చక్కని దృష్టాంతములతో వ్రాసినాడట, వానియం దొక పద్యము మాత్రము లభించినది.

భాస్కర శతకములో—

ఊరకవచ్చు పాటుపడకుండిన నైన ఫలం బదృష్టమే
పాఅగ గల్గువానికిఁ బ్రయాసము నందిన దేవదానవుల్
వారటు లుండఁగా నడుమవచ్చిన శౌరికి గల్గె గాదె శ్రీం
గారపు బ్రోవు లక్ష్మియును కౌస్తుభరత్నము రెండు భాస్కరా. ౧౬

దేవదానవులు శ్రమించి యమృతమును సాధించినా శౌరి మాత్రము శ్రమించనిది కౌస్తుభము లక్ష్మి లభింపలేదు, కాబట్టి ఇది సరిగాదని ఎట్టి శ్రమలేకనే ఫలితము వచ్చుటను గూర్చి

ఊరకవచ్చు పాటువడకుండిన నైన ఫలం బదృష్టమే
పాఅగగల్గువానికిఁ బ్రయాసమునందఁ బనేమి కోనలో
గోరని ఋష్యశృంగుని దగుల్కొని కొంత లయోధ్య జేర్పనీ
రేరుహగంధి శాంత నియరే యెసలారగ నాడు భాస్కరా! ౧౭

అని శ్రమలేకనే ఋష్యశృంగుడు శాంతను బొందినవాడని తెల్పెను. ఇట్టి పద్యాలు అన్నీ లభించినచో మరెన్ని విశేషాలు తెలియవచ్చేవో.

ఆనూరి మరింగంటి వరదేశికులు

మరింగంటి కవుల వంశమువారైన శ్రీమాన్ వరదదేశికుల వారు సుమారు 170 సంవత్సరములక్రితము హుజూర్‌నగర్ తా॥

నరసింహపురములో నుండేవారు. విరాగియై కేవలకౌపీనమాత్ర ధారియై యుండుకవిగారు సంస్కృతాంధ్రభాషలలో చక్కని వైదుష్యము గలవారు. శ్రీరామపాదుకాస్తవము, గోదాస్తుతి అను రెండు సంస్కృత రచనలు వీరివి లభించినవి. రెండవది పూర్తిగా లభింపలేదు. (శ్రీరామపాదుకాస్తవము 1967 సెప్టెంబర్ భారతిలో కవిపరిచయము విశేషములతో నేను ప్రచురించితిని) ఈ రెంటిని గూడా కవిగారు అంత్యాళువుగా చెప్పినారని ఇటీవలే పరమపదించిన శ్రీమాన్ మరింగంటి వెంకటరామానుజాచార్యులవారు (భల్లాతకక్షేత్ర మహాత్మ్యకర్త) కొంతకాలముక్రితము లేఖద్వారా నాకీ విషయమును దెల్పిరి. (వీరు కృష్ణాజిల్లా మొఖాసా కలువపూడి నివాసులు) వరద దేశికులవారి యితరపద్యాలు లభింపలేదు.

సమస్యాపూరణము మాత్రము ఒక్కటి దొరికినది. అది 'రాజ మరాళకుంతలకు రాజితమత్తగజేంద్రమధ్యకున్'

దీని నిట్లు పూరించిరి—

రాజితభాజనంబుగ కరంబున సంపెఁగనూనెఁ గొంటివో
రాజముఖీ యిదేటికి తిరంబుగ నంతివురంబునందు నా
రాజముఖీ లలామకు విరాజితధామకు నైజయాన జి
ద్రాజమరాళకుంతలకు రాజితమత్తగజేంద్రమధ్యకున్. ౧౯

సరసముగాగల యీ సమస్యను

రాజమరాళ కుంతలకురా; జత మత్త గజేంద్ర మధ్యకున్
రాజమరాళ కుంతలకు రాజితమత్తగజేంద్ర మధ్యకున్

అనియును భావించుకోవలెను,

గోవర్ధనం వెంకట సరసింహాచార్యులు

(క్రీ.శ. 1845-1937)

మిర్యాలగూడెం తా।। విభ రాముపేట నివాసులైన శ్రీమాన్ ఆచార్యులవారు బహువిధ గ్రంథ నిర్మాతలు. ఆశుకవితాధురీణులు. సంస్కృతాంధ్రములలోనే గాక ఉర్దూ ఫారసీలయందును ప్రావీణ్యము గలవారు. వీరి రచనలలో పెచ్చుభాగము ముద్రితము గాలేదు. 13 సంవత్సరముల వయస్సునుండియే వీరు నిరాఘాటముగా కవిత్వము చెప్పేవారు. 12 సం. ల ప్రాయముననే వీరికి గగనమార్గమున నారద మహర్షి దర్శనమైనదట. ప్రతాపాద్రి నరసింహస్వామి సాక్షాత్కరించి కవితావర ప్రసాదము నొసంగిరట. (ఈ విషయములను మఱియు వీరి కృతుల గూర్చిన వివరములు కొన్నింటిని జ్ఞానవయోవృద్ధులైన వీరి కుమారులు శ్రీమాన్ అళహసింగరాచార్యులవారు వ్రాసి పంపినారు)

వేంకటనరసింహాచార్యులవారి రచనలు :-

ఆముద్రితాలు 1 సారంగశైలమాహాత్మ్యము 2 శ్రీమత్ప్రతాపగిరి మాహాత్మ్యము 3 అంబరీషనాటకము (యక్షగానము) 4 జాంబవతీ నాటకము (యక్షగానము) 5 వామన చరిత్ర నాటకము (యక్షగానము) 6 రాధాకృష్ణవిలాసము (యక్ష) 7 తిరుమంగయాళ్వారు చరిత్ర (యక్ష) 8 శంకరవిజయము (యక్ష) 9 భావనశతకము 20 మట్టపల్లినృహరి శతకము 11 తిరుమల వేంకటేశ శతకము (అంత్యనియమము) 12 సిరసనగండ్ల నృహరి శతకము (నిరోష్ఠ్యము) 13 దాశరథి దయానిధి శతకము 14 మాధవ శతకము 15 ఏకాశ్వాస రామాయణము.

ముద్రితాలు-1 సారంగశైలసీతారామశతకము 2 అజామిళోపాఖ్యానము (హరికథ) 3 పాలెపున్నసింహవైభవము,

ఈ రచనలే గాక పొనుగోటి జగన్నాథరావుచే రచింపబడిన 'కుముదవల్లీ విలాసము' అనే ప్రబంధమును పరిష్కరించినారు. (1925లో – ఇనుగుర్తి (వరంగల్లు జిల్లా)లో ఈ గ్రంథము ముద్రింపబడినది.)

ఆచార్యులవారు వివిధ సందర్భములలో చెప్పినపద్యాలు శతాధికముగా గలవు. అందు కొన్నింటిని ఉదాహరించుచున్నాను.

వీరు మొదటి మారు (నేటి హుజూర్ నగర్ తాలూకాలోనిది) బేతవోలు సంస్థానాధీశులైన తడ్కమళ్ళ సీతారామచంద్రరావుగారి దర్శనార్థమై వెళ్ళినపుడు తమనుగూర్చి —

శ్రితరక్షాకరణ ప్రతాపగిరి లక్ష్మీనారసింహాంఘ్రి పూ
జిత వైశేష్యసమాగతామితవచఃస్వీకారసంభూత స
చ్చతురార్థ ప్రతిబంధబంధరచనా శయ్యాచమత్కార - సం
గతుఁడఁ, విద్వదనీకహృన్మోదిత వాక్చాతుర్యధుర్యుండ శ్రీ
పతిసంపూర్ణకటాక్షలబ్ధితచతుర్భాషా విశేషార్థశో
భితసద్గ్రంథకవిత్వతత్వఘటనావేద్యుండ - శ్రీవైష్ణవో
న్నతగోవర్ధనవంశవార్ధి జనితానందేందు రామానుజా
ర్యతనూజుండ, ధరాభుజార్పితపదార్థస్ఫారవస్త్రాద్యలం
కృతుఁడఁ, సర్వజనైకమోదకరసంగీతక్రమోపక్రమాం
చితధారాళపురాణకల్పకథనాశీలప్రవీణుండ - దూ
షితపాషండమతప్రచండగజరాట్సింహుండ నంబోధిము
ద్రితభూమీస్థితరాజమాన్యతముఁడఁ శ్రీనారసింహార్యుఁడన్. ౨౦

స్పర్ధవధూర్ధరోగ్ర కులిశ ప్రహారంబు దొలంగినఁ - పయో
వార్ధితనూజ కేళవుని వక్షము బాసి మెలంగినఁ - దమ
స్పర్ధి నభఃస్థలిం దొలగి వర్తిలినఁ - విభుఁడామువేట గో
వర్ధన నారసింహకవివర్యుని వాక్యము దప్పిపోవునే. ౨౧

అని చెప్పగా రసికులు బహుభాషాకోవిదులు వివిధకళానిపుణులు నైన నంస్థానాధిపతులు వీరిని సగౌరవముగా నాహ్వానించిరట. అపుడు

శ్రీరాజిల్లగ వేంకటాచలవర శృంగారకార్తస్వరా
గారంబందు వసించి వై భవమునం గళ్యాణి మొప్పారగ
న్మారామామణి ధారుణీ యలరుమేల్మంగాంగన ల్లొల్వగా
కారుణ్యంబున వేంకటేశ్వరుఁడు వేడ్క ల్కల్గగా బ్రోచు - ని
ద్ధారామండలిఁ దడ్కమళ్ళకుల సీతారామచంద్రప్రభుఁ ౨౨

సీతాలక్ష్మణయుక్తపార్శ్వయుగళోచ్చేష్టియఃప్రభాపూర్ణుఁడ
బ్జాతాతీత విశాలనేత్రుఁడు చతుర్బాహుప్రకాశద్ధను
శ్శాతాస్త్రిండగు రాముఁడుజ్జ్వలయశస్సంతాన సంపత్పరి
త్రాతై బ్రోచును దడ్కమళ్ళకుల సీతారామచంద్రప్రభుఁ. ౨౩

అకలంక ప్రతిభాయురర్ధ సుఖవిద్యాహృద్య గోభూమణి
ప్రకరాశ్వద్యిరదాంబరాంచితకళత్రప్రాభవాతోద్భవా
ధికసంపత్పృదుఁడై రమారమణుఁ డర్థిం బ్రోచు నిత్యంబు స
త్యకృపాస్ఫూర్తిని బేతవోలుపుర సీతారామచంద్రప్రభుఁ. ౨౪

శ్రీరాజీవనివాసినీ విలసిత శ్రీవత్సవక్షఃస్థల
స్ఫారోద్యన్మణిహారకౌస్తుభమణీ భాస్వద్ఫణీమండల

ప్రారబ్ధాపదిగంతరుండగు నృసింహాస్వామి రక్షించు - ని
ద్ధారామండలిఁ దడ్కమళ్ళకుల సీతారామచంద్రప్రభుఁ. ౨౫

పదసంచారము సేయలేక మిగులం బ్రార్థించితిఁ మిమ్ములఁ
పదునైదు ల్మది గోరలే దికను మీపజ్ఞఁ తురంగంబు కై
యిదిగో వచ్చితి నాపయిం గరుణచే నిప్పించు శీఘ్రంబుగా
కొదు వేమున్నది మీకు శౌరికృప చేకూరం దలంపగ - నెం
తది మాకిచ్చుట తడ్కమళ్లకుల సీతారామచంద్రప్రభో. ౨౬

ఈ పద్యాలకు సంతోషించిన సీతారామచంద్రరావుగారు వెంటనే కవిగారికి ఉత్తమాశ్వమును బహూకరించి ఘనసన్మానము చేసి ప్రతివత్సరము వారికి తమ యాస్థానమున వర్షాశనము నేర్పాటు గావించిరి.

పుష్పగిరి పీఠాధిపతినిగూర్చి

శ్రీమన్మహోరజిత రాజిత రాజతాద్రి
సంస్థాన సంస్థిత మహేశ్వర రూపధారీ
విహాయ పూర్వస్థల మాగతోఽయం
శ్రీమన్నృసింహగురు నామక యోగివర్యః. ౨౭

శ్రీమచ్చతుర్థాశ్రిమ కాండితోఽయ
మాగత్య పుష్పగిరి పీఠ ముపాస్య భూమౌ
విభాజదత్ర నరసింహయతిస్వరూపో
సర్వార్థరతుణ విచతుణ దీక్షితాంస్తాన్. ౨౮

శ్రీచంద్రమౌళీశ్వర పాదపూజన
ప్రాధాన్య ధన్య హృదయః ప్రతిభాసమానః
శ్రీపుష్పగిర్యాశ్రమ పీఠికాగే
శ్రీమన్నృసింహాయతి నాయక సార్వభౌమః. ౨౯

విద్యత్కవీంద్ర నికరై స్సహా సర్వదేశ
సంచారణ స్స్వచరణాశ్రితరక్షణాయ
శ్రీనారసింహాయతిరా ట్కరుణాగుణేన
సమ్యగ్విహాయ రజతాచల మాగతోఽయమ్. ౩౦

కేయూరయుగ్మమణి కాంచన సత్కిరీటః
కాషాయవస్త్ర పరిధాన విరాజితాంగః
విద్వత్కవీంద్ర బుధపోషణ ధీప్రశస్తః
శ్రీనారసింహాయతి నాయక సార్వభౌమః.

నస్యము

చాటుపద్యాలలో నస్యమునుగూర్చి కొన్ని పద్యా లున్నవి. శ్రీమాన్ ఆచార్యులవారు మంచి నస్య మయితే కశ్యపర్షి సంతసించునని తెల్పిరి.

నస్యము భాగులేదు మటి నాసికమున్ జెడిపోయె సంతతా
వశ్యకరంబు గాదు, బుధవర్గము నాత్మముదంబు జెందఁగా
నశ్యదనర్గళచ్ఛదప భాసుర చూర్ణ మొసంగినంతలో
కశ్యపమౌని సంతసిల గానిక దాతలు మీరు భూస్థలిన్ ౩౧

నల్లులబాధ

ఒకమారు కవిగారు కంపసాగరమనే గ్రామములో కరణాలవారింట రాత్రి బస చేసినారు. ఆరాత్రి వారనుభవించిన నల్లులబాధ-

నరహరి ధాత్రవత్సరమునం దగులొందిన దక్షిణాయనం
బరుదుగ పౌష్యమాసమున నాదిమ పక్షమునం ద్రయోదశిన్
సురగురు వాసరంబునను శుద్ధముహూర్తమునందు కంపసా
గరమున రాత్రివేళను వికాసమునం బులిజాలవారి మం
దిరమున ఖట్వశయ్యను మది న్మోదమందుచు నిద్దురింపగా
మరి మరి యేమి చెప్పుదును మత్కృణముల్ చలిచీమ బారులై
పొరి పొరి గుంపులై పిదప పోకలతో సరియై మహోపరం
పరలయి నిగ్గులై కరవ బాధకు తాళగ లేక వీకజం
పరగల రాత్రిబోలె భువి భాసిలు నాశివరాత్రివోలె న
బ్బురముగనుండు జాగరణవోలె చమత్కృత మత్కృణ క్రియల్. ౩౩

ఇట్టి బాధనే ఆకునూరను గ్రామాన శ్రీవైష్ణవుల గృహములో అనుభవించిరి.

నల్లులు గరచుట పై పై
పెల్లలు రాలుటయు చంటిపిల్లల రోదయుక్
బల్లులు పాఱుట వర్షపు
జల్లులు శతపత్రపురిని స్వాముల యింటన్. ౩౪

వంటచేయువాని తిండి

సరివెడు వంటకంబు,నరసర్వేడు పప్పు దధిప్రవాహ మ
చ్చెఱువుగ శేరు నెయ్యి యొక చేఱెడు మ్రాతము మూరు గల్గినన్
వెఱువడు ధప్పళంబును చవిన్గొను కుండె డపూపజాలముల్
పఱగను రెండు పళ్ళములు బాగగు శాకములెన్ని యైనవా

చఱచుచు మెక్కు తత్కబళచాతురి తాళఫలప్రమాణ మి
త్తెఱంగున నన్నఘాతకుని తిండి దలంప నశక్య మిద్ధర౯. ౩౪

(వంటజేయు పాత్రకు 'సర్వ' ఆని వాడుక)

కవిగారి కొక శిష్యుడు అశ్వదానము చేసెనట. అది యిట్లు గలదు-

కన్నొకటి గ్రుడ్డి, తాకుడు కాళ్ళు, దౌడ
బంధనాలు, యదావర్తబంధ మొకటి
పాయగాళ్ళును తస్కరోపాయవృత్తి
గల తురంగంబు శిష్యుఁ డార్యుల కొసంగె, ౩౫

మిర్యాలగూడెం తా॥ ఎట్టిబల్లి గ్రామవాసి సుబ్బారావు అనే కరణమును వీరు అశ్వదానము గోరిరట. ఆసందర్భముగా చెప్పిన వీ పద్యాలు. ఇందు అశ్వలక్షణము వివరింపబడుట విశేషము; ఏకప్రాస పంచరత్నములు.

మస్తకము న్పసందు మెడ యందము, వాలము సన్న, పాదముల్
సిస్తు,పిరుందు లందమును, చిన్ని చెవుల్, వదనంబు బొల్లియు౯
పుస్తులు గల్గు వెంట్రుకలు, పుంఖితమౌ తనుకాంతు లొప్పఁగా
ప్రస్తుతమందు మాకొక తురంగ మొసంగుఁడు సుబ్బయాగ్రణీ. ౩౬
హస్తపుసంజ్ఞ గన్గొని రయంబున నేగెడుదాని దారిలో
ప్రస్తరముల్ ఘటించినను పాదవిహారము సల్పుదాని వి
న్యస్తఖలీనమాననమునందు సముల్కను దాని భక్తిచే
ప్రస్తుతమందు మాకొక తురంగ... ... ..." ౩౭

పుస్తకముల్ పటంబులును పొందగు శ్రీహరి పూజపాత్రముల్
వస్తునికాయము ల్గలిగి వన్నె బొసంగిన సంచివీపున౯

స్వస్తముగా ధరించుకొని చక్కగ మార్గము బట్టుదాని నీ
ప్రస్తుతమందు మాకొక తురంగ... ... ౩౯

దుస్తరమైన కష్టమున దోవ చరింపఁగలేక వీక ను
న్మస్తకమైన చింత నణుమాత్రము దేహబలంబు గల్గియుఁ
నిసులుడైన దాత యని నిన్ను జనంబులు సన్నుతింపఁగా
వస్తిని మీ సమీపమున వాంఛ దలిర్ప బహూమతిం గొనన్
ప్రస్తుతమందు.... .... ౪ం

స్వస్తి వచించువారలము సత్కవిబృందము సంతసింప లో
కస్తుతవాక్ప్రసంగ ఘనకావ్యసుశబ్దకవిత్వకల్పనా
భ్యస్తమనఃప్రశస్తుడను వైష్ణవవర్యుడ గాన శీఘ్రతఁ
ప్రస్తుతమందు మాకొక తురగ మొసంగుడు సుబ్బయాగ్రణీ. ౪౧

ఒకమారు కవిగారు నల్లగొండలోనున్న షబ్నవీసు లక్ష్మీనర సింహారావుగారి దర్శనార్థమై వెళ్ళినప్పుడు చెప్పిన పద్యాలు. (ఈ షబ్నవీసు సోదరులే 'నీలగిరి' పత్రికా సంపాదకులు, రచయితలు, సరసులు).

శ్రీరుచిగల్గు దేవగిరిసీమ ప్రసిద్ధికి నెక్కు దానికిఁ
తూరుపు సర్వసంపదలతోఁ దులదూగు ధరిత్రిలోన, పే
రూరు తదంతికంబున సరోరుహనేత్ర దయాసుధారసా
సారవియుక్తిసౌఖ్యముల జాల్గననౌ విభురాము పేటలో
చేరికగల్గి కాపురము చేతుము శేషశయాను సత్కృపన్. ౪౨

శ్రీకరవిక్రమాద్రి నరసింహకృపాపరిలబ్ధ శాబ్దికా
నేకకృత ప్రబంధరమణీయ కవిత్వపటుత్వ తత్వసం

జ్ఞాకలితుండ మేదురవచఃపరిపూర్ణపురాణకల్పనా
ప్రాకృత ధీసమన్వితుడ పండితుఁడఁ నరసింహవీర్యుడఁ ౪౩

అనితన పరిచయమును దెల్పి

శ్రీరమణీమణీ హృదయజీవన పావనరూప సుందరా
కార జనార్ధనాంఘ్రియుగ కల్పితభక్తిని వైష్ణవార్చనో
దారగుణప్రపూర్ణుడయి ధారుణి నీలగిరిఁ లసత్కృపా
సారమనీషుడై ఁ దనరి సజ్జనబృంద హితానుర క్తిచే
వీరులుమెచ్చగా షబనవీసుకులాంబుధిచంద్రుడై జయ
శ్రీరహిమించు లక్ష్మీనరసింహనృపాలుని బ్రోచు శ్రీరమా
భూరికృపావిశేషమున పుష్కలధాన్యసుఖాయురర్థముల్
గోరిన కోర్కెలిచ్చి శుభగుంభనము ల్వెలసిల్లి వేడ్కచేఁ. ౪౪

ఇత్యాదిగా కొన్ని పద్యాలు చెప్పి - వారిచే సన్మానింపబడినారట. (ఒక్కపద్యము మాత్రమే లభించినది. (అనాడు ప్రబ్నవీసువారు కవి పండితుల మన్ననల కెంత పాత్రమైనారో యీ పద్యము తెల్పు చున్నది) తల్లి - అక్క - భార్య వీరినిగూర్చి -

తల్లి

తనయుని బ్రుజగించి, మమతం దలయంటి, నలుంగు బెట్టి - వె
చ్చని జలకంబు బోసి,వరుసం దడి యొత్తి, యలంకరించి - తా
కనుఁగవఁ జూడనోడు, తన కాన్పున కెక్కడి దృష్టిగల్గునో
యనియెడి భీతి మోహరస మెట్టిదొ తల్లిని బోల రెవ్వరుఁ ౪౫

అక్క

తన ప్రియతమ్ము నంచితముదంబున పిన్నతనంబునందు పా
యని దయతోడ నెత్తుకొని యల్గినవేళల బుజ్జగించి పెం
చిన ప్రభమచేసి తమ్ముడు ప్రసిద్ధి వహించిన తల్లి భంగి దా
నెనరు జెలంగ బొంగు మదినెంచగ నక్కను బోల రెవ్వరుఁ. ౪౬

భార్య

తన సయిదోడు బాసి తలిదండ్రుల మోహముదీసి యిష్ట మౌ
జనముల రోసి నెమ్మది విచారము బాసి ప్రియుండె నిత్య మం
చును నెఱ నమ్మి దేహము ప్రశుద్ధిగ నాతని కర్పితంబుగా
నొనరిచి సంతతంబు మది నొందెడు భార్యను బోల రెవ్వరుఁ. ౪౭

నిడిశెనమెట్ల కందాళవారు :-

మిర్యాలగూడెం తాలూకా నిడిశెన మెట్ల గ్రామమునందు కందాళ రత్నమాచార్యులవారను ప్రపన్ను లుండేవారు. విశిష్టా ద్వైత సిద్ధాంతమునందు వారు పారమందిన పండితులు కాని వీరి కుమారులంతా పండితపుత్రులే నట. శ్రీమాన్ గోవర్ధనంవారిని ఈ పండితపుత్రు లవమానపరిచి బాధపెట్టుటయే గాక ఆప్రాంతమున గల వీరి శిష్యులవద్దకు గూడా రానీయలేదట. ఆబాధలకు తట్టుకొనలేక కవిగారు కొన్ని పద్యాలు వ్రాసి ప్రచారము జేసినారు. వాటిని దొరికినంతవరకు పొందుపరుచుచున్నాను.

నిడిశెనమెట్లు రత్నయకు నీచులు పుత్రులు బుట్టి రేడ్వు రీ
పుడమిని దుర్గుణవ్రతులు పుణ్యవిహీనులు బంధుదూషకుల్

విడువకస జ్జనావళుల విత్తములన్ హరియించుచున్మదిన్
గడుసుదనంబునం దిరిగి కాటకు్ లై రిక వారి నామముల్
కడువడి జెప్పెదన్ వినుడు గాఢవచఃస్థితి లోకులందరున్. ౪౮

యామయ నామధేయుఁడు దురాత్ముఁడు వేదయ దుష్టచిత్తుడై
కామకుడైన వ్వన యికన్నరసాఖ్యుఁడు సింగరాఖ్యుడున్
ధూముగ మద్యమాంసములు దూగి భుజించుచు మత్తచిత్తుఁడై
భూమిని దుర్యశంబుగొని పొర్లుచునుండు శరుణ్యుగాఁడు యీ
సామయనామకుం డిటుల సప్తకముఁ మరి వారి చర్యలున్
వేమరు చెప్పగా వినుఁడి విప్రులు సజ్జనులుఁ నృపోత్తముల్ ౪౯

ఉర్విని వీరి సప్తపురుషోర్ధ్వమునుండి గతించు వర్తనల్
సర్వము మీరలు న్వినుడు సత్యముగా విని కన్నమట్టుకుఁ
చర్వితచర్వణంబుగను చాలుగ జెప్పెద నాలకించుఁడీ
గర్వము కోపము న్విడిచి కంచుకితాంగతనూరుహోత్కృతిఁ. ౫౦

కూటికిలేక రిక్తులయి కుంభమువారికి వండి బెట్టుచుఁ
కోటలొ జేరి నిత్యమును కూలికి వారికి సర్వకార్యముర్
పూటకు పూటకున్గడిపి పొట్టకు కూడు భుజించుచుండగా
నేటికి రత్న యాఖ్యునకు నిచ్చెనమెట్లను పుత్రులేడ్గు రీ
నాటికి వర్ణసంకరగుణంబుల వర్తన జేసి రేమనఁ. ౫౧

ఇట్టు లేడ్గురి లోపల నెంచి చూడ
పెంపకము బోయి రిద్దరు తెంపు గలిగి
మిగిలియుండిరి పంచము ల్మిట్టి పడుచు
పృథివిలోపల నిడిశెన మెట్లయందు. ౫౨

నిడిశైనమెట్ల పంచములు నిక్కము వీర లటంచు సజ్జనుల్
నుడువగ దుష్టకార్యముల నూర్లు సహస్రము లాచరించుచున్
బడి బడి దేశము ల్దిరిగి బంధుజనంబుల తోడ వాదము
ల్విడువక వారి శిష్యులను విత్తములన్ హరియించి రుద్ధతిన్ ౪౩

విశిఖుల యిండ్లలోపలను వేమరు సాధుగృహంబులందు - నూ
ర్వశికుల గేహసంఘముల వారకదాసి కుటీరమందులన్
పిశితసురాన్నశాకముల ప్రేమదలిర్ప భుజించి నిత్యము
న్నిశిచరవృత్తిచే చెడిరి నిడ్చినమెట్ల వసించు వైష్ణవుల్. ౪౪

కేవలమును నీలగిరిసీమ లోపల
నిడిశైనమెట్లలో నిలిచియున్న
కందాళ రత్నయగారికి నేడ్గురు
కొడుకులు బుట్టిరి కుటిలమతులు
భాగవతద్రోహపరులు బంధుద్వేష
కరులు దుర్వర్ణసంకరులు సాధ
నాంతర మంత్రతంత్రక్రియాయుక్తులు
మాయాప్రసంగావమానధనులు

కంసశిశుపాలపౌండ్రక కాలయవన
ఖరజరాసంధహైడింబకాదుపాట
రూపముల బుట్టినారు నిరూఢమతిని
తల్లిదండ్రుల కపకీర్తి యుల్లసిల్ల. ౪౫

ఎప్పుడు ఏసందర్భాన చెప్పబడిందో కాని నిడిశైనమెట్లనుగూర్చి
కవిగారి పద్యము —

కట్టెలకును ముందు కరువు కాగిన నీళ్ళు
చలికాలమందు పిల్లలకు మందు
గడ్డివేయను మేయ గొడ్డు కెప్పుడు బందు
చానిపి పెండకే చాల దుందు
ఉప్పైన చిట్టెడంతప్ప బుట్టదు నెందు
చల్లనీళ్ళనుమాట చౌలవిందు (చెవులవిందు)
కూటంచు కూరకు తోటలేమియు బిందు
దాతలంచు దలంచి రాతిపొందు

గొల్లపెద్దల వ్యవహారగోష్ఠి పందు
పరువుగలవాని కాయూరు పదములందు
నూరుజేసె హవాల్దారు నోరుకందు
నెట్లు నేనుందు నిడిశెనమెట్లయందు.

మాధవర యజ్ఞము

మిర్యాలగూడెం తాలూకా, మాధవరం గ్రామములో వైశ్యులు యజ్ఞము చేయించగా - కవిగారును వెళ్ళినారు. అచ్చట వారి బాధలు యిట్లుండెనట. (పద్యాలు కొన్ని దొరికినవి - అసమగ్రములు).

వారియింటి కల్లుఁడైవ వారణాసి చెల్లయ్య
కూరిమిం బరంగుచుండ కొట్టిడింటఁ బెట్టినఁ
చారెడంత నువ్వు పప్పు, చాలకుండ దొప్పలో
తారిపో ఘృతం బొకింత, తండులాలు లోపమున్.

మూడుశేర్ల పావుశేరు ముక్క బియ్య మిచ్చినఁ
కూడు జాలదంచు బల్క కొట్టవచ్చినట్లు మా
ట్లాడి, మళ్లి తెండు తండులా లటంచు నయ్యెడఁ
తోడు తోడ చేటు బట్టి తూగి తూగి యంతటఁ. ౪౪

కారుమాట లాడుకుంచు కంటగించి యంతటఁ
కూరగాయలై తె లేవు మీ రిదేమిఁ బల్కఁగా
దారి బట్టి పొండి యిండ్ల తావుజేర నంచు బల్కె న
వ్వారణాసి చెల్లయాఖ్య డౌర యుల్క కుల్కుచున్. ౪౫

చెంబుశుద్ధి కైనగాని చింతపం డొకింత బి
య్యంబు, పప్పు, చేరెడంత నాజ్యతైల పాత్రయు
గ్మంబు చేటలోన బెట్టి మందిరంబు దాటి య
జ్ఞంబు చేయు భూమిజేరి యావిధంబు దెల్పినఁ. ౪౬

రామయాఖ్య తోడుతన్ ధరాసుతుం డొకండు యి
ట్లేమి యీ విచిత్రకార్య మిట్లు చేయవచ్చునా
స్వాములీ విధంబునుండ సమ్మతంబె నీకనఁ
రామయాఖ్య డంత బల్కె కోమలాగ్రహంబునఁ ౪౭

అష్ట నుండనిమ్మ్ల వారి నయ్యవార్ల నిప్పుడీ
పట్ల బియ్య మిచ్చుడెంత పౌరుషంబు గాదుచూ
డెట్ట గైన వారినెల్ల వెంటబెట్టుటీ నిజం
బిట్ల జేయకున్న రోగ మెవ్విధిం దొరంగెడిన్ ౪౮

అని పల్క న్వినుచు న్నిరాశకలిగెఁ హా!హా! యటంచును రయం
బున నేతెంచి తదీయగ్రామమున సంపూర్ణోపవాసంబుగ

లైను, నీ యూరి కిచేల వచ్చితిమి శంకింప బనేమంచు వై
శ్యని యేరండంపు గాన్గకొట్టమున బంచు చింతనల్ సేయగ.
(అసమగ్రము) ౬౩

నల్లగొండ తాలూకా చిత్తలూరు గ్రామములో ఇమామల్లిసా హెబ్
అనే ఉర్దూకవి యుండెడివాడు. ఆయనకు కవులండే అపరిమితాభిమాన
ముండేదట. ఆ సాహేబ్‌ను గూర్చి కవిగారు చెప్పిన పద్యం
(ఉర్దూలో) ఒక్కటి దొరికింది (మొత్తం ఇవి ౬ పద్యాలట). వీటిని
విని సాహెబ్‌గారు కవిగారి కానాడు అర్ధశత శుభ్రముల బహుమాన
మిచ్చిరట.

అల్లాతుంకు సదాయతుం సెఖుదచ్చాచ్చాహి ఫాజత్కరే
ఖుల్లాహోతుగరీబు పర్వరినిగా ఖూబస్తునాం మైసునే
అల్లాదేనె మవాఫికస్తుహర్ దూస్రేకోయినై హై యిమా
మల్లీసాహెబు చిత్తలూరిపురవహ్వా దోయిలందార్చలా. ౬౪

మిర్యాలగూడెంలో దెందుకూరు అప్పలరాజుగారనే వితరణశీలి
యుండేవారు. వారిని గూర్చి —

అప్పలరాజుగారు - ప్రజలందరకుం దగ మంచివారు వి
న్నప్పుడె నాల్క లూరు,పురుషార్థపదార్థము చేగగోరు బ
ల్లొప్ప గలుంగు తెరు,మును గోటికి కీడొనరింపబోరు పై
గప్పిన శాలు జారు సరకారు నొసంగిన హోదకారు కూ
సప్పరమేఘిగేరు లిఖితాతురపంక్తిని నిల్పు తీరు నె
ల్లపుడు సామిపేరు విమలంబుగదల్చుచునుండు నోరు, క
న్నప్పకు ప్రేమ మీరు,సుగుణాళికి నుండుట దెందుకూరు చే

నిప్పని ముట్టలేరు-ధరణీసురవి_త్తములంటి పేరులో
చెప్పిన యట్టియూరు నుతిజేసిన గాచు జరూరు కంఠమం
దొప్పెడి పూలచేరు సమరోర్వి విరోధుల కంటనీరు గ
న్నప్పుడె జాలిపారు, జవనాశ్వమునెక్కి చెలంగి కేరునే
తిప్పలు గల్గనీరు భవిదేవధరామరపం_క్తి చేరువ౯
తప్పని తల్చుకోరు పరదారపదార్థము లొక్కమారు లీ
చొప్పున నుంట ధారుణిని సొంపుగ మీరున మీరు బారుల
న్మెప్పున జాలు ధీరు పరమేలు సహింపని వారిదూరు మా
యప్పగు వేంకటప్పఁడు దయారసదృష్టిని యేలు గావుతన్. ౬౫

ప్రతాపగిరిణృకేసరీ—అనే మకుటముతోనుమారు 20 పద్యాలు లభించినవి (అంత్యప్రాసశతకము. ఒక్క పద్య ముదాహరింతును.

కదలని బండి, నిత్య ముపవారముచేయని మొండి భాగ్యమిం
పొదవని దండి, భూషణముకొప్పని వెండి, దయాగుణంబుచే
బొదలని చండి, భక్తిగురుబోధనచెందని లండి, నిష్పదా
స్పదులనిచెల్లు ధాత్రి జనపాల ప్రతాపగిరీణృకేసరీ ౬౬

నిరోష్ఠ్యనియమముతో ప్రాయదలచిన శతకముకూడా అసమగ్రముగానే గలదు. వీరికుమారులు కొన్నిపద్యాలు ప్రాసి పఁపిరి. అందొకటి

దీనదయాకరా కుధరధీర గుణాకర శ్రీకరాండజో
ద్యానవిశాకరార్క యుగళాతుచరాచర రక్షణక్రియా
నూనచరిత్ర కోట్యుతనునూతనదేహ చిరత్నరత్నకాం
చీనియతోదరాజనుత శిర్సనగండ్ల నృకేసరీహరీ. ౬౭

సమస్యా పూరణములు

శ్రీమాఁ గో.వెం. నరసింహాచార్యులవారు వివిధసందర్భము లలో కొన్ని సమస్యలు పూరించిరట. కొన్ని మాత్రము లభించినవి.

ఆణిముత్యము మీసమం దమఱియుండె

చంద్రశాలాంతరాంచిత శయ్యపై సు
మాస్త్రీకేళిని విభుఁడు ముద్దాడు తఱిని
లలన నాసికనుండు బులాకి క్రింది
యాణిముత్యము మీసము దమటి యుండె. ౬౮

శంఖంబుల్ దివినుండి జారిపడియెన్ జంబూఫల ప్రక్రియన్

శంఖాదిప్రముఖాయుధప్రకరభాస్వద్బాహుడౌ పఱిరా
ట్శంఖాణుండు సురేంద్రునిం గెలిచి తత్కల్పావనీజంబు హ్రా
ల్పేంఖచ్ఛేముషీదేగపట్పదము లర్థిఁ బెక్కు సాహస్రముల్
శంఖంబుల్... ... ... ౬౯

ఇదే సమస్యాపూరణము చాటు పద్యమణిమంజరి (1961 ము. 188 పుట) యందిట్లు గలదు.

ప్రేంఖత్పుష్పక చంపకాటవులదారిన్ వ్యోమమార్గంబునన్
శంఖద్వ్యాయువశంబునం దగిలి యా నెత్తావికిం జొక్కి త
త్శ్రేంఖాక్తంబులు తేంట్ల మొత్తములు లక్షల్ కోట్లు పద్మంబులున్
శంఖంబుల్ దివినుండి జారిపడియెన్ జంబూఫలప్రక్రియఁ. ౭౦

నంబరపెట్టె నన్ను కడు సంబరపెట్టె గదే తలోదరీ

అంబుజనాభవ క్రీజనితాశుగపూరితభూరిశంఖనా
డంబుల కోడి రాతుసకదంబక జీవనపంక్తి ధూమ్రపా
త్రంబుల రూపు దాల్చ గని తద్గృహమై శిలలోహఖండ తూ
లంబుల నగ్ని జేర్చి మరలం దహియింపగ జేయునట్టి యీ
సంబరపెట్టె నన్ను... ... ... ౭౧

అశ్వలక్షణ సీసమాలిక

కవిగా రీ సీసమాలికను బేతవోలు సంస్థానాధిపతులైన శ్రీ తడ్కమళ్ల సీతారామచంద్రరావుగారి కోర్కెపై చెప్పినది. ఈసంస్థానాధిపతి వద్ద ఉత్తమజాత్యశ్వము లుండేవట. కవి ప్రతాపాద్రి నృసింహస్వామి భక్తుడైనా పద్యమును శ్రీరామచంద్రస్వామితో ప్రారంభించినాడు, సంస్థానాధిపతిని పేర్కొనటంకూడా కలసి వస్తుందనే భావన గావచ్చు (ఈపద్యానికి మనుమంచిభట్టు అశ్వలక్షణశాస్త్రీము ఆధారమేమో!)

శ్రీరామచంద్రపోషిత భక్తజనసాంద్ర
సుగుణనిస్తంద్ర భాసురనరేంద్ర
యశ్వలక్షణ పరీక్షార్థకు లైనట్టి
సరసు లౌనని బల్కి సన్నుతింప
రచియించెదను సీసరత్నమాలిక దీని
చిత్తగింపవె జగజ్జీవనమున
మొగిని శుభావర్తములు సంగ్రహించెదఁ
దత్తత్స్థలంబులఁ దగిన గతుల
నురమున రెండును శిరమున రెండును

రం|ద్రోపరం|ధ్రాంతగముల నాల్గు
ముక్కున నొసటిపై యొక్క టొక్కటి దఱి
ణావ ర్తకములన నలరు సుళ్ళు
వివరింపఁగా దశ|ధ్రువులై బరంగు ద
త్తడి యుత్తమంబని నుడువదగును
కూకటి సుడి కల్మికూటండు వాటిల్లు
నొసట నాలుగు సుళ్లు బొసఁగెనేని
చతురాంతికంబును జాత్యశ్వమౌ దాని
నేలినవారికి మే లొసంగు
మొగిదొంతియై యుండు మూడు రోమజములు
భండనంబున నిచ్చు పతికి జయము
సంగడియై రోమజంబులు రెండుంట
శ్రీలక్ష్మి వారింటఁ జేరియుండు
ముమ్మాలలందు ధ్రువమ్మి లచ్చట గల్గ
|తేతాగ్ని నామ విఖ్యాతముగను
మొగమున బాషికంబును గట్టి వేవేగ
పరిణయం బొనరించు భాసురముగ
చెవిగూబ పట్ల భాసిలు వృషభావ ర్త
ములు మణిహోమకుండలుని జేయు
చెలిమెల శక్తులు గలిగిన భూటకం
బిష్టాన్న భోజనం బిచ్చుచుండు
కంఠతలంబున గనుపట్టు నదిశు క్తి
పగవాని సామ్రాజ్య పదవినిచ్చు
దానిక్రిందను దండ దళుకొత్తు సుడి యది

శతపాది సమరారి జయ మొసంగు
నావల విలసిల్లు నావర్తకం బది
రోచమానము రాజ్యరుచి దనర్చు
రోచమానము క్రింద రూఢిగా రాజిల్లు
సురమున నాల్గు సుళ్లున్న దదియె
శ్రీవృతు మదిమంచి సిరినిచ్చు సామ్రాజ్య
రాజ్యపూజ్య క్రియా రమణీ చేయు
మొదటిబాహుద్వయంబున రెండు సుళ్లున్న
నంగదావర్తము లత్తురంగ
మానాథునకు పూర్ణాయు వొసంగును
దయ జేయు సకల విద్యావిధాన
మంకెవన్నెలదాక నవియగు గనుఁగొన
నవి లింగమణులు పుజార్హములగు
మొలనూలి చుట్టి ఖాసిలు మేఖలావర్త
ములు మణిభూషణంబుల నొసంగు

గీ॥ కలిమి యెసఁగెడి నలుసుళ్లు నలుదెసలను
రెండుకల్యాణకరములై యుండవలయుఁ
దెలిసి యశ్వంబు గొనవలె స్థిరముగాను
రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర॥ ౭౨

గడ్డంవారియిలాఖా గ్రామములు :-

నల్లగొండశాలూకాలో గడ్డంవారిది పేరెన్నికగన్న దేశముఖ్ కుటుంబము. ఆనాడు వీరి పరిపాలనాధికారములయందున్న గ్రామ

నామములను ఆ యా గ్రామములలోనున్న గ్రామకరణాల (పట్వా రీలు) గృహనామములను కవిగా రిందు పేర్కొనిరి.

(ఇలాఖా=పాంతము) ఈ ఇలాఖా గ్రామాలపై నాడు దేశముఖ్ లకు సర్వాధికారా లుండేవి, ఆదాయ-వ్యయాలుకూడా-వీరి ద్వారానే అనుభవింపబడేవి, సంస్థానాల రద్దుతో దేశముఖ్ దేశ పాండ్యా ఆమఖ్తేచార్ పద్ధతులు కూడా రద్దయినవి,

ఈ పద్యమున నల్గురు సోదరులు, వారి వారి గ్రామాలు తెల్పబడినవి, నే డీ వంశమునకు సంబంధించినవారు. (ప్రపౌత్ర వర్గము)కొన్ని గ్రామాల్లో కలరు.

శ్రీనీలగిరిసీమలో నిత్యసం
శీలయౌ రాజ్యలక్ష్మీకటాక్ష
వీక్షణంబున మహద్విభవసంయుక్తులై
గడ్డమునసద్వంశకలశజలధి
చంద్రులౌనన యశస్సాంద్రులై వెలసిరి
విద్వత్సమూహము ల్వినుతిఁ జేయ
శ్రీలఁజెందిన మామిడేల తాలూకా జమీం
దారులై యుండియు మోద మలర
కేవలమును చెన్న కేశవస్వామి కృ
పాలబ్ధ పరిపూర్ణ భాగ్యభోగ్య
యోగ్యాయురారోగ్యయుక్తులై వైష్ణవా
చార్య సద్విష్ణు కైంకర్యపూర్తి -
శ్రీరంగభట్టరు శ్రీపాదకమలద్వ
యారాధనాత్యంతమతిని,

పంచసంస్కార సంపద్విశిష్టాత్ములై
మాన్యవదాన్య సౌజన్యులై రి.
యీ క్రమంబున సత్పరాక్రమశాలులై
ప్రబలి ప్రభుత్వ సంభావ్య లగుచు
వసుమతిలోన విద్వత్కల్పభూజ చ
తుష్టయం బన మనస్తుష్టిఁ గలిగి,
నయమొప్ప వారిలో నాలుగు పట్టీలు
గలవు షడ్రామ సంఖ్యాత మగుచు.
సరసమౌ రామకృష్ణ తుమాపాలుని
'పాలెము పట్టి' సంపదలఁ బొదలు -
నట్టి 'దామనగల్లు' హరివధూటికి నిల్లు
'యడవల్లి' లేములకడకు జిల్లి
'భీమనేపలి' శతుభీకరం బన జెల్లి
'యినుపాముల'కు సాటియేది సాటి
పరగ 'గోరెంకలపల్లి' కీర్తిమతల్లి,
శ్రీపురంబగు పాబ్దులాపురంబు
మటియు రెండవపట్టి మనుజులఁ జేపట్టి
యులరు వేంకట సృసింహాఖ్యనృపతి
వరునిపాలెముపట్టి వర్తిల్లు పండిత
శ్రేష్ఠులకును తల్లి 'చెఱుకుపల్లి'
'తిప్పర్తి' సకలభూదేవతలకు పూర్తి
'పాములపాడు' సంపదలతోడు
'నిండ్లూరు' పంటలకిండ్లూరు కలుముల

పాలెంటు సౌఖ్యనంసత్కరంబు.
'నకరెకల్లు' మదారి నరపతులకు ముల్లు
పిదప మూడవపట్టి ప్రియము దట్టి
పాలెము పట్టిగా భావించి వర్తించి
యలరు వేంకటనృసింహప్రభుండు.
పాలించు వైష్ణవభక్తి చే నిరతంబు
మనుజాలవాల శ్రీ 'మామిడేల'
చిఱుమర్తి సంపద్విశిష్టకళాపూర్తి
మంగలపల్లి హేమంపువల్లి
సర్వవరంబు దుర్గర్వవైరిహారంబు
పొసఁగ సంపదలల్లు బొమ్మకల్లు
మండలాపురము రమానూపురము త
ర్వాత నాల్గవపట్టి వైభవమున
భాసిల్లు లక్ష్మణప్రభువరేణ్యుఁడు 'మోతు
కూరు, సత్కవులబలీ కోర్కెదీరు,
సూరిసౌఖ్యవరంబు 'సూరవరంబునౌ
'కొయ్యలపాడు' సకలధాన్యములు గూడు
'తాటికల్లు' సమస్తధర్మంబులకు జెట్లు
విత్తంబులకు కోట 'క్రొత్తపేట'
తులతూగు భాగ్యం బతులవృత్తిహృదయ సం
తాపంబు కడబొర్లఁ 'తోపుచెర్ల',
కందాళవారికి గల దగ్రహారంబు
సరిపొత్తు గలయూరు 'సల్కునూరు',
వెలయ నీగతి పంచవింశతి గ్రామముల్

కరణీకములు గల్గు గణకవరుల
గృహనామధేయముల్ కృతిగా రచించెద
చిరకాలముగ సుప్రసిద్ధులైన -
కరమొప్ప 'గుడిపల్లి' గార్లపా డెనుముల
పల్లి 'కంచనపల్లి' పరగమామి
డేల 'బోయినపల్లి' యేవూరు 'పతంగి'
'యెడవల్లి' యేడునూ' రేర్పడంగ,
ముప్పవరపువారు మొదలుగా పదిరెండు
నామము ల్గలవారు సేమముగను.
ప్రేమచే విభురాము పేట గోవర్ధన
నారసింహాచార్య నామధేయ
కవికి మీరలు | పతిగ్రామంబునకు | పతి
వత్సరం బొక శుభ ముత్సవముగ,
పూర్వవర్షాశన పూర్తిగా నిరతంబు -
మికు సత్పుణ్యంబు నికురంగఁ,
దయజేయవలయు సంతతము భక్తి స్ఫూర్తి
మది నుల్లసిల్ల సన్మార్గ గరిమ
రాజిల్లగను నద్ధరానాథులను గూడి
వసుమతి సతీకర్తి బొసఁగు నటుల.

లీల శ్రీమామిడేల గోపాలసామి
చిరతరైశ్వర్యచాతుర్యచిత్ర - సత్క
శత్రగుణధుర్య పత్రసల్లీలత పౌత్ర
మిత్రగాంభీర్య ధైర్యవిచిత్రచర్య.

శౌర్యచాతుర్య శుభకళావార్య సమద
గజఘటతురంగరథధేనుగణవినీల
నికరముక్తావిభూషణోన్నిద్రవిద్రు-
మద్రవీభూతభద్రసన్మాద్రికాంబ
రాదుల నొసఁగి బ్రోచు దీర్ఘాయువుగను. ౨౩

రెడ్డివంశ్యులైన యీ గడ్డంవారు వల్లగొండతాలూకా మామిడేల గ్రామములో చెన్న కేశవస్వామిని ప్రతిష్ఠింపచేసి ఆలయనిర్మాణము గావించిరి, దేవాలయముపేర భూదానమును చేసిరి. ఇప్పటికీ భూములు దేవాలయమునకు భుక్తములుగా గలవు, పై పద్యములో పేర్కొనబడిన గ్రామాల్లో నేడు 'తిప్పర్తి' 'ఎడవల్లి' 'భీమినేపల్లి' పాములపాడు, షాబ్దులాపురము, కలుముల పాలెము,కొయ్యలపాడు, తోపుచెర్ల, సల్కునూరు అనునవి నల్లగొండ బ్లాకులోను, మిగతా గ్రామాలు నకరెకల్లు బ్లాకులోను గలవు.

అడవిదేవులపల్లి (మిర్యాలగూడెం) తాలూకా గ్రామనామములు

నల్లగొండ జిల్లాలోని నేటిమిర్యాలగూడెం తాలూకా ఒకనాడు 'అడవిదేవులపల్లి' (ముఖ్యకేంద్రము) తాలూకాగా ఉండేది. అప్పుడు - ఆతాలూకాలోనున్న ౧౫౦ గ్రామాలను అప్పటి దేశముఖ్ దేశపాండ్యా తాలూకాదార్లు పటేల్ పట్వారీలు గృహనామాలను కూడా కవిగా రీసీసమాలికలో పొందుపరచినారు (౧౨౮౪ ఫసిల్‌లో మిర్యాలగూడెంతాలూకాఏర్పడవచ్చు. ఎట్లన మహాబూబు

గూడూరు, మిర్యాలగూడె, మంబటిపల్లి,
దామెరచెర్ల యు, దాచవరము.
రాయిని పాలెంబు, రావిపా,డడవిదే
వులపల్లి కంపాలపలియు, కామి
రెడ్డిగూడెంబు, నాగ్రతిపురవరం, బ
భంగాపురంబును, గదలాపురంబు,
కాలువపలె, యాదగార్పల్లె, నాగుల
పాడు. కామేపల్లి, పాలకీడు,
నన్న వరంబు, మహాంకాళిగూడెంబు,
గుడుగుండ్లపాలె, మాగుండ్లపల్లి,
పరదాపురము, యాతవాల్ల్ళ, బొత్తల
పాలె, మల్లీపురం, బాలగడప,
వాడపల్లియు. సింగవరము, కోమటికుంట
శూన్యపా డా వెన్క సుంకిశాల.
తిమ్మయపాలెంబు, తిమ్మాపురంబును
జన్మనకోట, నర్సాపురంబు,
వీరప్పగూడె, మావెన్క మాడులపలి.
ముల్కలకాలువ, మల్కచెర్ల.
గుండ్లపాడును. నందికొండ, దిర్సెనచెర్ల,
మల్కపట్నంబును, మఠముపల్లి,
కలువలచెఱువు, బోడలదిన్నె, చిట్ట్యాల,
బాల్నేనిపల్లియు, బాబుసాబు
పేట, చిల్లేపల్లే, పెదవీడు, యల్లాపు
రమ్మ, కల్లిపల్లి తిమ్మరెడ్డి

గూడెంబు, నాయిందుగుల, వుల్మెపాలెంబు,
తునికి, నూతులయును, దోసపాడు,
చింతలపాలెంబు, చింతపల్లియు, రఘు
నాథపాలెంబు, కృష్ణాపురంబు,
నీర్లపాలెము, తోపుచెర్ల. చెన్నయపాలె,
మైలాపురంబు, నందరయ నిటికి
గూడెంబు, నర్సింలగూడెంబు, నాతడ్క
మళ్ల,తక్కెళ్లపా, డ్మట్టపల్లి
యును, చౌటపల్లి, యామునిమానికము,ది
లావరపురం, బాదిగా వరుసనూట
యేబదిగ్రామంబు లేర్పడఁగా దేశ
ముఖు, దేశపాండ్యల ముఖ్యమైన
తాలూకుదార్లు తద్గ్రామంబులకు పటేల్
పటువారులను దెలియ(బఱతు ముందు.
దొరలెన్న యడవల్లి తుమురుగోటియు తూడి
గడ్డి, మక్కినెపల్లి కటికనేని
కొప్పేలు కాలము, గుమ్మడం బామేడి
రెడ్డి, చెన్నూరు, పల్ రెడ్డి తడక
మళ్ల, చామల. మద్ది మటి గ్రామకరణముల్
కంచిరాజా, మనగంటి, కాచరాజు
లలిత గంపా, రంగరాజు, మేడేవల్లి
చేపూరు సరి కొండ చిక్కరాజు
ముని, కంచినేపల్లి. మున్నలూరు, వివంటి
మంచిరా జాకునూ ర్మామిడేల,

పులిజాల, గాదె చక్కలము, గుండమరాజు,
పాలడ్గు, నాగులపాడు, నామ
వరము, మఠంపల్లి, చిఱుమఱ్ఱి, సంగెము,
ముదిగొండ, నలగొండ, మొదలగల్లు
వారలు-భక్తి నావచనము ల్మన్నించి
సీసపద్యంబు రచించినట్టి
విమలగోవర్ధనవేంకటనారసిం
హార్యవిద్వత్క-వివర్యునకును
వర్షాశనంబు సంవత్సరంబున కొక్క
ఋుభ్ర మిప్పించుడు శుభకరముగ
సజ్జను ల్పుణ్య లంచత్క్రతూపారీణు
లమితయశఃపూర్ణ లార్యవర్య—
—లుర్వి శ్రీమట్టపలి నృసింహుండు సార్వ
కాల మైశ్వర్యముల మత్తగజతురంగ
సత్క్షత్రసుపుత్రధాస్వత్సమిత్ర
పౌత్రదాతృత్వధీరత్వశత్రువిజయ
మభయ మారోగ్య మతిసౌఖ్య మమితఫలము
లంచిత ప్రౌఢతానేక కాంచనప్ర
శస్త నిస్తులవస్తు విస్తారధార
హారముఖసంపద లొసంగి యరసి బ్రోచు[1], ౭౪

---

1. ప్రస్తుతం మిర్యాలగూడెం తాలూకాలో గల గ్రామాలను వీటిని బేరీజువేసి చూపాలనే ఉద్దేశ్యంతో గ్రామనామాల జాబితా గోరుచు మిర్యాలగూడెం తహశీల్దారుగారికి లేఖలు వ్రాస్తిని, కాని ప్రత్యుత్తరం రానందున వివరా లీయలేదు.

౬ శేషభట్టు వెంకటరామానుజాచార్యులు

వీరు నల్లగొండలో న్యాయవాదులుగా నుండిరి. జన్మవత్సరము ౧౨ ఖుర్దాద్. ౧౩౦౯ ఫసలీ(12-4-1900) ప్రాకృతదాంపత్యము, నల్లగొండచరిత్ర అనే గ్రంథముల వ్రాసిరి. ప్రాకృతదాంపత్యము చాలకాలము కితము ముద్రణ మయినది. గోలకొండకవుల సంచిక (౧౪ ౩పుట) యందు నేటి యాంధ్రవామసంగ్రహ'మను పేర వీరి పద్యములు-నేటిలోకరీతిని దెల్పునవిగలవు. వాని నిందు చేర్చుచున్నాను.

దేవవర్గు

భాగ్యవంతుల కోర్కులు పండఁజేసి
భాగ్యహీనుల కష్టాలపా లొనర్చి
జగములెల్ల నిరంకుశ సరణి నేలు
వ్యక్తి పేరొప్పు భగవంతుఁడన నుమేశ, ౭౫

బ్రాహ్మణవర్గు

యజ్ఞమన భ్రూణహత్యకు, నగ్నిహోత్ర
మనఁగ సిగరెట్లు కాల్చుట కాఖ్య లమరు.
యాచకుని కొప్పు పండితుఁ డనఁగ వేద
పాఠి యనఁగను కవినాగ పార్వతీశ! ౭౬

ఆశ్రమవర్గు

గుడిసె వ్రేటు నుంచుకొనుటచే పెండిలి
కానివాఁడు, పెండ్లికాక ముండ

నుంచుకున్న వాఁడు నుర్విపై విలసిల్లు
బ్రహ్మచారి యనఁగ ప్రమథనాథ ౨౩

దినమెల్ల బిచ్చమెత్తుట
యును నిశలందెల్ల చౌర్య మొనరించుటయున్
పనిగల హిందూదేశపు
మనుజుఁడు సన్యాసియనఁగ మహినొప్పు శివా! ౨౪

దరిద్రవర్గు

అద్దెకొం పనఁగ తాటాకుల గుడిసె నా
చెట్టునీడ యనంగ జెల్లు నిల్లు
వికృతవేష కృశాంగి పిల్లలకోడి పెఁ
గయ్యాళి యను పేళ్లు గ్రాలు నాలు
సజ్జయన్నము జొన్నసంకటి మంచినీ
ళ్లుపవాసమన నొప్పు నోగిరంబు
క్రోఁతిమూఁక దరిద్రగొట్లు సోమర్ల న
నామముల్ బరగు నంతానమునకు

నార్జనము పేళ్లు విలసిల్లు నప్పనంగ
చౌర్యవృత్తియనంగ భిక్షం బనంగ
పని యనఁగ జెల్లు పనిలేనితనము పేరు
పురదనుజభంగ! శేషాహి భూషితాంగ! ౨౫

వ్యవహారవర్గు

'అప్రయోజకుఁడు' నా 'నవివేకి' యన రెండు
పంకేతములు జెల్లు సజ్జనునకు,

'రండ'యన 'నపుంసకుం'డన నాఖ్యలై
యెసఁగుచుండును విజితేంద్రియునకు
'ఛాందసుం'డన 'వేదజడు'డన నామముల్
బఱఁగు సదాచారవర్తునకు
'స్నేహదూరుం'డన 'చెనటి'నా నభిధలై
క్రాలుచుండును సత్యశీలునకును

జరగు 'పిసినిగొ'ట్టనఁగ 'పిశాచి' యనఁగ
ద్రవ్యాశాలి కభిఖ్యలై ధరణియందు.
'తత్త్వవేత్తకు' గంజాయి దమ్మికాడ
నంగ నభిధేయమై యొప్పు నంగజారి. ౯౦

స్వదేశవర్ణ

ధనధాన్యము లన. శౌర్యం
బన ధైర్యమనఁగ విద్యయన విజ్ఞానం
బనఁజెల్లు భరతఖండం
బున గానఁగరాని వస్తువులపే క్ష్మభవా॥ ౯౧

వేసారక శుష్కోప
న్యానము నిడువాఁడు దేశనాయకుఁ డనఁగా
భాసిలు తచ్ఛోతల కగు
వాసవముఖవినుత దేశభక్తు లనంగఁ. ౯౨

౩ గోవర్ధనం అళహసింగచార్యులుగారు (1908)

వీరు ముందు పేర్కొనిన శ్రీమాన్ గోవర్ధనం వెంకట నరసింహాచార్యులవారి పుత్రులు. ప్రస్తుతము విభురాముపేటలో నున్నారు. - జ్ఞానవయోవృద్ధులైన వీరు నేటికిని కవితావ్యాసంగము చేయుచున్నారు. జనకులవలనే వీరును నిరాఘాట సంస్కృతాంధ్ర కవితాధురీణులు.

అనేక సందర్భాలలో వీరు చెప్పిన పద్యాలు గలవు. (అంత్య ప్రాసతో సీసపద్యములలో చెప్పిన భద్రగిరిరామశతకము 'వేణు గోపాలు మదిన్ భజింతు భవబంధములన్ గడద్రోలి యేలఁగన్' అనే మకుటము ఏకవృత్తము - ఏకప్రాస గలిగిన మరియొక శతకము చెర్వుపల్లివరలక్ష్మీ నారసింహ ప్రభో - అను మకుటమున నొప్పారు శతక మొకటియు - ఏకప్రాస - అన్నియును శార్దూలవృత్తములు గలిగి గుండాలాఖ్య పురీవరాధిపహరీధమ్యాద్రిపుశ్రీహరీ' మకుటమున నొక శతకమును గలవు - అన్నియును అముద్రితములు. వీనిలోని పద్యముల కొన్నిటిని నాకు ప్రాసి పంపిరి.)

సుప్రసిద్ధులైన సురవరం ప్రతాపరెడ్డిగారు 'గోలకొండ పత్రిక'ను ఆనాడు మారుమూలపల్లెలకు చేర్చి పాఠకలోక కృతజ్ఞతా పాత్రులైనారు. కవిపండితులు పద్యరూపకముగా ప్రశంసలు పంపుచుండిరి. అట్టిదే ఒకటి శ్రీమాన్ సింగరాచార్యులవారి రచన (గోలకొండకవుల సంచిక ౧౫౬ పుట 'గోలకొండ పత్రిక'అనుశీర్షికతో).

శ్రీయువతీమనోహర విశేషకృపాపరిలబ్ధభాగ్య - భో
గ్యాయుష్మండకీర్తివినయాదిగుణాకర సన్యసీ నై

పాయక సత్కవిప్రకర పద్యములందగ వెల్ల డింపుచుఁ
గేయచరిత్రవై వెలయు కేవల మొప్పఁగఁ బ్రతికేశ్వరీ. ౮౩

శారదనీరదాబ్జ విధుశారద ఫేనతుషారమల్లికా
శారద తారహీర ఘనసార పటీరమరాళకాశ మం
దారఫణీంద్రజాతులను దప్పక మించెను నీ యశంబహో
ధారుణి గోలకొండపురధామిని భామిని ప్రతికేశ్వరీ. ౮౪

రాజా వేంకటరామ రెడ్డి సుతవై రాజద్యశశ్శాలివై
తేజోరూప విభాసమానవతివై దివ్యప్రభారాశివై
భాజత్పండిత పద్యగద్య నికరోద్భావైక సంభావ్యవై
భూజానుల్ నుతియింప సుండు మిక నీభూమిస్థలిఁ ప్రతికా. ౮౫

సురవరాన్వయాబ్ధి సోమసమానుఁడౌ
శ్రీప్రతాపరెడ్డి శేఖరుండు
వర్ధిసేయ నీవు వేయు వత్సరములు
దనరు మమ్మ భవిని ధైర్యమతిని. ౮౬

ఈక్రింది పద్యాలు ఏసందర్భన చెప్పినారో! ఏమో?

పద్యా లుండెనట - 'జ్ఞాపకమున్నంతవరకు ఈ 3 పద్యాలను పంపు చున్నాను.- అని వ్రాసి పంపిరి.

దంటకులేని గుడ్డ, సతతంబును గట్టని పడ్డ, మోయరా
కుండని బుడ్డ,సూరిజనకోటి గణించని దొడ్డయత్తగా
రింటికి పోని బిడ్డవిభుధేశులకుఁ ఘటియించు దొడ్డ-మం
దంటిని పోనిగడ్డ వసుధామరు లెన్నుదురే దలంవఁగఁ ౮౩

పట్టుదొలంగు మండ, వెస పాకురుబట్టిన బండ, భర్తచే
బట్టని ముండ,మబ్బు నెడబాసిన యొండ, ప్రపూర్ణనీరముల్
పట్టని కుండ,యుద్ధమున బాఱదలంచిన రండ,మిత్రులే
పట్టునలేని యండ నగుబాటుకు కారణమౌ ధరాస్థలిన్. ౯౭

రాలని జొన్న, దుక్కిని సరాసరి దున్నని దున్న-చెల్లెలిన్
దోలని యన్న లుత్తములతో సరితూగెడి చిన్న, కోకిల
ల్వాలని మావి గున్న, విమలంబగు పువ్వులులేని పొన్న, దు
శ్శీలునకెన్న సద్గుణము జేర ద 'దెన్నటి' కెంత జెప్పినన్. ౯౮

శ్రీకృష్ణకరామృతమున 105వ శ్లోకమునకు వీరి తెనిగింపు

తలుపును ప్రేలుచే నిటుల తట్టెడి దెవ్వరు? యేను మాధవున్
చిలుకసవారిమంత్రి వొకో? చిత్రమె మాటలు చక్రి కమ్మరో!
కలికిరొ భూధరుండనన గల్గిన చిమ్మల రెండిచిల్వవో
చిలువ మదం బడంచితిని శ్రీపతిగుట్టుమొకోను నే హరిన్
బలె కపివన్నె శౌరి ప్రజభామిని కోడిన శౌరి బ్రోచుతన్. ౯౯

(అంగుళ్యా కః కవాటం ప్రహరతి?కుటిలే!...ఇత్యాది శ్లో
కము వలెనే పద్యము గూడ సంభాషణగా గలదు.)

భద్రాద్రి 'రామచంద్ర శతకము' నుండి —

నాకిల్బిషము లణ్వ నీకిస్తు దరఖాస్తు
పాలింపుమయ్య శుంభన్న మోస్తు
భానునందనుఁడు నిబ్బరమైన నీదోస్తు

పరఁగ నీపనులవ్ని బల్ దురుస్తు
ఇంద్రనందను గూలనేసితి వొకపుస్తు
నీకృపారసదృష్టి నాకు మస్తు
నీచదై తేయుల నిల్పి తౌరనిషస్తు
పైగప్పినది మంచి పట్టుదుస్తు

గీ॥ నిఖిలసురలెల్ల జేతురు నీకు గస్తు
మమ్మ్మి పోషింప నీకు సన్మంగళోస్తు
రాజరాజేంద్ర రిపుగజరాణ్మృగేంద్ర
రసికగుణసాంద్ర భద్రాద్రిరామచంద్ర. ౯౦

చండార్కేందు సమానచక్రధర భాస్వత్స్థూల సౌందర్యదో
ర్దండాఖండలవైరి మండల మహోద్దండాపహారక్రియా
ఖండాస్త్రావళి మండితాండజతురంగాభంద నీలాంగ శ్రీ
గుండాలాఖ్య పురీవరాధిపహారీ!రమ్యద్రిపుశ్రీహరీ. ౯౧

శ్రీలలనావిలోలు గుణశీలు విశాలకృపాలవాలు గో
పాలకజాలజీవపరిపాలు నిజాస్యకళావిధూత గో
పాలు మహేంద్రనీలు మధుపాలకసుయుతచాదుఫాలు గో
పాల పురీవరాంతరన్యపాలు మునీశ్వరఖేలు వేణుగో
పాలు మదిన్ భజింతు భవబంధములఁ విడద్రోలి యేలగఁ. ౯౨

ఆ జొన్నలగడ్డ హనుమంతరెడిగారు -

శ్రీ రెడ్డిగారు మిర్యాలగూడెంతాలూకా యాదగిరిపల్లె నివాసులు.సరసులు.స్వయంకృషితో పాండిత్యము నలవరచుకున్నారు.గోల

కొండకవుల సంచికానిర్మాణమున నాడు— నల్లగొండజిల్లా కవుల సమాచారము. ముఖ్యముగా చిఱుమఱ్ఱివారి విషయములను సురవరం వారి కందించిన శ్రీహనుమంతరెడ్డిగారు వయోవృద్ధులై స్వగ్రామమున సున్నారు. రచనల వివరములు తెలియవు. 'హరిజన దీనాలాపములు' అను శీర్షికన గోలకొండకవుల సంచిక(పుట౧౯౨) యందు గల వీరి పద్య మొక్కటి లభించినది. దీనులైన హరిజన గిరిజనుల గూర్చి—

పుట్టినప్పటినుండి వెట్టి చాకిరి సేయ
శారీరబలమెల్ల సమసిపోయె
కులకాంత పగలెల్ల కూలిజేసినగాని
యొక్కపూటకె తిండి చిక్కదాయె
కొడుకు కష్టించియు కొలువుచేసినగాని
కట్టుటకై గుడ్డకఱువు వచ్చె
ఋణదాత లెల్లరు ఋణముల రెట్టించి
యన్యాయముగ చేల నాచికొనిరి,

గీ॥ కటకటా జీవనము జేయ కష్టమయ్యె
నేవరికేనియు మామీద నెనఱు లేదు
బతుకుదెఱువును జూపియు భద్రముగను
దీనులగు మమ్ము బ్రోవవే దేవ!వరద! ౯౩

శ్రీరాఘవాచార్యులుగారు (జననము క్రీ.శ. 1909)

నల్లగొండ తాలూకా చందుపట్లలో నేటికిని కవితా వ్యాసంగములో నున్న ఆచార్యులవారు సంస్కృతాంధ్రభాషాపండితులు.

ప్రౌఢకవిత చెప్పవారు. ముందు పేర్కొనిన శ్రీమాన్ గోవర్ధనం వెంకట నరసింహాచార్యుల వారికి వీరు దౌహిత్రులు.

'పృషదద్రిరామశతకము అమకృతి గలదు. (నల్లగొండ రా॥ బండపాలెం పర్వతముపైనున్న సారంగాచల రామస్వామిని గూర్చి చెప్పిన చిత్రకవితాపూరిత కందపద్యశతకము(అము)వివిధ సందర్భాలలో పలువిషయములపై చెప్పిన పద్యముల తెలిసికొనుటకు ముందు కవిగారు తమనుగూర్చి తెల్పుకున్న పద్యమును చూతము.

చతురంబోధిపరీత భూవలయ రాజద్రాజసమ్రాజ పూ
జిత పాషాణపురీ సమీపగత భూభృన్మధ్యహేమాసన
స్థిత కారుణ్యపయోధి చంద్రతులిత శ్రీరామచంద్రప్రభూ
పతి కారుణ్య కటాక్షవీక్షణ వశప్రారబ్ధ గైర్వాణప్రా
కృత సాంద్రద్రవిడప్రకల్పన కథాశీలుండ శ్రీవేంకటా
ర్యతనూజుండ మహోగ్రవిగ్రహ జగత్రాసార్జితోన్మత్త-దు
ర్మత పాషండక బౌద్ధక ప్రకర చార్వాకాది దుర్వారగ
ర్వ తమస్సంచయ కుంభినీధర మహాద్వజ్రప్రతీకాశ సం
గతుడ నైజవిశాలకీర్తి పటలాక్రాంతాష్టది గ్భానభో
గ్గతుడన వైష్ణవపద్వితేయుఁడను విద్యద్రాఘవాచార్యుఁడన. ౯౪

ఇది వారి పరిచయపద్యము.

ఇక వీరిపద్యాలు—

రసికజనులు

సరసాత్ముల్ తగు చారుభాషణములన్ సంతోషముం జెందినన్
సరసుల్ చెప్పగ మోద మిద్ధరణి తత్సాదృశ్యము నైజపు

ప్పరసవ్యాప్తసదాలవాలమయి శుంభత్స్వర్ణకుంభోదకం
బరయ న్గోరదె సంతతంబును రసాలనోకహం బుర్వైపై. ౯౫

నల్లగొండ తా॥ 'కస్తాల' అనుగ్రామమును గూర్చి

పెంటకుప్పలబస్తి పెద్దలకును సుస్తి
పోరలు తగు జాస్తి బువ్వ నాస్తి
ల్కరించిన కుస్తి పట్టుటకును మస్తి
కలిగియుండుదురు నాస్తికులును జాస్తి
తప్పుసాతుములన్న దప్పరు జనులెన్న
నిక్కంబులనుకున్న నిండుసున్న
మాలికోత్వాలి సన్మార్గంబు లెడ్రోలి
గ్రాగుబోతుల జోలి తగులు మాలి

తిరుగుదురేగాని రూలింత యెరుగ పొందు
గ్రామమందున నుమతుల గానబందు
జారులకు సందు చోరుల గోలముందు
పొలతుకలదుందు కస్తాలపురమునందు ౯౬

ఒకమారు వీరు సూర్యాపేట తా॥ మునగాలకు వెళ్ళిరి.
అచ్చటి భోజనస్థితి యిట్లుండెనట.

గరళంబుం దిగ్మింగినా నని మహాగర్వంబుచే నున్న నీ
పరయంగా మునగాలసీమ ఫలితంబై పేరు జెన్నొందు - బం

దరు పొట్టీల ప్రసాదముం దినిన మీదఁ శ్రీధరాఖ్యుండ వీ
కరణిఁ మెక్కకపోతివేని బిరుదు ల్గాల్పం దగుఁ శంకరా! ౯౭

ఇదే తాలూకాలోని 'బోయినేపల్లి' గ్రామాన్నిగూర్చి

ప్రొక్కుదుబండిలేక బలుతొందర పైనము నల్లగొండ - నా
కక్కరచేత పోగలుగ నాడురవస్థ దలంచి చెప్పెదన్
మిక్కుటమైన గాలి మితిమీఱిన రేగడిబుర్దలోపలన్
జిక్కిన చీకు ముండ్లిరికి చిమ్మిన నెత్తురు గమ్మిపాదముల్
పొక్కల గొడ్కు బెట్టు కొనపుల్లలు పేరుకు లేక నూడుటల్
చిక్కుచికాకు లొంది తగజేరితి నీలగిరెట్లొరాత్రి పూ
రెక్కడలేని దోమ కరుపింతియె గాదు నివాతగేహమున్
పక్కకు ప్రాఁతగొంగడి దబక్కున పైబడు మంటి పెల్లులున్
యెక్కగలేని మెట్లు కడపెక్కిన లోపల కాలిపట్లు యీ
చక్కని రాత్రి బోఁగడిపి చయ్యన బోయినపల్లి చేరితిన్

ఆరయ బోయినేపలికి నత్తకుమారుని జేరఁ బోవ,చ
ల్లారిన కాఫి బోసె ముదమారఁగ గానిక వేడి కాఫియున్
గోరినదే దలంచ కిదిగో యదిగో యని యొక్క రాత్రి-ప
స్తారక నుండజేసె కపటోచిత దుర్విషయానురక్తుఁడై. ౯౮

కాక మేస్గలవారి కాయంబులును బండు
కోమటి ల్లొక్కటి గూడియుండు
కాకిమూఁకలకేక లేకాల మనకుండు
రాకపోకలవారి ఢాక మెండు

చల్లమ్మ్మ గొల్లలు నల్లగొండకు దండు
వెట్టినీటికి గుండె పీకు మండు
నాశించువారల కాసనంబులు మెండు
కలికిపిండుల జూడ కడుపు నిండు

తగిన పనిబాట వారికి తలఁపు గుండు
నెలత లందటి కెంచిన నెత్తిపుండు
కుక్క లొడలెల్ల గోకుడు గ్రక్కుచుండు
ప్రభువులకు సొమ్మ్మ బోయినేపలి పురమ్మ్మ. ౧౦౦

పెండ్లి యేడ్పులు

సంభావ నేదంచు సకల బ్రాహ్మణు లేడ్వ
తాంబూల మేదంచు తరుణు లేడ్వ
భాజాభజంత్రీలు బత్తెంబునకు నేడ్వ
పప్పకూటికి పెండ్లిబాపఁ డేడ్వ
రెండవ పెండ్లంచు పెండ్లికూతురు నేడ్వ
పోరి చిన్నది పెండ్లిపోరఁ డేడ్వ
వచ్చిన చుట్టాలు ఫలహారముల కేడ్వ
ముత్తైదు లందఱు బొట్టు కేడ్వ
చావుపెండ్లని డప్పు చాటువారలు నేడ్వ
బ్రతకు పిన్నును మోయ రజకు లేడ్వఁ

జేసె నీపెండ్లి దేవర శెట్టి రాముఁ
డార దిన వారముల కేము నరగినామ

టంచు దూషింప మొదలిడి రఘులజనులు
చావు పెండ్లొక్క సమమయ్యె జరుగునపుడు. ౧౦౧

తమ చేతికట్టి చోరగ్రస్తమైనపుడు

సమదగర్వోద్ధిష్ట శాత్రవదోర్దండ
కండూతిబోవఁ జక్కాడినావు
గహనసంబంధ భీకరజంతుసంహార
కారణంబయి కీర్తి గాంచినావు
కాలేందువర్గ దుష్కరవృత్తి దూలించి
జీవము ల్నిలిపి రక్షించినావు
మార్గమధ్యాన్వీత మహితకంటకజాల
మును జిమ్మి పాదముల్ బ్రోచినావు
నిరత మద్దేహరక్షణోన్నిద్ర భద్ర
మూర్తివని నమ్మి పరులచే ముట్టనీయ
నైతి, ననువీడి బోవ నీ కతిముదంబె
బెత్తమా కాదు పోవ నీ కుత్తమంబు. ౧౦౨

తెల్లగనుంటి నేనని మతి న్మితిలేని దురేచ్ఛ గల్గిన
న్నొల్లక దొంగపాలయి ప్రయోజన మేమి దలంచినావు నా
వల్ల మహాపదం బడితివా! పరహస్త మలంకరించుటల్
జెల్లునె, ధర్మమార్గ మెఁ, సుశీలమె, పాడియె, నీకు బెత్తమా. ౧౦౩

వలపలి చేత జిక్కయెడబాయఁగ లేక కృశించి పెక్కువం
తలబడి వెక్కసంబయి మనంబున ఘోరవిషాద బాధచే

దలఁపడి నీ కరస్థలము దాపుననుండ నటంచుఁ బోయి- చో
రుల చెలిమిఁ ఘటించు టిది రూఢిగుణంబఁ నీకు బెత్తమా! ౧౦౪

రివ్వున వంగుట ల్విడువలేచుట త్రిప్పఁగ నంతులేని - సౌ
సవ్వను శబ్ద భాషణముసల్పుట సర్వజనానుకూలమై
నవ్వఁగజేయు నీచరిత నవ్వసుధారసబిందుపాన - మిం
కెవ్విధి సంఘటించు పరకృత్తధురీణ గుణౌఘ బెత్తమా! ౧౦౫

శిరమున నీలవర్ణము కృశించిన పాండురదేహ-మన్యభీ
కర నయవంబు లంగమున గాంచిన నల్లనిరేఖలౌనె -నీ
పరమకృతఘ్నతం దలపవచ్చునె స్నేహ మొకింత లేదు-నీ
నిరుపమ రూఢి భావ మతి నీచముగా గణియింతు బెత్తమా! ౧౦౬

చేతికట్టవలె నే వీరు వ్రాసియుంచుకొనిన నిమంత్రణ మంత్ర
గ్రంథము గూడా ఒకమారు చోరహృతముకాగా - ఇట్లు బాధపడి
నాఁడు.

అఖిల రాజాధిరాజ స్థాన పండిత
ప్రతతిచే మన్ననల్ బడసినావు
కార్యమాటంకంబు గల్గనీక క్రియా
సామర్థ్యమును గూర్చ సాగినావు
స్వరయుక్తవేద భాస్వర సూక్త పౌరణి
కాదిమంత్రములచే నలరి నావు
వీక్షితక్షోణీ సురేశ్వరానంద - సం
ధానకర్త వటంచుఁ దనరివావు

దినదినంబును విత్తంబు దెచ్చినావు
కరమునకు వన్నెగల్గించి మురిసినావు
పొత్తమా నైజ గుణమును బోవ విడిచి
పరులచే జిక్కి గారింప పరమ సుఖమె. ౧౦౭

ఆ రమణీయ రూప లిఖితాతురపం క్తిని, గాఢసచ్ఛదా
గార మవశ్య పండిత సుఖప్రద సుందర శబ్ద గుంభనం
బారభట ప్రకర్ష మహిమాతిశయం బను రూపలబ్ధి మే
ధా రచనానుకూల సవిధాయక సాధు తదర్థబోధ నా
ధారము గల్గి మాయమయె తద్దినమంత్రపు పొత్త మయ్యయో ౧౦౮

కల్వకుర్తి తాలుకాలోగల జాజాల అనేగ్రామాన్ని గూర్చి :-

జాజాల శమి వృతుపుఁ
బూజకు నే బోవ నొక్క మూర్తములోనఁ
దేజంబు గల్గు పెన్నిలు
రాజితముగ మాయ మాయె రయమున నరయున్. ౧౦౯

ముండల పెత్తపంబులచేత వర్ధిల్లు
మగవారి మాటన్న మదికి పొల్లు
మాయా ప్రసంగావ మానంబులకు నిల్లు
పండిత వరులకు గుండెరుఘుల్లు.

చూడగోరిన వారి సుకృతంబులును డుల్లు
నురుమైథునంబుల నుప్పతిల్లు

విసుకులేక చరించు విటులకు పెండ్లిల్లు
కవితార్థులకు నరికాలి ముల్లు

మందభాగ్యుల కాయూరు మందసమ్మ్రి
మంచి నీటికి కుమ్మ్రి దుర్మదుల కిమ్మ్రి
దొంగలకు సొమ్మ్రి నిత్యమే దోరణమ్మ్రి
బుధుల తలదిమ్మ్రి జాజాలపురవరమ్మ్రి. ౧౧౦

ఈ గ్రామంలో ఒక శాతోదరి:-

పతిచే కాపురము౯ ఘటించు సుతు లేపట్లం జనించంగ లే
కతి మోదంబున దేవగ న్గవయ కన్యల్ బుట్టగా వీడి - దు
ర్మతి జామాతృ సుఖానుషంగమును గోర౯ పుత్రసంతాన సం
గతి హీనంబయి దుష్కృతాంబునిధి మగ్నంబయ్యె
శాతోదరీ॥ ౧౧౧

జగ్గయ్యపేట (కృష్ణాజిల్లా) యందు బ్రహ్మానందమను నతడు
ఫుట్‌బాల్ ఆటలో పడిన పాట్లు ;-

పురమందు౯ సవయస్క-బాలకులచే ఫుడ్బాల్విలాసంబునన్
జరియింపం పగతుల్ తటింగనియు రోషంబూని తత్కంధరో
పరిభాగంబున ముష్టిఘాతముల నొవ్వం జేయ నా రాత్రి పూ
టరిగెన్ గుట్టపుబండి వేసుకొని బ్రహ్మానంద మాస్పత్రికిన్. ౧౧౨

వనభోజనమును గూర్చి:-

వనవాసంబని బోయి పోయి విపిన ప్రాంతంబులందుండి తె
ల్యని మూర్ఖంబున జంతు సంహరణ హేలాపాన మిత్యాది, కా

ర్య నిబంధత్వమునఁ బరంగి తుదకుగ్రస్మార్తిచే దేహ-మ
ర్దన గావించుక నిల్లు చేరుమరు సంధ్యావేళ మర్త్యాధముల్ ౧౧౩

నల్లగొండ తా॥ ఇటుకుడుపాడను గ్రామమున స్వామివారి
యుత్సవమునకు యాజ్ఞీకము నిమిత్తమై వెళ్ళి కవిగారు జ్వరార్తు
లై నారు, ఆ జ్వరాన్ని - ఆ యుత్సవమును గూర్చి ;-

జ్వరమా నన్నిపు డాదరంబునను బిల్వంబించి యాజ్ఞీకమున్
గరుపం జెప్పిరి జేయకున్న పదుగు ర్నానావిధం బందు రీ
తఱి గాకున్నను పైక మీయరు సుమీ దర్పంబు బోనాడి నా
మరుగు న్వీడి యధాస్థలంబునకు బొమ్మా దేహపైశాచమా. ౧౧౪

స్వామివారి యుత్సవము -

ప్రతిసేవకును తంతువాయుల పోట్లాట
కూడంచు రజకుల గులుకు లాట
పరభీకరము లేక పాలించు ప్రభుకోట
దిన దినంబును దిండి దేవులాట
కాన్క బెట్టరు సేవ గాంచిన జనకూట
మిత ధూమ్ర పరీత యజ్ఞ కూట
మటు లిటు సంధిచ్చు పటువార్ల బలుమాట
లొరుగు డురర్చకు లొక్క చోట

నిట్టు లవభృథ స్నానంబు లేటినీట
భోగమని వత్తు రూరుజుల్ పూటపూట
పరగ నీరీతి యిటుకుడుపాటి వెంక
టాచలస్వామి యుత్సవం బహారహంబు. ౧౧౫

ఖమ్మం తాలూకా 'నెలకొండపల్లి దేవతోత్సవము గూర్చి'

నిత్యనై వేద్యంబు నిర్జేజకుల చూపు
కాపరి పూజారి రేపు మాపు
తిండికై కొలువున్న దేబె బాపఁడు దాపు
గుడిచుట్టు నీఁదుల గుంపు మోపు
చైరుమెఁ దేవస్వ మారగించుట దోపు
భక్తి హీనంబైన ప్రజల కోపు
పూర్వార్చక త్రయంబును బాపిరీ పాపు
లన యంబు పంకజీవనమె తీపు

శబ్ద విభజనరహిత ద్విజన్మచయము
వస్త్ర మన్నంబు గతిలేని వైష్ణవార్చ
కుండు మొదలాయె గానేల కొండపల్లి
వేంకటేశాల యోత్సవ విధిశమించె. ౧౧౬

మిర్యాలగూడెములోగల- వేంకటప్పయ్యగారి స్థితి:—

కమనానభీష్ట సతీప్రదానమని సంకల్పించి మిర్యాల గూ
డెము నప్పయ్యొక మెల్లె కన్కలువ కంటిఁ దెచ్చి వైవాహిక
క్రముఁడైనఁ సతియూవనంబు గని ధీరత్వంబునం బార సం
గమలోలాయత చిత్త యయ్యె విటశంకాతంక రూపాంకయై. ౪౧౭

మొదట పెండిలియైన ముద్దియ గతియించె
రెండవ మగువగ్గి మండి బోయె
నదిగాక మూడవ దర్క- వివాహంబు
వెలయాలు నాల్గవపెండ్లి కన్నె

యది సీని మావాని కంటాలిపై బోవ
చాకలిదాని నే సారి గొంటి
నది గల్గు సర్వస్వ మపహరించి గమించ
గని మూడువేల కొక్కతిని దెచ్చు
తరి దారి నాకనొడుడ్డు దాకి గొంపోయిన
తిరిగి వేరొక దాని దెచ్చినాడ

చివర కిదిపైన సుఖయింపఁజేయు నన్న
విటజనాభీష్ట సంధానవిధి విధాన
విహిత పేశల హృదయారవింద యగుట
బ్రతుకుపై రోసి జీవచ్ఛవంబ నైతి
పతితపురుషుండ వేంకటప్పాభిధుండ, ౧౧౮

కరణ కాంత ;-

బలితంపు గబ్బిగుబ్బల సందు సొవర్ణ
భూషణంబులు దాయపోల్కఁ దెల్పి
రంగులీనెడు చీరకొంగు వెన్కకు ముందు
చింగులు దిగజారి చిందులాడ
వక్షోజ యుగభార వహనకృశీభూత
మై నటించెటి సన్న కౌను వడక
నిబ్బరంపిసుక దిన్నెలజూచి హసియించి
వెఱపుగల్గఁ గజేయు పిఱుఁదు లొప్ప

విటుల దెసఁజూచి మోహిపై విట్టి వీగి
నీటిబిందెను భుజముపై నిలిపి - మంద

గమనమున వచ్చె బావికిఁ గరణకాంత
లాలిత స్తనజితకుంభ లచ్చమాంబ. ౧౦౯

సాతాని పిల్ల :-

కన్నుగవలింపు పాలిండ్లు గన్నసొంపు
ప్రాయమున బాలబంధ సంపదకు లోల
సకియఁ గన రెండు కౌఁగలింతకు పసందు
నుల్ల మింపొందు సాతాని పిల్లపొందు. ౧౧౦

వీరి స్వగ్రామమైన చందుపట్లకు సమీపమునగల గూడెము నందలి యొక రెడ్డికుటుంబమువారు- వారి తండ్రి యంత్యక్రియలకు వీరిచే మంత్రము చెప్పించుకొని- చివఱకు దక్షిణ నీయక బాధించిరట- ఆ సందర్భమున -

కంచరకుంట్ల వంశమునఁ గాటకులై జనియించి నిక్కమౌ
పంచములుం దలంప, కులపాంసుఁడు సోమఁడు, పెద్దలందుఁ గో
పించి విదూషణల్ సలుపు వేంకటరామఁడు, భీకరాకృతిఁ
కంచరగాడ్డి రూపమగు కంఠము గల్గిన చందిగాఁడు, ర
ప్పించినరాని గోపఁడు, కృపీట రుహేతుఁడు రామిగాఁడు,- వీ
రంచితమైన తండ్రి దివసాంతరమందున ద్వాదశాహ్ని - వీ
రించుక భక్తిహీనులయి హీనమతిం దగ బ్రాహ్మణావళిఁ
వంచనజేసి తిట్టుటకు బాల్పడి, రింతయె గాదు బియ్య మొ
క్కించుక లేవు పప్పు గన మే విధి యాజ్యము కూరగాయ లే
వంచుకు రావు. దక్షిణ దురాత్ములు యెన్మిది సైసలిచ్చి రీ
కించి దసహ్యబుద్ధిఁ దిలకించిరి బఁదుగులెల్ల నోటిలో

నుంచిరి, తమ్మివారలు ప్రయోజనవేళ శరాభి మాన మే
మెంచని నీచమానవులు - కృత్రిమరూపులు మాయవాద - ధు
ర్వంచకు లీ ధరిత్రిని కిరాతక గూడెపు కర్ష కాధముల్. ౧౨౧

నల్లగొండ తాలూకా ఎఱుసానిగూడెమున దాశరథి కృష్ణమా
చార్యు లుండేవారు, వివిధ స్థలాలలో వారు చేసిన చౌర్యములు-వాని
దండుగలు.

కాల మదెంతో మారె చిరకాల సమాగత బంధురీతి- కం
గాలి యొనర్చి తాను నిజగౌరవము విడనాడ రోసి -వ
ల్లాలలో దొంగిలించె పదరడులు రాఘవు డాత్మ చింతిల
శీలము వీడి దాశరథి కృష్ణగురుండు మలిమ్లుచాకృతిన్. ౧౨౨

గౌరవరంబునంగల వఝులస్వామి
యింట గోధుమ గుండ్ల తంటఁ బాపి,
యడ్లూరు తిరుమలాభ్యా వనీశుని చేతి
యుంగరంబు హరించి రంగు జూపి,
శ్రీ పెరుంబూదూరు శ్రీరాఘవార్యుల
చెప్పులుగ్రహియించి తప్పబోయి.
యోగోడు నొరవారికున్న పోంచి దీసి
దానిక్రిందికి భూమి దండు గిచ్చి,
చిల్ల రెన్నెన్నో వస్తువు లుల్ల మలర
తస్కరోద్యమవృత్తి చేదనిసినాను,
దాశరథివంశ పల్వలస్తబ్ధరోమ
సన్నిభుండను కృష్ణమాచార్య ఘనుఁడ, ౧౨౩

సర్ప దష్టబాధ:-

కవిగారు 1934 సంవత్సరమున- స్వగృహమందు ఒకనాడు క్రూరవిషసర్పముచే కఱువబడినవారై- అనేకా నేక మంత్ర తంత్రౌ షధీ చికిత్సలచే సుమారు 3 సంవత్సరాలు బాధపడినారు. సర్పబాధ, చికిత్సలు మొదలగు వానిని - హృదయ విదారకముగా వివరించున వీ పద్యాలు.

పరగ భావసమాబ్ద మాశ్వయుజ మాసశ్వేత పక్షాదియం
దరవిందారి సుతాఖ్యవారము ద్వితీయాపైని యామత్రయాం
తరమందున్ పచనాలయంబు జన తన్మధ్యంబున క్రూరభీ
కరకాకోదర ఘాతమబ్బె భగవత్కారుణ్య హీనంబునన్, ౧౨౪

అటులారాతిరి మంత్ర తంత్రముల బాగై - తెల్లవారన్ - మహో
త్కటమై పిక్కమొదల్వ దాంతమున కందన్ లెస్సగా వాచి- సం
కటమై పోటులు మంట తీపు లవి గల్గ వైద్యులుం జూచి- మే
మెటులైన దగు ప్రశ్న బూనుదుము మిమ్మేలాగు బాధించక.౧౨౫

అని చనినారు వారు సమయానకు నెవ్వరు లేక చింతిల
వినయము మీఱ మేడవర వేంకటరామయ వచ్చి చెప్పె- వా
పును హరియింపచేయు మునుపుచ్చ పలాశము నుప్పు పస్పు - దం
చినదగముద్దవేసి కడు శీఘ్రమె పిక్కమొదల్వదాంతము
గనుపడకుండ గట్టుమనె - గట్టితి మాదినమంత వెళ్లినన. ౧౨౬

ప్రొద్దున కట్టు విప్ప పదపూర్తిగ నల్లని పొక్కుగల్గి- మం
దద్దుటలేక యెట్లు నయమౌ నని చింతల మామిడేలలో

కద్దొక మాలఁడీ విసఁపుఁగాటులు మాన్పునటంచు దెల్య- మా
వద్దికి చేరదీసి సముపస్థితిఁ దెల్పితి మీ యుసంతముఁ. ౧౨౭

అతడీ వాక్కుల నాలకించి వినుఁడయ్యా! బాగుగా జేతు- మీ
సుతు పాదం బని ప్రొక్కి యాకులలముల్ చూర్ణంబులుం దెచ్చి- పై
ని తగం ద్రైలము సేకరించుమని పూర్కిం దెల్పి యత్యంత మీ
గతిగఁ బోవుచు వచ్చుచుండెఁ దనస్వగ్రామంబు సేయుంబవల్. ౧౨౮

పదినంఖులుఁ జరుగ పౌరులు[1] భానుపురంబు పోయినఁ
కుదురు నటంచు దెల్పి రటుకొందఱు బోయినకాలు గొట్టి వే
యురురని, కొందటిక్కడనె యుండుడి మాలఁడు బాగుసేయు- నెం
తది యని లోకు లంత దరిదాపు లభించని పల్కి లాడఁగఁ. ౧౨౯

పరిపరిరీతి పౌరజనవాక్య పరంపర భీతిఁగొల్పఁ దు
స్తరతరబాధసల్ప- విధి దాటఁగలేక దురంత వేదనా
భరిత హృదంతరుండనయి ప్రస్తుత మబ్బురపోటు మంటలే
తరహా శమించు నంచు పరితాపకరంబుగ నుండు నప్పుడున్ ౧౩౦

మాలఁడు బెట్టు మందులకు మానక గాయము రోజురోజుకుఁ
ద్రవేలెడు రెండు ద్రవేళ్లు తిగద్రవేలెడు బెత్తెడు జానెడంతపై
గ్రాలుచు చీముగారుచు పలంబును గాయుచు పచ్చగఁ నరాలో
దేలుచు పోటు లెక్కుచు నతిప్రబలం బగు మంట లబ్బఁగఁ. ౧౩౧

అన్నముచేత చీము బలమయ్యెను, గోధుమరొట్టె పాలచే
నున్న శమించునన్న పదియుందగ నొక్కదినంబు దింటి- నెం

---

1 భానుపురం = సూర్యాపేట.

తన్నయమింతలేక నిలుదాటిన భాగగునేమొ యంచు- చిం
తన్నగరాజ దంష్ట్రి విషతత్వమహత్వము నెన్నుచుండఁగఁ, ౧౩౩

గౌరవ్యుఁ డాప్త మిత్రుఁ డ
పారముదంబునను గుండ్లపల్ల్యన్వయ సీ
తారామరావు జూచి-ను
తారము గన్నల్ల గొండఁ దప్పకఁ జనుఁడీ. ౧౩౪

నీలగిరి స్వసించుండి వినీత సమేతులు డాక్టరుల్ చికి
త్సాలయమందు పన్నగ విషార్తి హరించు సమస్త ద్రావకాల్
చాలుగ నిత్తు రేయెడ విచారము నొందక రెండు కచ్చడాల్
కైలగు వెంటజన్ వృషభకాండ భటత్రయ యుక్తమిచ్చెదఁ ౧౩౫

అని మమ్మిట్టుల నల్లగొండకును బంపాయత్తుడైన న్నిశీ
థిని వర్షంబున పైత్యుఁ డెవ్వఁడొకొ భీతింగల్గు రక్తాన్న పిం
డనిధానంబును పన్నుముద్దయును బెట్టఁ ద్వారముం దీసి వ
ర్తన గన్నంతనె భీతి విస్మయ పరీత భ్రాంత చిత్తంబునన్.

తల్లడఁబడ నిల్లంతయుఁ
చెల్లుగ రోదనము నిండ పెద్దల గుండెల్
ఝల్లుమన గిల్లుమనకను
వెల్లవలె న్నీలగిరికి వేయివిధములన్ ౧౩౬

అని దలఁచుచు వస్తువులె
ల ను సమకూర్చియును మూటలం గట్టిరి - చా

వును గోరి పయనమైతిమి
కనుజనములు దుఃఖమంద'గా విధిలేకన్. ౧౨౮

ఉదయాత్పూర్వము రెండు కచ్చడము లత్యుద్యద్ఘట ద్వంద్వముల్
ముద మెప్పం దగ నింటి ముంగిటకు రా, ముమ్మూరు దుర్వర్తనం
బెదలో నిల్పి ప్రయాణమైతి మసురఘ్నేచ్ఛా సమాలోలతన్.
మరిరాఘ్నీ జనకాత్మపుత్ర విహితాంబా వస్తుసామగ్రిచేన్ ౧౨౯

నీలగిరిచేరి కైవర్త గృహములోన
రాత్రి నివసించి-తెల్లవార'గనె లేచి
వైద్యశాలకు వెళ్లి తద్విధి విధాన
సరణి వినిపించ డాక్ట రాశ్చర్య చకిత
చేతనుండయి, నిను బాగుజేతు నన్న
ప్రాణములు వచ్చె, చిత్త ముల్లాస మిచ్చె. ౧౩౦

శేవగ లెల్ల రోగుల గలీజునకు న్సహియించి - తిండికిన్
భావము రోసి కాలుమడి బైటికి సిగును బోవనాడి- ని
ద్రావిధి బాసి స్నానము యదార్థము వెళ్ల'గ బుచ్చి- వాసనల్
ద్రావ'గ గాటులంది, ప్రబలంబగు పోటులకాలు మాన్పకై
దేవునివేడి ప్రాప్తికి విధేయు'డనై యిలు వీడి- నీచ చ
ర్యావశతం దపించి మలినాంబర లబ్ధు'డనై కృశించి సౌ
ఖ్యావళి దీసివేసి, హితులన్నను జూడక వైద్యశాలయం
దీ విధి కాలముం గడి పితించుక నాగ్రహచారపాటుచే ౧౩౧

చలికాలం బది పూర్తి నొప్పి శమియించ న్మూడు సంవత్సరం
బులు వర్జించితి స్తూపతక్రములు - చీము న్గూర్చు-వస్తువ్రజం

బులు, నానావిధశాక పాకనిచయంబుల్-కాలునొ ప్పింతకుఁ
బలముం దీసెను-మచ్చ మానదిక యావజ్జీవ పర్యంతమున్. ౧౩౨

చికిత్స నిమిత్తము వైద్యశాల యందున్న సమయమున
అచ్చటి డాక్టర్లగూర్చి వారిసేవనుగూర్చి వ్రాసిన
పద్యాలు ;

శ్రీరుచిరంబు సాధుగుణశీలము నుత్తమవర్త నం-బు మే
ధారతి సర్వభూత హిత తత్పర బుద్ధియు దీనరక్షణా-
ధారము శాంతరూపము యథార్థ చికిత్స రుజాపహం-బు-వి
స్తార మనోవికాసము విశాల యశోవిశదంబు డాక్టరీ
సారకళా సమాన పరసాధన విద్య దలంచ లేదిలన్, ౧౩౩

సారపుటెంచి బీయసును చాల పఠించినవారు-రోగసం
హార మొనర్చి నిత్యము పరార్థము కైతను వమ్మి కష్టకూ
పారము నోర్వ జాలి కడుపారము దంబున జీవకోటి- స
త్కారము జేయ నెప్పుడరు దార సహింతురె గాదు. డాక్టరీ
సారకళా సమాన పర సాధన విద్యదలంచ లే దిలఁ. ౧౩౪

వారక తల్లిదండ్రు లెడ బాసి దినంబున కేగ శైశవ
స్ఫూరితి నుండి శక్తు లెటు బోలక వేదన సుప్తి చేసిరా
ధారముచే కృశించెటి జనార్భక రక్షణ సేయు- డాక్టరీ
సారకళా సమానపర సాధన విద్య దలంచ లే దిలఁ. ౧౩౫

సారస గర్భ నంశమున సంజనితుండగు రాజమూర్తి - యీ
భారతదేశ పౌరజన పాటవ రోగవిపాటన క్షమా

ధీకత హాస్య చారుతర ధార్మిక విద్యం బఠింపం జేయం ద
త్సారము సంగ్రహించి సుకృతంబు నకై తల వంచి యుత్తమో
దారులు దేశ సంస్కరణ దప్పక జేయ గడంగు డాక్టరీ
సారకళా సమాన పరసాధన విద్య దలంచలే దిలన్. ౧౩౬

కోరని రోగ మబ్బిన నకుంఠితలీల సహించి హస్తప
కేరుహసాధనంబున చికిత్సలం జేసి- దురంత బాధం బో
కారుచు నంతకాలము సుఖంబుగం బోషణ జేయు డాక్టరీ
సారకళా సమాన పరసాధన విద్యదలంచ లే దిలన్. ౧౩౭

తోరపు గర్భవేదనల దూగిన పిండములుం దపించ- ను
ద్ధార ముజేయ సృష్టిపరతత్వ విరుద్ధము జర్పనీక సా
కార మనల్ప కల్పనల గల్గగ జేసి తరింపు డాక్టరీ
సారకళా సమాన పరసాధన విద్య దలంచలే దిలన్. ౧౩౮

వీరి స్వగ్రామమున గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ
ప్రాంత భూమిని గ్రామ దేశముఖ్ స్వాధీనపరచుకొని ఆలయ
పూజారు లైన వీరిని చాలా బాధించిరి. కోర్టుల వరకీ వ్యవహారము
నడచినది. ఆ సందర్భముగా చెప్పిన పద్యాలు, (మొత్తము లభింప
లేదు.)

ఉరగ ధవుండు ప్రజ్ఞ గల యుత్తముం డంచు వచింప రెండు వే
ల్గరుసగు నాల్కలుండిన నొకప్పుడు గొప్పని బొంక లేం డహో
నరుండగు చందుపట్ల నరనాథుండు నర్సని ప్రజ్ఞ యెట్టిదో!
గురు తగు నొక్కనాల్క పది కోటులు బొంకును బ్రత్యహం బిలన్ ౧౩౯

బ్రాహ్మణి కొట్టించి భట్టు మూర్తుల పొలం
బును దున్ని వైష్ణవు భూమి మల్పి
దేవుని కంపౌండు లో వేపల ను గొట్టి
యిల్లు గట్టించి ఆాయెల్లఁ బెట్టి
పశువుల కొట్ట మేర్పరచి రాతిరి వేళ
గుడిలోని గొబ్బిల గుంపుఁ జేర్చి
బొక్కెండ్లు తొండాలు కుక్క మంచంబులు
బ్రాళ్లు తగుళ్లు బేరళ్లు గడ్డి
మోట మోకులు చెత్త ముద్ద పిడుకల మంట
జీత గాండ్లిడు పాని చెప్ప జోళ్లు
ప్రాఁత చాపల చింపు లీతనారయు, తాటి
మట్టలు, నెత్తిపై మట్టి పోయు
పాడు గంపలు, మూలబడి యున్న నాగళ్ళ
మొద్దు తుంటలు గూర్చి మూర్ఖమునను

పానుగం ట్యున్వయాంభోధి బాడ బాగ్ని
పరమలోభుండు సజ్జనబాధకరుఁడు
సంతతాసూయగుణగణ సంయుతుండు
అప్రమోదుండు నారసింహ ప్రభుండు ౧౪౦

కాకట్ల న్నెలకొల్పి దేశముఖు సీతారామచంద్రాలయ
ప్రాకారాంతర భూమి నాదె యని ఖజ్జాచేసి మమ్మెంత హా
హాకారంబుగ నేడిపించ భగవంతా యంచు తీర్మానమె
ట్లో కావాలని యర్జి యిచ్చితిమి మీరు గ్గాంచుడీ తద్విధిన్, ౧౪౧

మహిమం బెంతయు గల్గువారలు వి. రామారావుగార౯ స్పెషల్
తహశీల్దారు ప్రదేశముం గనియు ఫొర౯ దానపత్రంబున౯
మొహరుల్ జూచి బయాన దీసికొని దానుం జేసె తీర్మానము౯
సహిపూజారికి హక్కు దేశముఖు ఖజ్జా లేదటంచు న్వీధిన్. ౧౪౨

ఆ తీర్మాన మబద్ధమంచుఁ గొని జిల్లాఫీసులో నమ్మరా
ఫాతెల్లంబుగ జేయఁబూనిన వకీల్వాదాతివాదంబునన్
మా తిప్పల్ భగవంతుఁడే యెఱుఁగు నామంజూ ర్మ్మాఫాయనీ
లోతుల్గన్న మహానుభావుఁడగు తాలూక్దారు ప్రాసె౯ దుదిక౯, ౧౪౩

కాఫి గాదయ్యె చేయుము రాఫయంచు
వాదహీనుఁడునౌ న్యాయవాది నొకని
గాంచి నియమించి తన వైపు లంచ మొసఁగి
తీర్పు గావించు కొనియె బుద్ధిని మరల్చి. ౧౪౪

క్రీ. శ 1955సం. నల్లగొండజిల్లాలోని భూముల హోల్డింగు జరిగినది.
అప్పుడు పట్వారీలు (జమాబందీలో) పడిన వాధలు -

శ్రీ నీలగిరిని హెల్డింగ్ లెక్కలుప్రాయ
నధికార వర్గ మత్యాదరమున
పట్వారి వర్గమేర్పరచి సాంబువు లన్న
మును సొరకాయ పప్పును ఘృతంబు
చుక్కకూరయు, చారు, చిక్కని మజ్జిగ
నిడ, సర్దివాతంబు నొడలు దిరుగు
టయు కండ్లమంట లా పయి తుమ్ములుం దగ్గు

జలుబును వణుకు నిస్సత్తువయును
పగలంతయు | వాసి బడలిక వదిలింప
బలుపాట్లచే నింటి పయనమగుట

పేగు పేరున గూర్చుండబెట్టి | వ్రాయు
మన్న ఫలితంబు లీక్రమం బెన్నతరమె
మమ్మ. లిఖితక్రమమ్ము కష్టమ్మెఱుంగు
దారిగలవారు తహశీలుదారుగారు. ౧౪౫

పిల్లల గతియేమి టిల్లాలు గతియేమి
సంసారగతియేమి సవిధ మాకు,
మీ రొసంగిన సేక్కలు దారి బత్తెంబయ్యె
నివసించి తిన్న తిండికి ఋణంబు
మించె, వ్రాతకు తలల్ వంచి నిద్రను గాచి
చంద్రపురుగులబాడి సలిపి. సుఖము
వీడి యున్నను గాని వీసమంతయు దయా
భావంబు జూప రెప్పాటనైన
తుదకు తాలూక గోష్వారతో ముగింపు
జరుగు, నిండ్లకు పోవ 'బత్తరఫు' లేక
తగిన జరిమాన గనమెుహత్తలు నటంచు
బాధపెట్టుట నరజన్మ గాద మాది. ౧౪౬

ఇదే సందర్భమున హోల్డింగ్ రిజిస్టర్‌ను గూర్చి :—బట్టను నేయుటకు అవసరమగు పరికరాలు - హోల్డింగ్ రిజిస్టర్ సిద్ధము చేయుట కవసర

మగు వస్తువులను. అభేద ప్రతిపత్తితో సామ్యాన్ని నిరూపించుచు
చెప్పిన పద్యము,

శ్రీ నీలగిరిని హోల్డింగ్ రిజిస్టరక్
వస్త్రంబు నేయఁగా వలసి యున్న
పరికరంబుల గూర్చి పద్య మల్లెద సర్వ
విద్వన్మణీ బృంద వినుతి గాగ
సరి 'మగ్గమెన్న' 'భాస్రాపహళి' 'పర్కు-
షీటు' పోగును గూర్పచేయు 'నూలు
పెట్టి' సందుక, నున్పబెట్టు 'రబ్బరు' కుంచె
నల్లెట్లు పెన్సిలు నాడె, లాసు
పుల్లసూదియు కమ్మి పూల్వేయు నాడెలు
పెన్సిళ్ళు, టోచను వేయుమేకు
కమ్మియంచుల కడ్డగలుగు రంగులు పచ్చ
నల్లెట్లు చాటలు చిల్లదుగ్గు
గోయుక త్తెర, క త్తి, నేయు మగ్గము నుంచి
వస్త్రంబు దింపు గోష్వార వేరు,
పల్లెలకుం జని యెల్లర కమ్ముట
మల్టిపూల్ హోల్డింగ్ మమత, కడుపు

కూలి పట్వారి వర్గంబు గూడిచేయఁ
బవలు కష్టించి చేనేత పరి ధ విల్ల
సమ్మతి ప్రభుత్వ సహకార సరణికందఁ
జేయఁ గలిగితిమా పునర్జీవితేచ్ఛ". ౧౪౬

ఈ జమాబందీ సందర్భము (20-6-1955)లోనే నాటి చందు పట్ల పట్వారీ శ్రీ ఓరవోలు రాఘవరెడ్డి. నల్లగొండ తా॥తహశీల్దార్ గార్ల కోరికపై చెప్పిన నల్లగొండ తాలూకాలోని 210 గ్రామాల-సీసమాలిక-

శ్రీకురంగధరాగ్ర సీతామనోహర
కారుణ్య వీక్షణ కలిగి, నల్ల
గొండ తాలూకాను గూడిన రెండు వం
దలపది గ్రామముల్ దనర నెంచి
సీసమాలిక గూర్చి చెప్పెద శ్రీ పెరుం
బూదూరు రాఘవ బుధవరుండ
సకలజన స్వాంత నంతోషముగ నెన్న
వలయు, గోరెంకలపల్లి రామ
చంద్రాపురంబు, కృష్ణాపురంబును, పాత
కొండవరంబును. గుండ్లపల్లి,
కసలాపురము, చెఱ్ఱుఘట్టు, మాం. డ్రప్పాజి
పేట, బొప్పారంబు, తాటికల్లు,
కొప్పోలు, యిప్పలగూడె, ముప్పలపాడు
నెమ్మాని; యీడులూరమ్మ గూడె,
మవురెంటి, తెట్టెకుంట, న్నపర్తియు, నడ్వి
బొల్లవరంబును, పుట్టవారి
దోమలపల్లియు, దొనకల్లు, కల్వల
పల్లి, మంగినెపల్లి, పర్వతగిరి
బోయినేపలి, రసూల్పురము, ఖుదావంతు

పురము. కేతేపల్లి, బుద్ధవరము,
శాలిగౌరవరంబు. జనగామ, సర్వేలు.
షాబ్దులాపురమును, షాహాపల్లి,
రాజుపేటయు, కేసరాజుపల్లిను పాము-
లిండ్లూరు, దుగినెల్లి, తొండ్లవాయి,
మాధాయ యడవల్లి, మామిడేలకలాను
మాధవరంబును మద్దివారి
దోమలపలి, తుంగతూర్తి, కాకులకొండ
వరము, కల్మెర. సూరవరము, సర్వ-
వరము. షా: లీలింగవట్ను, మిస్మాయిల
పల్లి. పందినెపల్లి పరడ, పోతు
నేని పల్లియు, చందినేపల్లి, మండలా
పుర, మక్కినేపల్లి, బోడలింగ
పర్తి, పిట్టముపల్లి, బ్రాహ్మణవెల్లెంల,
తిమ్మాపురంబును, తిరుమలగిరి,
చెట్ల చెన్నవరంబు, చిన్నమాధవరంబు,
నోములాకారంబు, నూలగడ్డ,
కొత్తపల్లియు, మట్టిగూడెంబు, నెఅసాని
గూడెంబు. గుడివాడ, గుజ్జ.నల్ల-
కొండ, కట్టంగూరు, గురుజాల, యిట్కుడు
పాడు, సింగారంబు, పానుగల్లు,
తిప్పర్తి, కడపర్తి. యిప్పర్తి, కురుమర్తి
వంగమర్త్యడ్గూరు, వట్టిమర్తి,
నకిరెక. ల్మునుకుంట్ల, నక్కలపల్లి, - య

ల్లారెడ్డి గూడెంబు, రాచకొండ,
కంచినేపలి, నారుకటుపల్లి, చందము
పల్లి, మంగలపల్లి. పాలె మన్న
రెడ్డిగూడెంబు, చెల్లేడు, చౌడముపల్లి,
చిట్యాల, వెలికట్ట, చిత్తలూరు
వద్దిపాముల, నెల్లిబండనిసెట్టు, దు
ప్పలప ల్లి,యక్కినేపల్లివారి
లింగపట్నంబు, బొల్లేపల్లి, రతిపల్లి,
జముషానుప్పాయు, చందుపట్ల,
బండపాలెము, కొర్లపాడు, మర్రూరు, మ
ల్లారంబు, పెర్కకొండార, మెన్న
గొల్లగూడెము. దోరెపల్లియు. వల్లభా
పురము.ను కోతులాపురము, గడ్డి—
మలాక్కపురంబు, పామవగుండ్ల - గడ్డము
వా రెడవల్లి, బంగారుగడ్డ,
పఱగ నాయిటిపాము. లటయ దండెంప ల్లి
పజ్జూరు. తక్కెళ్లపాడు, క్రొత్త—
గూడెంబు, వల్లాల, గూడపూ, ర్నే రెడ
పొనుగోడు, దరివేశిపురము, గుట్ట
క్రిందన్న వరము, సేరీలింగపట్నంరు
కురుకు కేసారంబు, కొత్తపల్లి,
గడ్డికొండవరంబు, గంగన్నపాలెంబు
చెఱువన్న వరమును, చెఱుకుపల్లి.
తుడిమిడి, మునుగోడు, బడిమర్లపలి, కంక

ణాలపల్లియు, కంకణాలగూడె,
మురుమండ్ల, పులిపల్పు, లుడుతలపల్లి, కో-
రటుకల్లు, పల్వెలల్లాపురంబు,
తొఅగల్లు, మేడల, దుప్పలపలి, తాళ్ల
యెల్లెంల, చిప్పలపల్లి,యూటు
కూరు. జంగమురెడ్డిగూడెంబు, నిఱుగంటి
పల్లి, వోగో.డుమ్మళంపల్లి, మైల
వరము, మహమ్మదాబాడు, బొమ్మేపల్లి,
శ్రీమించు కనగల్లు సివ్వనేని
గూడెంబు, చలిమెడతోడు, వెల్గటపల్లి
వనిపాకలానంతవరము, దోని
పాముల, తుమ్మలపల్లి. తేరటుపల్లి
చీకటిమామిడి, చెర్ల గౌర
వరమల్లిగూడెంబు, కొండాపురంబు,
నిడిసెనమెట్ల, కాళేదారుపల్లిడు
కుడ. రామవరమును, కోతులార,
మంగడిపేట, నారాయణపురము. న
ర్సింగు బతుకును, నరసింహపురము,
పుల్లెంల, కొడపటికల్లు, గుండ్రేపల్లి,
గట్టుప్పు లూకొండి, కల్వకుంట్ల,
మునిమద్దెయును భైరవునిబండ, కొత్తలా
పురము, సిద్దేపల్లి, పుట్టపాక,

చిల్లాపురము. చెర్లపల్లియు,సోలీపు
రము. చెన్నవరము, నెర్మటయు, వెలమ
కన్నె, మాధవరంబు, కస్తాల, మటియు,
కొంపల్లె చండూరు, పత్తనముల
తేటతెల్లంబుగా లెక్క దెలియు కొఱకు
నాదారాయత్త సంయుతా మోదు లగుచు
పాఠ మొనరించి సమ్మోదవార్ధిదేల
వలయు నా చంద్రతారార్క వైభవముగ. ౧౪౮

(20-6-1955 - నల్లగొండ)

వివాహమున కవసరమగు సర్వవస్తువుల జాబితాగల
సీసమాలిక —

శ్రీ చందుపట్ల పురీ జానకీరామ
కరుణాకటాక్షవీక్షణముచేత
పెండ్లిండ్లకును దెచ్చు పివిధ వస్తువులన్ని
మరచిపోదు రటంచు మదిని దలంచి
గూర్చి చెప్పెద మర్త్యకోటికి తెలియంగ
భాసురంబగు నొక్క సీసమాల.
శ్రీపెరుంబూరూరు శ్రీరాఘవార్యుండ
పసుపు, కుంకుమ, కాచు, భాగములును.
బుక్కాగులా, లాక్కంతి పుష్ప జాతంబును
బాదామి ఖర్జూరపండ్లు, ద్రాక్ష.
సారపల్కలు, పంచదార. కొబ్బరి, గసా,

లల్లంబు, కొత్తిమిరుల్లి,గడ్డ,
మిర్చి, మంచింగువ, మెంతులు, మిర్యాలు,
జీలక ఫ్లావాలు, చింతపండు,
ధన్యాలు. షాజీర, దాల్చిని, జాపత్రి
వామ, బెల్లంబు లవంగములును,
ఉప్పు, బియ్యము. శనగపప్పు మినుములు, పెసల్,
నువ్వులు, గోధుమల్, నూనె, నెయ్యి,
కందిపప్పును, జాజికాయ, తేనెయు, గ్యాసు
నూనె, వెల్లుల్లియు, సాన, చెక్క,
తమలపాకులు, చిరాకతల మసాలయు, నూదు
బత్తీయి, నేలకుల్. పైడిప్రతి
హారతికర్పూర, మత్తరు, పన్నీరు.
సెంటు. సబ్బులు. క్రొత్త జీడిపల్కు,
లద్దముల్, తెలిమడ్పుల మర కాటుకడబ్బి
చిన్నగిపెట్టెలు సున్నిపిండి
మానుగ కొబ్బరినూనె. సీకాయల _
పొడి. సోల. చీపురు పొడుగుస్తి
తాటచాపలు. కత్తిపీటా. ముదము గొంది
కత్తెర నిప్పు కొంగొత్త విలువ
చీరలు, రవికలు సిల్కుజాకెట్లును
చెడ్డీలు లంగాలు చెక్కబొమ్మ,
దువ్వెన.ల్పట్టంచు దోవతుల్. చేటలు
మొంచెలు. మధుపర్కమును. దుశాల
శెల్లాలు. పాగాలు, చితమౌ తెరబట్ట

లాల్చీలు దస్తి. పల్చని తువాలు.
మట్టియ, ల్గొలుసులు. మంగళసూత్రంబు,
నుత్తరజంధెంబు లుంగరములు.
నాణ్యమౌ నొక ప్రధానపు వంకు కుంకుళ్లు.
మణిమయ స్వర్ణభూషణము లలర
కుండలు. ముంతలు. కుందెన. పేరుపుల్,
పాలకి మూకుళ్లు. ప్రమిదజోళ్లు.
పంటిపుల్లలు, బొగ్గు, వాసాలు, గుంజబు
బొక్కెన, చేత్రాడు, పుట్టమన్ను.
తడకలు. కమ్మలు. త్రాళ్లు. పూతలమన్ను,
వంటకట్టెలు. గడ్డి, పాలు, పెఱుగు.
పాలగంపలు, మోముబత్తిలు, దివిటీలు.
చుట్టీలు, కందిళ్ళు. సున్న మగరు.
మామిడాకులు. తలంబ్రాలు సమిధలు, జాజు
కాణివిస్తళ్లును. కంకణములు
విత్తడిశెమ్మెలు. వత్తులు ధూమ్ర పత్ర
త్రంబును. సిరిశెట్లు. దారపుండ
లును, నవధాన్యంబులును. పెండ్లిపీటయు.
పిడక. లెరువును. గద్దెపీట. దర్భ.
కొట్టంపురోకళ్ళు. కుదురు. విసుర్రాయి.
పసగల్గు జరివెల్గు. ఖాపికములు.
కులదేవతార్పక కుజుశాఖ. నల్లున
కలుకదీర్ఘగ పాదుకలును. దూడ

తగులు. గొంగడి. గొడ్డు. తాంబూలమును. చెంబు
కుండులు పళ్ళెంబు బిందె వంట
పాత్ర లన్నము వార్చు పట్ట. రకాలైన
ఫలహారములు మంత్రబ్రాహ్మణుండు,
వంట జేసెడివారు. గంటెలు, చెంచాలు
కూరగాయలు చూచి కోయువారు.
బాజా భంజత్రీలు. పల్లకీమేళంబు
డప్పులు కొమ్మ్రాళములజోడు.
బ్రాహ్మణాశీర్వాద వాక్కులు తోడుగా
నాడుబిడ్డల మంగళారతులును.
స్టూలు. కుర్చీలు. మేజులు. కప్పుసాసర్లు
టీగాచు గిన్నె తట్టియలు గ్లాసు
లును కనుకింపు భోజనశాల చెత్త
చెదారంబు సరిజేయ దగిన జనులు.

మురిప మొసఁగఁగ సుముహూర్తమునకు పెండ్లి
జేయ సత్కీర్తిగలుగు నుపాయ మెటిఁగి
సద్గుణోల్లాస నత భక్తజన విలాస
స్వర్ణమయవాస! శ్రీ చండుపట్లవాస! ౧౪౯

౧౦ నరహరి గోపాలాచార్యులుగారు

బ్రకీ.శ 1910 సం. జన్మించిన శ్రీమాన్ ఆచార్యులవారు. హుజూర్‌నగర్ తాలూకా 'తమ్మర' గ్రామవాసులు. శతావధాని

శ్రీమాꣳ సంపన్మ్మడుంబ సింగరాచార్యులవారికి కవితాంతేవాసు లైన వీరి రచనలలో ౪౦ గ్రంథములు ముద్రితములు. ౧౦ గ్రంధ ములు అముద్రితములు. అన్నియును భక్తిరచనలే. వివిధ స్థలాలలో పెద్దలచే సన్మానము లందినారు. సంస్కృతాంధ్ర కవితా సవ్యసాచులు నైన వీరు నేటికిని స్వగ్రామమున కవితావ్యాసంగ మొనర్చు చున్నారు.

తిరుమలయాత్రకు వెళ్ళినప్పుడు (1958) కవిగారు ఆశువుగా చెప్పిన వీ పద్యములు-

శ్రీ తిరుమల వేంకట రమ
ణా తావకదాసు నన్ను నఱయవలె న్ని
ర్హేతుక కరుణారస సం
పూతునిగా జేసి నిత్యమును జగదీశా. ౧౫౦

కనలేము వినగలేముꣳ
ఘన ఘన నిభ దివ్యదేహ ఘనతర మహిమా
ఘను నిను నొక మాఱేనియు
మనమున స్మరియింప జేయుమా! శ్రీగమణా! ౧౫౧

డబ్బు లనంగనే కడు కడంక గనంబడు నీకు నెప్పుడే
సిబ్బతి లేదు యాత్రికుల(బీదలను) చిందఱ వందఱ జేసి కానుకల్
అబ్బుర మందఁగా గొనె దహా! తమ గొప్పతనంబు జెప్పఁగా
నబ్బకు నబ్బకుం దరము నౌట నమృగ్యము వేంకటేశ్వరా. ౧౫౨

ధనికుఁడొనర్చు నెట్టిపని తప్పని చెవ్వరు యెవ్వరేని-ని
ర్ధనికుఁడు మంచి జేసినను తప్పను చుందురు లోకులెల్ల రే
మని మనవిం బొనర్తు మనఘా? వృషశైలనివాస! నీ కివే
ప్రణతులొనర్తు గొమ్మ్ము నత భక్తజనావన వేంకటేశ్వరా! ౧౫౩

కనుల న్మ్మాయవు మాటలాడవు మదిం గాంక్షించ వెంతేని భా
ర్యను. కూర్చుండవు యర్చనాదికము దూరంబైననుం గానియే
మన వీ డబ్బు నిమిత్తమై సరియెలే మావంటి పేదల్ నినుం
గనఁగా జాలరు 'క్యూ' యెడాటమున లోకాతీతమౌ వైభవం
బున నీ వుండువు యింతజేయుటయు మమ్మ్మఁబ్రోవవే కాని-నీ
కణుమాత్రంబును లేదు సౌఖ్యము ధనగ్రామంబు సత్రంబు లం
చని - చావిళ్లని దండు బాటలని - మోటర్లంచు - నిర్మించెదో
జనిత శ్రీపద శేషశైల శిఖరానాసా! రమా నాయకా! ౧౫౪

మ॥ తిరుచానూరు నివాసినీ! హరిసతీ! దివ్యతక్ష్మపాశాలినీ!
హరిపత్నీ! యలివేణిమంగ! కరుణాస్వాంతా! ముమ్ముం
గావుమా!
స్థిర సంపత్ప్రదవంచు నీ చరణముల్ సేవింతు మో తల్లి! శ్రీ
హరిశేషాచలవాసి! బ్రోచునటు నీవై చెప్పు మమ్మా
కృపన. ౧౫౫

పీరు వివిధ సందర్భాలలో చెప్పిన 'ప్రాస్తావిక పద్యాలు' ఇంకా గలవట, కాని సమయానికి దొరకనందున పంపజాలకున్నానని లేఖద్వారా తెల్పిరి.

గోలకొండ కవుల సంచిక (౧౩వ పుట) యందు- కామ గ్రహా
వేశమను శీర్షికతో గల వీరి పద్యాలు—

స్థిరసమ్మోహన యంత్రముం గనితినే. ధీరుల్ననుం దాకినం
బర దేశంబు గమింతురంచు మదిలో భావింతువా! పూర్వ మి
ద్ధర సర్వజ్ఞునిచేత భంగపడి నేత్రంబైతి వింకైన - భీ
కరమౌ విష్ణు సుదర్శనం బెఱుఁగుమా? కామగ్రహావేశమా! ౧౫౬

బాల్యంబందు నెఱుంగనైతిని భవద్వక్త్రం బెదోనైన-వా
త్సల్యం బేర్పడ-యౌవనాగమమునన్. సంతోషినై-కోర్కె సా
ఫల్యంబౌనని నీదు సఖ్యమటు సంభావించితిం గాని – సా
కల్యం బేర్పడదయ్యె కాలమహిమన్. కామగ్రహావేశమా! ౧౫౭

చెడుగా గర్వముబూని సాధుజనుల జీకాకు గావింతు-మ్రు
క్కడి వైయిక్కడ శత్రుమర్దన సమగ్రక్రోధతావారి - ముం
దడుగే సాగదు నీకు సాగినట్లైనం బాదరక్షాప్తి బో
కడలం బెట్టుదురంత గర్వమడుఁగున్ కామ గ్రహావేశమా! ౧౫౮

జంగంబుం బటికించి శ్వాన మతిరోషం బొప్పబాబా యటం
చుం గర్జించిన నేమి? యాతనికి సంచుల్ నిండవా! పౌరులె
ల్లం గారాబముతోడ భిక్ష మిడరా! లాభంబునుం గాంచడా!
కంగారుం బడబోకు శ్వానము బలెన్ కామగ్రహా వేశమా! ౧౫౯

ఎన్నాళ్ళిట్టుల వాగిన వృథయె లక్ష్మీనాథుఁ గీర్తించుటా
చెన్నుం గాంచెటి రామభద్రు కథయా? శ్రీకృష్ణు చారిత్రమా!

చిన్నంబుచ్చెకాని స్వాంతము వృథా చింతాభరం బెందు కిం
కన్నా జోలికి రాక శాంతి గనుమా! కామ్రగహావేశమా. ౧౬౦

౧౧ కె. ఎస్. జాషువాగారు :-

ఈ కవిగారు సూర్యాపేటలో నుండేవారు. వీరిగూర్చి వివ
రాలకు యత్నించితిని. లభింపలేదు. రచనలన్ని అముద్రితాలు,
గోలకొండకవుల సంచికలో పరిచయము గలదు.

హైదరాబాదులో సంభవించిన ఆనాటి 'ప్లేగు' వ్యాధినిగూర్చి
వ్రాసిన హృదయ విదారకములగు సీ పద్యాలను గోలకొండ కవుల
సంచిక (౧౮౩ పుట) నుండి యుద్ధరింపనైనది.

ఆవులదొడ్డిలో దుముకు వ్యాఘ్రముగైవడి- గొఱ్ఱెలందు-సా
లావృక మట్లు 'ప్లేగ' నెడి రక్కసి యొక్కతె నేడు హైద్రబాద్
లో వడి జొచ్చి యిట్టునటు లోపుచు-జోపుచు కాపురస్థులన్
దావులబాపెఁ దాని దగు తాండవమేమని చెప్ప దక్కటా. ౧౬౧

నెలవులయందు రాత్రమున నెమ్మదినుండిన లేళ్ల పుంజముల్
వెలువడు సింహగర్జనము వీనుల సోకఁగ భీతి నష్ట ది
క్కులఁ బరువెత్తు మాడ్కిఁ దగఁ క్రూరతరంబగు ప్లేగుగర్జనఁ
బలుదిశ లేగి క్ష్యంపులను బన్నఁ రై యీ పురవాసు లెల్లరుఁ. ౧౬౨

ధరపతియెవ్వఁడో తనదు తండ్రికి ద్రోహము సేయ శాత్రుతా
పురుషుల మాత్రమే డునిమెఁ బూనిక భార్గవరాముఁ డాతరిఁ

తఱచుగ ప్లేగు తండ్రికిని ధాతకునే నరుఁ డేమి చేసెనో,
వరుసగ ప్రెమింగనాయె ప్రతివారిని జాలి యొకింత లేకయుఁ. ౧౬౩

మారణ మొక్కచో మృతుల మాడ్చుట పూడ్చుట వేఱుచోట - క
న్నీరులు నించుటొక్కస్థలి నెత్తులు మోడుట వేరు వీథిలో
మీరిన శోకనాదములు మింటిని ముట్టుట లెల్లచోట్ల నీ
తీరున యుద్ధభూమి స్థితి దెల్పదె యీ పురరాజ మాఱుయఁ ౧౬౪

కసువున గోయఁ గోయఁనికఁ గత్తియు నైనను మొక్కవోవుఁ దా
పసులను మెక్క మెక్కఁదు దివార్థక మొందును వ్యాఘ్రమైన-వే
లసువులఁ దీయఁ దీయఁ బరమాధమ ప్లేగున కేలకో మదిఁ
విసువు గలంగకున్న యది వృద్ధతయుఁ గనరాక యున్నదే. ౧౬౫

౧౫ సయ్యదలీగారు

దేవరకొండ వీరి నివాసము. జనన మరణ వత్సరములు తెలియవు. సోదరులైన అజ్మతుల్లాగారును వీరును జంటకవులు. సంస్కృతాంధ్ర కవితా ధురంధరులేగాక వీరు - పంగీత జ్యోతిష విశారదులు. నల్ల గొండ సమీపమునగల పానుగల్లు వీరి గురువులగు షా: అలీగారి నివాసము. సయ్యదలీగారి రచన లన్నియును దైవాంకితములు. గోల కొండ కవుల సంచికయందు వీరి రచనలుగా నివి వేర్కొనబడినవి. కాని యేవియును లభింపలేదు.

రచనలు :- జలంధరాసురవధ, ప్రమీల దిగంబర మోహిని శాంత శీలహరిఁప్రియ, నవీనసత్య హరిశ్చంద్ర, నల, భీమవరమా హాత్మ్యము, తార్క్ష్యోపాఖ్యానము. బభ్రువాహన, ధ్రువ, సగర

ఆనంద గురుగీత,ముక్తిప్రదాయిని. సత్యాద్రౌపదీ సంవాదము కాళింది, సిరిసనగండ్లచరిత్ర, సీతారామశతకము, మానసిక రాజయోగము, సురాభాండేశ్వరము– మొదలగునవి.

గోలకొండ కవుల సంచిక(పుట ౩౬౬)లో వీరి దొక పద్యము గలదు. కవిత్వశైలికై దాని నుద్ధరించు చున్నాను.

కొమ్మయో యది పూలరెమ్మయో బంగారు
బొమ్మయో తోచె గన్దమ్ములకును
నింతియో వలరాజదంతియో నతని – చే
బంతియో వింత నా స్వాంతమునకు
బోటియో రతనాల పేటియో యచ్చర
మేటియో కంటి వనవాటికందు
చానయో యమృతంపు సోనయో ముద్దుల
బాదయో చెదరె నా మానసంబు

దాని వయసు వయారంబు తళుకుఁ బెళుఁకు
సోయగము, పొడతనమును సొరిది నమర
నెట్లు చేసెనో విధి దీని కెనయ సాటి
కాంత గల్గునె గన ముజ్జగంబులందు. ౧౬౬

౧౩ అజ్మతుల్లాగారు :-

ముందు పేర్కొనిన సయ్యదలీగారికి వీరు సోదరులు. కొద్ది కాలము క్రితము మరణించినారు. జననమరణ వత్సరములు తెలియవు.

బహువిధగ్రంథ రచయితలైనను, చాల పుస్తకాలు లభింపలేదు. దేవరకొండలో అధ్యాపకులుగానున్న వీరి కుమారులు సయ్యద్ హుసేన్ గారు- ముద్రణమయిన వీరి రచనల పంపించినారు. ప్రమీలా పరిణయం (నాటకం 1915) చిన్నిబాబు (పద్య 1959) జాహ్నవి (నవల 1954) చిట్టితల్లి (పద్య 1962) మోహిని (నాటకం 1963) పంచవింశతి తత్వాలు (1962) సుజాత (నవల) పద్యరత్నాకరం. ముద్రణవత్సరం తెలియదు.

సత్యసింధు చరిత్రము, తత్వపుష్పము, మార్కండేయ జనవము అనేక రచనలు అముద్రితాలు. అలభ్యములు.

దేవరకొండలో జరిగే సంతను గూర్చి వ్రాసిన వీ పద్యాలు. సాంఘికస్థితి చక్కగా చిత్రింపబడినది. (సంత=అంగడి Market)

ఒక జనపదమున సంతను
సుకరం బని యెంచి మెచ్చి సుస్థలమందున
ప్రకటించి రచటి జనులకు
సకలంబును విశదపడగ సర్కారుజనుల్. ౧౬౭

విని, గౌర్న మెంటు కనికర
మును మనములఁ దలఁచి తలఁచి మోదముతోడన
జనుదెంచి రచట సగకులు
గొనకొని యమ్మ్మాటకు వర్తకులు వేవేగన్. ౧౬౮

రకరకముల వస్త్రంబులు
చకచక మెఱయంగ జనులు సంతసమొదవన

తికమకలు లేక మెలఁగుచు
సకలముఁ బరికించి తీయసాగిరి వేడ్కఁ ౧౮౯

'యాడీ' యని డగ్గరి లం
బాడీ లందందు నిలచి బావు రటంచుఁ
జోడీలకూడి యేడ్చెడి
జాడం గని తులువ లంతఁ జయ్యన నగగఁ. ౧౯౦

మాకీ జూసీ నగ్తర్
మీకీ తలి దండ్రి లేవె మీకీ నే తు
ప్పాకీ తీస్కాని కొడ్తే
మాకూ పాపంబిలేద్రె మాదర్ చోరుల్. ౧౯౧

వస్తారా మాయింటికి
బస్తాలనుమోయ మీకు బాగుగ పైకం
బిస్తామని వర్తకు లటు
సస్తాకొలునకు కార్య సాధనపరులై. ౧౯౨

బస్తాకు మూఁడుపైసలు
వస్తే రావచ్చు మీకు - వాంఛ దలిర్పఁ
సస్తాగ సరకు లిస్తము
పస్తుంటే లాభమేమి పలుకుడు త్వరగఁ. ౧౯౩

సస్తే సస్తిమి పాపా
వస్తామని మోటువాగు వర్తకులకు - మా

టిస్తే తప్ప మటంచును
మస్తానుల మాడిక్క మాటిమాటికి నగుచుఁ. ౧౭౪

వత్తిమి వత్తిమి నిలుడని
కుత్తుక బంటిగను మెక్కి గోపకులంతన్
బత్తాలు మోయ - మేమే
వత్తాడుల మంచు మెచ్చి వత్తురు కుమతుల్ ౧౭౫

ఉరల గడ్డలు చిఱుగడ ముల్లిగడ్డ
గారెలను బూరెలను చేర్చి కాంతలందు
బారులుగ దీరి యమ్మెడి పని దలంప
మానసంబులు సంతోషమగ్నమాయె. ౧౭౬

గోకరకాయలు కొతిమిరి
సోకగు వంకాయలెల్ల చోటుల వనితల్
బేకగు సొరకాయల గొని
రోకుగ కూర్చుండి యమ్మి రొక్కము గొనఁగఁ ౧౭౭

తమలపాకుల కట్టలు తట్టలందుఁ
బెట్టి దానిమ్మకాయలఁ బేర్చి పేర్చి
వెలఁదు లందందు కూర్చుండి విక్రయించు
చందమాఱయ జనుల కానంద మొదవు, ౧౭౮

దోసకాయలు బండ్లకు దూఁచుచుండ
జూచి జనులెల్ల గుమిగూడి చుట్టుముట్టి
వర్తకులఁ బిల్చి పలుమారు వాదులాడు
చందమాఱయ జనుల కానంద మొదవు. ౧౭౯

సారాయి జోరు గలదని
యూరూరను చెప్పుకొనఁగ నుత్సాహమునన్
పేరైన కొట్టుకేగియు
మారాడక క్రొత్తగి బనులు మత్తు కొనంగన్. ౧౬౦

మడ్డిని జమ చేయుచు నొక
బుడ్డికి పదిబుడ్డ నీళ్లు పోసి ముదమునన్
గడ్డలు లోపిన కల్లును
దొడ్డగ గూర్చుండి యమ్మ్మిదురు కొందఱటన్, ౧౬౧

దానికి తగిన కబాబులు
కానికి నొకటిత్తు మంచు కటికజనంబుల్
పూనిక గలియుచువిసరుచు
మానవులను మోసగించి మనుచుండ్రు ధరన్. ౧౬౨

రకరకముల సరకులు గొని
పకపక నవ్వుచును మెల్లుపడతులు వేళ్యల్
నకరాల్ చేయుచు వెంబడి
చకచక తిరుగాడు వారు జారులు ధరణిన్, ౧౬౩

దొరలె రు మెచ్చిన- మా
పొరచుట్టల నైన జూచి పొండని బేరుల్
ధరలను దగ్గించియు తమ
సరకులను తెగనమ్ముచుండ్రు సంతసమొదవన్ ౧౬౪

ఉన్నని జేర్చియు కుర్మాలు
సన్నని గొంగళ్లనేసి సంతస మొదవఁ
గ్రన్నన మూటలు గట్టుక
తిన్నగ సంతకును జేరి తీవరపడుచుఁ. ౧౮౫

చలికాలము చనుదెంచెను
విలువను పాటించి మీరు విడువక కొన్నఁ
బలుసౌఖ్య మబ్బు రండని
పలువుర మెప్పించి యిచ్చి పైకము గొనియుఁ. ౧౮౬

పుట్టపు గింజలు నమలుచు
చుట్టలు త్రాగియును చాల సొక్కుటచేతఁ
బట్టుగ వంటలఁ జేసియు
పొట్టల నిండుగను మెక్కి పోయెదరవనిఁ. ౧౮౭

గారడి వాండ్రాడగ నట
చేరిన జనులెల్ల మెచ్చి చిత్తము లలరఁ
సారెకు డబ్బులు విసరుచు
దూరము చనుదెంత్రు చాల తొందర పడుచున్. ౧౮౮

౧౪ ఎస్, లక్ష్మినరసింహాచార్యులు(జననం 18-8-1925)

వీరి జన్మస్థానము నల్లగొండతాలూకా 'చందుపట్ల' గ్రామము. బి.ఎ, పట్టభద్రులైన వీరు కొంతకాలము నల్లగొండలో రెవిన్యూశాఖ లో నుద్యోగము చేసి-తరువాత ఆబ్కారీ శాఖలోచేరి రామన్నపేట. భువనగిరి, దేవరకొండ, హుజూర్ నగర్, మొదలైన ప్రాంతాలలో

పనిచేసి ప్రస్తుతము హైదరాబాదులో ఆబ్కారీ శాఖయందే Sub Inspectorగా నున్నారు.

రమ్యశైలిలో కవిత చెప్పు వీరు 'నవాబ' 'త్యాగయ్య' 'రాష్ట్ర ఋషి' 'ఆకటియాత్ర' 'మిణుగురులు''గులాబి''నేనొక గాయకుండ' 'కృపణజీవి' బుద్ధుడు' మొదలగు శీర్షికలతో ప్రవాసన పద్యాలు. నీలగిరి, ప్రగతి, శోభ-జనధర్మ- గోలకొండ- మొదలైన పత్రికలలో ముద్రణమయినవి. వీరి దొక ఖండకావ్యము అముద్రితముగా గలదు, నిరంతర తత్త్వాన్వేషి, భావుకుడు, వ్యంగ్యాత్మక రచనలన్న మిక్కిలి యిష్టము. సాహిత్యేతరవృత్తిలో నున్నను- నేటికీ కవితా రచన చేయుచున్న వీరు ప్రశంసనీయులు—

తిరుపతిని సందర్శించినప్పుడు - వీరు - అచ్చటి వరిస్థితులను వ్యంగ్యాత్మకముగా నిట్లు చిత్రించిరి,

తిరుపతి కొండపై కొలువు దీరిన సామికి మ్రొక్కి వెండ్రుకల్
కొరగి యొసంగి తిన్నతని గుండములో జలకమ్ములాడి-సం
బరపడి తెంతో కోరికలు పండను నాస ఘనీభవింప -నా
గరుడనగాధినాథు పొడ గానగ రాదు దినాలు దాటినన్ ౧౮౯

వరము లొసంగు దేవుడని వందలువేలు; తదేక దీక్షతో
కరములు మోడ్చి, పెద్దపడిగాపులు గాయుదు రెంత కాలమో।
సరస మొకింత గన్పడదు. సామిముఖమ్మున భక్తకోటిపై
బిరుసు గలట్టివాని పడివేడుట దేనికి ప్రోద్దు బోకయా! ౧౯౦

కలియుగ దైవమై వెలయు కల్పమహీరుహ మంచు కోవిదుల్
పలుకుదు రంతెగాని యొడిబట్ట దయామృతభిక్షగోరు-దీ

నుల దరిజేర్చు సంఘటన నూటికి యొక్కటి లేదు-యెందుకి
కొలువులు ప్రతిచేటు బలిగోరిన నీచపు శక్తి కైవడిఁ. ౧౯౧

లతలు పొట్టఁ బోసుకొను లాలసతో నియమించినావు, నీ
యుషయమైన హుండి లయ మయ్యోడు దాని భయంకరంబెయో
కుషిని వస్తుసంపదలు కోటులు కోట్లు - పరాయి సొమ్ములకై
భిక్షకుచేయి సాచుటలు వెంకయ దేవుఁడ వీవు చెల్లునే. ౧౯౨

చిక్కులు లేక దర్శనము చేయఁగ గావలె నిన్ను-గాని యీ
చిక్కములేమి. కొబ్బరకు 'చీటలు, హాగతి నీయఁబోవుచో
దక్కము 'మక్క' లేక నొకదానికి నేమి ప్రసంగమెత్తినన్
చిక్కగు పన్ను వేర నిరసించెదనీ చెఱసాల పద్ధతుల్. ౧౯౩

చంధురుబోలు వన్నెగల చానలు నీ నిలయాంగణంబునం
దందముబోను వెండ్రుకల నర్పణ జేసి వికారవైఖరిఁ
కుందుగ సంతసించెదపు. కుంతలముల్ మురిపించునయ్య-నీ
విందుల కర్థ మేమి? విలపించెండి తల్లులగోడు గొట్టదా. ౧౯౪

తిండికి లేక గాదు పరదేశము చూచుట కిచ్చగాదు, మా
యండలు బాసి వచ్చి భవదంగణమందున విస్తుపండఁగా
గండ మదేమి భక్తులను గాచెడి సాహసి వంచుగాని-నీ
తొండి దివాణమందు 'వడ' దోశెల' నమ్మ్రెదురయ్య దుర్గతిఁ. ౧౯౫

ఎందరొ రాజరాజు లట యెన్నియొ కట్టిరి ధర్మశాల లిం
కెందరు కట్టబోవుదురొ. యింటికి తిండికి చావులేదు వా
రందరు శక్తికొద్ది నిను నర్చనసేయఁగ నిత్తురంట-యీ
గండర గోళమేలఁ 'పడిగారెల' నంగడి కెక్క సేయుటలే. ౧౯౬

పట్టెడు కూడు బెట్టుటకు పాపముదల్పని యాశ్రమంబులో
పుట్టెడు గల్గ నేమి మముబోంట్లకు బ్రొద్దెడుదయ్యె నెప్పుడుఁ
పట్టుదిగట్టుకున్న పనివారల యిండ్లకు గుట్టుగుట్టుగా
గట్టలు చేరు మాయ కలికాలము దైవపుభీతి యున్నదా. ౧౯౭

౧౫ ఎస్, నరసింహాచార్యులు -

అభిజననము- 1945 సంవత్సరం నల్లగొండతాలూకా చందు పట్ల గ్రామము, ముందు పేర్కొన్న శ్రీ రాఘవాచార్యులవారికి వీరు పుత్రులు. దేవరకొండతాలూకా 'డిండి' గ్రామమం దున్నత పాఠశాలలో నాంధ్ర పండితులుగా నున్నారు, చమత్కారమై-వ్యాజస్తుతితో నుండు కవితను చెప్పుదురు.

('దుందుభినది'యే డిండీ నదిగా పేరు గాంచినది. ఇచట ప్రాజెక్టు కలదు).

ఈ గ్రామమునగల చెన్న కేశవస్వామి శంకరస్వామి దేవత
ముల గూర్చి చెప్పిన వీ పద్యాలు :-

చెన్న కేశవ! నీకు సేవజేయుదమన్న
బాలయ్య పూజలు భంగపఱుచె
ఫాలనేత్రుఁడ యొక్క పాట బాడుదమన్న
కుమ్మరి లింగయ్య గోల పెచ్చు.
మడిబట్టగట్టి నీ గుడికి వచ్చెదమన్న
చుట్టపొగల్ దారి దట్టియుండు
మంత్రాభిషేక మేమాఱు జేయుదమన్న
సీనిమా పాటలే చింతఁగూర్చు.

నిటుల జరిపెడి కైంకర్య మెంతవఱకు
ధ్యాన మననేల పూజావిధాన మేల!
భక్తిపూరిత చిత్తంబు బాధనందె
డిండిపురవాస! కేశవ! దివ్యవేష! ౧౯౮

ప్రతివార మెటుగాని పాట లాటలెగాని
వెలమించు కానుకల్ బెట్టలేరు,
నారికేళపుతోట నాటించిరేగాని
నీరిడు పున్నెంబు నిలుపలేరు,
అన్నపూర్ణాదేవి యన్న పత్రమెగాని
తిరుగు భిక్షుకులైన దినుటలేదు.
భక్తిలేకను జేయు వ్రతము లెక్కవగాని
సప్తాహ యజ్ఞముల్ జరుపలేరు.

భస్మలేపనచే భక్తిభావమనుచు
హోజగుదురు ముకుళిత హస్తులగుచు
మనసునందున్న కోరికల్ మాన్పలేరు.
డిండిపురవాస! కేశవ! దివ్యవేష! ౧౯౯

ప్రొద్దుగ్రుంకుచెతోడు ముద్దురాం ద్రొనగూడి
చిట్టిపావులనూనె చేతబోయ,
చెన్నకృష్ణయ భక్తిచేత గీతాశ్లోక
పఠనంబు జెయు లోపాలు మాయ
మేరె నాగయ వచ్చి మెచ్చ మద్దెలగొట్టి
నెలకుర్తి వార్తాళ మేయుచుండ

కుమ్మరి లింగయ్య కులుకు తంబుర బట్ట
బాలురు మైకులో పాటపాడ.

భక్తిలేకున్న పూజల రక్తి(జూపి
మెప్పు జూపించి చిట్టీల మిత్తి(జూపి
చేతినిండార కానికల్ చేర్చలేరు.
డిండిపురవాస! కేశవ! దివ్యవేష! ౨౦౦

తోడు లేదని నీకు తోచుట లేదేమొ
నీ చెంత దుర్గమ్మ నిల్చియుండె
దారి చూపెట్టెడి ధన్యుండు లేడేమొ
నీలకంఠుడు నీకు నేస్తగాడు.
దాహమాకలి దీర్చ దాసుడు లేడేమొ
వాయు తనూజుండు బంటుగాడె
వస్తు సామగ్రి నెవ్వారు దెచ్చెదరన్న
పార్వతి వాహనంబన్ని దెచ్చు.

చేయలేనట్టి పనులన్ని చేతువయ్య
యుమ్మరింతలు పెక్కు నీ కొప్పెనయ్య
రమ్యమై యొప్పు నీ కారతమ్యమెంతొ!
డిండిపురవాస! కేశవ! దివ్యవేష! ౨౦౧

బావికి నీర్దోడు పంపు నింపుగబెట్ట
పరజనుల్ నీటికి బారుగట్ట

ఇరుప్రక్క ద్వారాల యినుపశేకులు దట్ట
జీర్ణ రజ్జువుచేత జీరిగట్ట
గన్నేరు పాదులో గనుపట్టు తడిబట్ట-
కడవనీటిని శునకంబు ముట్ట
కుంభకారకలఱ్ఱి కొంచెకూతలకట్ట
బాధచే లింగయ్య బాటబట్ట.

శంకరను నాతఁ డేతెంచి సాంగ్న వెట్ట
పెట్టుతోడనే విద్యుత్తు బ్రేకు పట్ట
కొల్చు భక్తులు చెంకాయ కొట్టు చెట్లు
డిండిపురవాస ! కేశవ ! దివ్యవేష ! ౨౦౨

ఛాతితో ప్రాకార మీ తీరు నుండంగ
పూలగుత్తులతావి పూనిక లేదు,
అక్రమ పాత్రలం దర్ప్య మిచ్చుచె గాని
సౌవర్ణపాత్రలే జాడలేవు,
రాలివాడిన పూలమాల గుంపులెగాని
మంజులమల్లికా మాలలేదు.
ఉండితాఁలోవు విద్యుద్దీపమే గాని
గోఘృతదీప మగోచరంబు

తిండిలేకుండ డిండిలోనుండి- రాతి
గుండె చేకొని నోరాడకుండ విధిని
గడుపుచున్నావు కష్టసుఖాల కోర్చి,
డిండిపురవాస ! కేశవ ! దివ్యవేష ! ౨౦౩

భాసుర డిండీపురవర

వాసా శ్రీ చెన్న కేశవస్వామి దయా

భాసా లోపము లెన్నక

దాసుల రక్షింప బెక్కు దండము లిపుడు, ౨౦౩

—o—

పదా్యనుక్రమణిక

	పుట		పుట
అండజరాజు	64		
అంధప్రక్రియ	69	అటువది	15
అంబుజనాభ	90	అష్టనుండు	86
అంబుధినుద	22	ఆంజనేయుని	45
అకలంక	75	ఆతీర్మాన	131
అఖిలరాజా	116	ఆరమణీయ	117
అటులారాతిరి	124	ఆరయబోయి	113
అతడీవాక్కుల	125	ఆలిని గజ	14
అదెకొంప	104	ఆలినొలక	3
అనిచనినారు	124	ఆలినొల్లని	21
అనిదలచుచు	126	ఆవులదొడ్డిలో	145
అనిపల్క	86	ఇంద్రతనూజుని	34
అనిమమ్మి	126	ఇంద్రుడేద్రుమి	46
అన్నముచేత	125	ఇట్టులేడ్గురి	83
అప్పలరాజు	87	ఈర్ష్యామర్ష	57
అప్రయోజకుడు	104	ఉదయాతూ్పర్వము	127
అబ్జనాభుడు	43	ఉన్నిని జేర్చి	152
అభ్రాజభ్రాజ	53	ఉప్పైన చిట్టె	85
అలనాడు	22	ఉరగధవుండు	129
అల్లాతుంకు	87	ఉరలగడ్డలు	150

ఉర్వినివీరి 83
ఊరకవచ్చు 71
ఊరకవచ్చు 71
ఎందరో రాజ 154
ఎన్నాళ్ళిట్టుల 144
ఏడ్వకేడ్చు 17
ఏణీలోచన 1
ఏనుగల 5
ఒకజనపద 148
ఒకమారు 77
కంచర్లకుంట్ల 122
కంతుని మేన 8
కట్టెలకును 85
కదలని 88
కనలేము 142
కనులమ్మాయవు 143
కన్నుగవ్వలింపు 122
కన్నొకటి 79
కపిలుడే 40
కమనాన 120
కమలద్వంద్వ 8
కమలమ్ములో 8
కరణాల 24
కరయుగంబు 17
కలియుగ 153
కసువున 146
కాంతార ప్రాంత 58
కాక మేన్గల 113
కానరానడు 2
కాఫిగాతయ్యో 131
కారుమాట 86
కాలమందెంతో 123
కింకేళం 50
కుందేందు 51
కూటికిలేక 83
కృష్ణుడేకాంత 38
కేయూరయుగ్మ 77
కేవలయును 58
కైవల్యశ్రీ 55
కొండమీద 15
కొండాయచెలి 64
కొమ్మయో యది 147
కోరనిరోగ 129
కౌటిల్యాట 53
క్రోధాదుద్భూ 52
ఖండా ఖండో 54
ఖర్వాక్రాంత 57
ఖాండవం 35

గరళంబుం	112	చూడగోరిన	171
గారడివాండ్రా	152	చెంబుళుద్ధి	86
గీముళుద్ధికి	43	చెడుగా గర్వము	144
గుడిసెవేటు	103	చెన్నకేశవ	155
గొల్లపెద్దల	85	చెలుబేలు	14
గోకరకాయలు	150	చెలువొప్ప	44
గోఖండం	49	చేతనజాత	12
గౌరవరంబు	123	చేతిధనంబు	12
గౌరవ్యుఁ డాప్త	126	జంగంబుం	144
ఘోరం భీమం	52	జగడంబెప్పు	11
చంచవ్మాయా	54	జనులుమోతుము	35
చండక్రోధాంగ	55	జలజాప్తు	69
చండార్కేందు	109	జాజాల శమీ	117
చండురుబోలు	154	జ్వరమానన్నిపు	119
చంద్రశాలాంత	89	ఝుంఝుంఝుంకార	49
చతురంభోధి	111	డబ్బు లనంగనే	142
చరణద్వయ	18	తన ప్రియ తమ్ము	82
చలికాలం బది	127	తనయుని	81
చలికాలము	152	తనసయిదోడు	82
చల్లమ్మగొల్లలు	114	తనువుబొద	10
చిక్కులేక	154	తమలపాకుల	150
చిన్నదిప	15	తరుణి నొల్లని	20
చిన్నికృష్ణుని	41	తరుమూలంబుల	70
చుక్కలకడ	5	తలుపును	108

తల్లిడబడ	126	దొరలని	66
తాకట్టన్నెర	130	దొరలెరు	151
తిండికిలేక	154	దోర్దండాఖండ	57
తిరుచానూరు	143	దోషగుణంబు	10
తిరుపతి	153	దోసకాయలు	150
తులలేని	27	ధనధాన్యము	105
తెల్లగనుంటి	115	ధనికుడొనర్చు	143
తేజమొకింత	11	ధన్యం మాన్యం	54
తోడులేదని	157	ధరణిధరా	7
తోరపుగర్భ	129	ధరణి పుత్రుని	4
త్రిపురారి	37	ధరపతి	146
త్రొక్కుడుబండి	113	ధాతతండ్రి	6
దంటకులేని	107	ధాన్యసంగ్రహ	5
దండమొక్కటి	2	ధీరతహాస్య	126
దగ్ధంభాండవ	13	నరుడను	13
దట్టపు చిట్ట	67	నలుడుజూదం	41
దానికి తగిన	151	నల్లులగర	78
దినముల్	63	నస్యముబాగు	77
దినమెల్ల	104	నాకిల్బిషము	108
దీసదయా	88	నారీలలామ	25
దీపముగలి	56	నాస్రాగం	51
దీవ్యతుకుప్య	5	నిడిశాన	82
దుష్పాండిత్యలు	11	నిడిశాన	84
దుస్తరమైన	80	నిత్యనై వేద్యంబు	120

సీమేశ గప్ప	20	పాలించవే	1
నీలగిరి చేరి	127	పిల్లలగతి	132
నీలగిరి న్వసిం	126	పుట్టపు గింజలు	152
నెలవుల యందు	145	పుట్టినప్పటి	110
నోరెఱుంగదు	18	పుడమిలో	66
పక్షియుజల	28	పుస్తకముల్	79
పక్షియు ముఖ	28	పూచి చిగిర్చి	12
పట్టుదొలంగు	108	పూర్వదిశా	64
పట్టెడుకూడు	155	పెంటకుప్ప	112
పతిచేకాపుర	118	పెద్దల్లుండొక	62
పదసంచా	76	పొంచుండి	33
పదిదినంబులున్	121	పొలతులు	32
పద్మనాభుని	34	ప్రతిసేవకును	119
పరగన్ భావ	124	ప్రతివార	156
పరగ పూజకు	33	ప్రభువుశ్రీ	10
పరగు పొగాకు	65	ప్రహ్లోదానంద	52
పరమదయా	4	ప్రాజ్వప్రోద్భూత	50
పరమేష్ఠి	39	ప్రేంఖత్పుష్పక	89
పరిపరిరీతి	125	ప్రొద్దుగుంకు	156
పఱుగుపంచా	9	ప్రొద్దునరట్టు	124
పాదద్వంద్వం	51	ప్రొద్దునలేచి	66
పార్థశంకరు	24	బలితంపు	121
పార్వతీ రమణుని	30	బలునీటు	21
పార్వతీరమణుడే	29	బస్తాకు మూడు	149

శాలనటా	70	మూలడు బెట్టు	125
శావికి నీర్దోడు	157	ముండలపె త్త	117
శాల్యంబందు	144	మునుపాసు	16
బిసరుహా	14	మునుపెంతో	10
బుదాకార	58	మూఁడు కన్నుల	6
భల్లాణరాయుడు	31	మూడు శేర్ల	86
భాగ్యవంతుల	103	మేఘామోహు	57
భాషాయోషా	57	మేల్దొపనగు	69
భాసురడిండీ	156	మొదటపెండిలి	120
భుజగభు	68	యజ్ఞమన	103
భూతనాథుని	30	యద్దృష్ట్యా	51
భూతేశుగమ	42	యద్భద్రం	50
భూభృత్భూ	50	యరలవ	16
భూమీసురు	45	యాడి యని	149
మందుండుఁ	67	యాదఱ్ఱాభృ	55
మడ్డిని జమ	151	యామయనామ	83
మనుజుని	25	రకరకముల వస్త్రం	148
మనువుమ	14	రకరకముల సరకు	151
మస్తకము	79	రఱో వఱో	52
మహిమం బెం	131	రాజచ్ఛి చందు	58
మాకందా మంద	55	రాజమరాళ	72
మాకీ జూసీ	149	రాజావేంకట	107
మాటలుమాత్ర	9	రాజితభా	72
మారణ మొక్కచో	146	రాజులకెటు	26

రామయాఖ్య 86
రాలనిజొన్న 108
రివ్వినవంగుట 116
రుచిరతు 16
రుష్షడ్వర్గా 54
రెండవదాని 3
రెడ్డనిపేరు 66
రేవగలెల్లి 127
ఱాతితో ప్రా 158
లఱులు పొట్ట 154
లోకానీక 54
వండెడి వాని 11
వత్తిమివత్తిమి 150
వనజసంభ 32
వనవాసంబని 118
వరకిసలయ 68
వరము లొసంగు 153
వలపలి 115
వలవని 12
వసుధలో 47
వస్తారా మా 149
వస్త్రముల 15
వానరబల 40
వారకతల్లి 128
వారియింటి 85
వాలిసుగ్రీవుల 86
విద్యుత్కవీంద్ర 77
విని గొర్న మెంటు 148
విపినము 13
విభులు 34
వేసారక 105
వైభిష్ట్యాంత్య 56
వ్రతములలో 36
శంఖం చక్రం 51
శంఖాది ప్ర 89
శారదనీర 107
శిరమున 116
శుభమగు 68
శ్రితరక్షా 74
శ్రీకర విక్ర 80
శ్రీకురంగ 134
శ్రీచందుపట్ల 138
శ్రీ చంద్రమా 77
శ్రీ తరుణీ 9
శ్రీ తిరుమల 142
శ్రీదం మోదం 55
శ్రీనీలగిరినిహే 131
శ్రీ నీలగిరిని హో 133

శ్రీ నీలగిరి సీమలో నిత్య 93
శ్రీ నీలగిరి సీమలో నొప్పు 60
శ్రీ ప్రతాపా 98
శ్రీ మంతుండును 27
శ్రీ మచ్చతు 76
శ్రీ మచ్చిరత్న 53
శ్రీ మత్సారస 67
శ్రీ మన్మహా 36
శ్రీ మేనల్లుని 8
శ్రీ యువతీ 106
శ్రీ రమణీ 81
శ్రీ రాజిల్లగ 75
శ్రీ రాజీవ 75
శ్రీ రామచంద్ర 90
శ్రీ రుచిగల్గు 80
శ్రీ రుచిరంబు 128
శ్రీ లలనా 109
శ్రీ వత్సాకం 49
సంపన్నతకు 39
సంభావనేదంచు 114
సంవిద్విద్యా 54
సమదగర్వో 115
సరసాత్మల్ 111
సరివెడు 78
సలిలవిహారు 7
సస్తేసస్తిమి 149
సారపుపెంచి 128
సారసగర్భ 128
సారాయి 151
సార్వభౌముని 17
సీతాలక్ష్మణ 75
సుదతిరో 23
సురలచూపు 19
సురవరా 107
సృష్టిని తరు 36
స్థిరసమ్మోహన 144
స్వర్ధవధూ 75
స్వార్థామార్థే 53
స్వస్తివచించు 80
స్వామియేరూప 44
స్వేచ్ఛాకూర్మ్ర 56
హరిదలతు 1
హరి హరి 13
హస్తపుసంజ్ఞ 79
హారణ్యాక్ష 56

—.o:—